అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 29-10-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 300 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

స్వతంత్ర మీడియాపై అక్కసు

విమర్శలను జీర్ణించుకోలేకపోతున్న ప్రభుత్వాలు

ఆర్థిక నేరాల ఆరోపణలతో వేధింపులు



న్యూఢిల్లీ : స్వతంత్ర మీడియా, పాత్రికేయుల గొంతు నొక్కేందుకు ప్రపంచ దేశాలు 'ఆర్థిక నేరాల' అస్త్రాన్ని ప్రయోగిస్తున్నాయని ప్రచురణకర్తల అంతర్జాతీయ సంస్థ వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ న్యూస్ పబ్లిషర్స్ (డబ్ల్యూఏఎన్-ఐఎఫ్ఆర్ఏ) ...13లో

వక్ఫ్ బిల్లుపై ప్రతిపక్షాల నిరసన

జేపీసీ సమావేశం నుంచి వాకౌట్

వక్ఫ్ బిల్లుకు ప్రతిపాదిత సవరణలు రద్దు చేయండి: ఢిల్లీ సీఎం అతిశి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)లో ప్రతిపక్షాలు నిరసన తెలిపాయి. ఈ సమావేశాన్ని వాకౌట్ చేశాయి. జేపీసీ ఛైర్మెన్, బీజేపీ ఎంపీ ...13లో

ప్రయివేటు రంగంలో తొలి సైనిక విమాన ప్లాంట్

వదోదరలో ప్రారంభించిన మోడీ, శాంచెజ్



వడోదర : మిలిటరీ విమానాల తయారీకి సంబంధించిన టాటా ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను సోమవారం వడోదరలో ప్రధాని నరేంద్ర మోడీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ సంయుక్తంగా ప్రారంభించారు. సి295 విమానాన్ని ఇక్కడ రూపొందించనున్నారు. భారతదేశంలోనే మొట్టమొదటి మిలటరీ విమానాలను తయారుచేసే ప్రయివేటు ప్లాంట్ ...13లో

కులగణన లేకుండానే...

వచ్చే ఏడాది జనగణన ?

2028లో నియోజకవర్గాల పునర్విభజన



న్యూఢిల్లీ : సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనగణనను వచ్చే సంవత్సరం ప్రారంభించాలని ఎన్డీఏ ప్రభుత్వం భావిస్తోంది. దీనిని 2026లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఆ తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను కూడా 2028లో పూర్తిచేయబోతోంది. జనాభా లెక్కల ...13లో

WED 6 నవంబర్ నుంచి

సమగ్ర కుటుంబ
ఇంటింటి సర్వే

ప్రభుత్వ నిర్ణయం | **54 అంశాలతో ఫార్మాట్**

● ఆస్తులు.. అప్పులు.. ● తినే తిండి, వాడే వాహనాలు... ● పదవులు, వ్యాధులు కూడా

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేగా నామకరణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే నెల ఆరు నుంచి రాష్ట్రంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆస్తుల నుంచి మొదలుకుని అప్పుల వరకూ, తినే తిండి దగ్గర్నుంచి వాడే వాహనాల దాకా, వ్యక్తులు అనుభవించే పదవులు, హోదాల వరకూ అన్నింటినీ సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల ఆరోగ్య సమస్యలు, వారికున్న సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులను సైతం అందులో విధిగా పొందుపరచాలని సూచించింది. ఆ మేరకు మొత్తం 54 అంశాలతో 'సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన'ను సర్కార్ చేపట్టబోతోంది. సంబంధిత ఫార్మాట్‌ను రాష్ట్ర ప్రణాళికా శాఖ ఇప్పటికే రూపొందించింది. మొత్తం 54 ప్రశ్నలతో కూడిన ఏడు పేజీలను నమూనాగా ప్రచురించింది. ఈ ఫార్మాట్‌లో ఆస్తులతోపాటు రిజర్వేషన్ల ద్వారా పొందిన ఉద్యోగాలు, పదవులు, ఇతర హోదాలను కూడా పొందుపరచాలని అధికారులకు దిశా నిర్దేశం చేసింది. తద్వారా పౌరులు, వారి కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించింది. ఇంటి నంబర్ల కోసం ప్రత్యేక కోడ్‌ను కేటాయించింది. గత బీఆర్ఎస్ సర్కార్... 2014లో సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన సంగతి విదితమే. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్కరోజులో ఆ సర్వేను పూర్తి చేశారు. అయితే



అందులోని విషయాలను మాత్రం పదేండ్లపాటు బయటపెట్టకపోవటం గమనార్హం. ఈ నేపథ్యంలో తాము మరోసారి సమగ్ర కుటుంబ సర్వేను, తద్వారా కుల గణనను చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించారు. ఆయన సూచనల మేరకు ఈసారి ఎలాంటి వివాదాలు లేకుండా, ఆరోపణలు రాకుండా గణన చేపట్టాలని ప్రభుత్వం భావించింది. తద్వారా సర్వేలో పారదర్శకతకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందుకోసం సామాజికవేత్తలు, యూనివర్సిటీల ...5లో

కుల గణనపై నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్

మేం ప్రజాభిప్రాయానికి పట్టంగడతాం :

సామాజికవేత్తలు, మేధావులతో భేటీలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో చేపట్టనున్న కుల గణన (సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, కుల సర్వే) దేశవ్యాప్తంగా ఒక మోడల్‌గా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సర్వే సందర్భంగా తాము ప్రజాభిప్రాయానికే పట్టంగడతామని ఆయన తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సామాజికవేత్తలు, మేధావులతో సమావేశమైన డిప్యూటీ సీఎం... కుల గణనలో చేయాల్సిన మార్పులు, చేర్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమాలోచనలు చేశారు. వచ్చే నెల ఆరు నుంచి చేపట్టబోయే ఈ గణనకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికతోపాటు దిశా నిర్దేశం చేయడానికి వీలుగా మంగళవారం... కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ప్రజల నుంచి సమాచారం తీసుకునేందుకు ఇంకా ఎలాంటి ...5లో



టారిఫ్ యథాతథం

ఫిక్సెడ్ చార్జీలు పెంపు

గృహ వినియోగదారులకు మినహాయింపు

ప్రభుత్వ సబ్సిడీ రూ.11,499.52 కోట్లు

సర్కారు శాఖల బకాయిలు రూ.25వేల కోట్లు

8 పిటిషన్లపై టీజీఈఆర్సీ ఉత్తర్వులు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ చార్జీల టారిఫ్ (2024-25 ఆర్థిక సంవత్సరం) పెరగలేదు. వ్యాపార, వాణిజ్య కేటగిరిల్లో ఫిక్సెడ్ చార్జీలను మాత్రం పెంచారు. 800 యూనిట్లు దాటిన వినియోగదారులకు ఫిక్సెడ్ చార్జీని రూ.10 నుంచి రూ.50కు పెంచారు. ఈ ఏడాది నవంబర్ 1 నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకే (ఐదు నెలలు) పెరిగిన చార్జీలు వర్తిస్తాయని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) ప్రకటించింది. కొత్తగా పెంచిన ఫిక్సెడ్ చార్జీల వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) కేవలం రూ.30 కోట్ల ఆదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.11,499.52 కోట్లు సబ్సిడీ చెల్లించేందుకు అంగీకరించింది. దీనిలో గృహజ్యోతి పథకంతో పాటు డొమెస్టిక్ కేటగిరిలోని పలు విద్యుత్ స్కీంలకు సంబంధించి రూ.1,699.45 కోట్లు చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఎల్‌టీ-5 కేటగిరిలో ...5లో

సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా ఎస్.హరీశ్

రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీశ్ నియమితులయ్యారు. ఐ అండ్ పీఆర్‌కు ప్రస్తుతం ప్రత్యేక కమిషనర్‌గా ఉన్న ఎం.హనుమంతరావును యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా నియమించడంతో ఆ స్థానంలోకి రెవెన్యూశాఖ సంయుక్త కార్యదర్శిగా ఉన్న హరీశ్‌ను బదిలీ చేశారు. పురపాలకశాఖ డైరెక్టర్ అండ్ ...13లో

రాష్ట్రంలో డిప్యూటీ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు 13లో..



రాజ్‌పాకాలపై కఠిన చర్యలొద్దు

రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు హైకోర్టు ఆదేశం

వివరాలు 2లో

కలెక్టర్ గారూ..ఇదేం తీరు !

ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్తే

దూరంగా ఉండాలంటూ జిల్లా మెజిస్ట్రేట్ వివక్ష

కలెక్టరేట్ డోర్‌కు వినతిపత్రం అందజేసి సీపీఐ(ఎం) వినూత్న నిరసన



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కించపరిచినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లగా.. మెట్ల మీద నుంచి కిందకు దింపి దూరంగా ఉండి మాట్లాడాలని, దగ్గరికి రావద్దు అంటూ కలెక్టర్ అవమానకరంగా మాట్లాడి కించపరిచారని అన్నారు. దానికి నిరసనగా కలెక్టరేట్ డోర్‌కి వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న లింగనిర్ధారణ పరీక్షలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టరేట్ వెళ్లిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిత్యకృత్యం అయ్యాయని, ఇప్పటికే ఆ ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పినా మళ్లీ ఆస్పత్రులు రీ ఓపెన్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఆస్పత్రికి అండగా అధికారులు పని చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై కలెక్టర్‌కు వినతి పత్రం ఇద్దామని వెళ్తే "దగ్గరికి రావద్దు దూరం ఉండే మాట్లాడండి" అని వివక్ష చూపినట్టు ఆయన వ్యవహరించడం ప్రజావాణి కొచ్చే ప్రజల పట్ల ఆయన నిబద్ధతను, చిత్తశుద్ధిని ఎత్తి చూపుతోందని అన్నారు. ప్రజల పట్ల కలెక్టర్ ప్రవర్తనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వెంటనే లింగ నిర్ధారణా పరీక్షలు చేస్తున్న అన్ని ఆస్పత్రులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యదర్శితో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట గౌడ్ తదితరులున్నారు.



పేదల జోలికెళ్లం..

అనుమతులున్న ఇండ్లను కూల్చం

- అవి అపార్టుమెంట్లయినా సరే..
- సుపరిపాలన వైపే హైడ్రా అడుగులు
- మూసీ కూల్చివేతలతో హైడ్రాకు సంబంధం లేదు
- ప్రస్తుతం ఉన్న చెరువులు, పార్కులు, నాలాల పరిరక్షణే లక్ష్యం
- ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జా చేస్తే కఠిన చర్యలు
- కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములు కాపాడుతాం
- త్వరలో ల్యాండ్ గ్రాబర్ చట్టం
- హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోలేదు : నవతెలంగాణ హైదరాబాద్ రిజియన్ వర్క్‌షాపులో హైడ్రా కమిషనర్, ఐజీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

"మంచి సుపరిపాలన వైపు తీసుకెళ్లడంలో హైడ్రా దోహదపడుతుంది.. చెరువులు, నాలాల వద్ద స్థలాల కొనుగోలు విషయంలో ప్రజల్లో అవగాహన పెరిగింది.. ఇక నుంచి అధికారులు ఇష్టానుసారంగా పర్మిషన్ ఇచ్చే పరిస్థితి లేదు.. ఒక సర్వే నెంబర్‌లో.. మరొక సర్వే నెంబర్.. ఒకచోట బిల్డింగ్ పర్మిషన్ తో.. మరో చోట చేపట్టే నిర్మాణాల అడ్డుకట్టకు బలమైన వ్యవస్థ ఏర్పాటు చేయడమే హైడ్రా లక్ష్యాల్లో భాగం.." అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) కమిషనర్, ఐజీ రంగనాథ్ స్పష్టం చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఎస్వీకేలో 'నవతెలంగాణ దినపత్రిక' హైదరాబాద్ రీజియన్ వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. హైడ్రా తరహా వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదన్నారు. దీని గురించి ఇప్పుడు దేశమంతటా చర్చ జరుగుతోందన్నారు. బెంగళూరు, చెన్నయ్, ఢిల్లీ రాష్ట్రాల వారు హైడ్రా గురించి అడుగుతున్నారని, అక్కడి సమావేశాలకు రావాలని ఆహ్వానిస్తున్నారని చెప్పారు. బెంగళూర్, చెన్నయ్‌లో వరదలను చూశామని, అక్కడ చెరువులు, ...13లో

ఐడియాలజీ ఉన్న పత్రిక

'నవతెలంగాణ' ప్రజల పక్షాన నిలబడే పత్రికని, ఒక ఐడియాలజీ ఉన్న పత్రిక అని కొనియాడారు. ఈ సందర్భంగా నవతెలంగాణ సిబ్బంది, విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. హైడ్రా ముఖ్య ఉద్దేశం, లక్ష్యాలతో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లపై అవగాహన కల్పించారు. 'నవతెలంగాణ' హైదరాబాద్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వర్క్‌షాపులో సీజీఎం ప్రభాకర్, మఫిషిల్ ఇన్‌చార్జి వేణుమాధవరావు, హెచ్ఆర్ జీఎం నరేందర్, డెస్క్ ఇన్‌చార్జి శివ, మేనేజర్లు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌పాకాలపై కఠిన చర్యలొద్దు

రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

జన్వాడ ఫాంహౌజ్ కేసులో రాజ్‌పాకాలపై ఎలాంటి కఠిన చర్యలు చేపట్టొద్దని పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్‌కు ఇచ్చిన నోటీసులపై స్పందించేందుకు రెండు రోజుల గడువు ఇచ్చింది. పిటిషనర్ పాకాల రాజేంద్ర ప్రసాద్‌కు రెండు రోజుల వరకు చర్యలు తీసుకోవద్దని కోరుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చేనెల 25కి వాయిదా వేసింది. పోలీసులు తనను చట్ట విరుద్ధంగా అరెస్టు చేయాలని ప్రయత్నిస్తున్నారనీ, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35 ప్రకారం ఇచ్చిన నోటీసులో గడువు కూడా ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది పాకాల రాజేంద్ర ప్రసాద్ వేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం విచారించారు. ఈనెల 27న నమోదు చేసిన కేసులో రెండు రోజులపాటు ఎలాంటి చర్యలు చేపట్టకుండా మోకిల పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. 'రాజకీయ విభేదాలు, కేటీఆర్ బావమరిది అయిన కారణంగానే పిటిషనర్‌పై తప్పుడు కేసు నమోదు చేశారు. ప్రస్తుత మంత్రి ఒకరు కేటీఆర్‌పై ఇటీవల తీవ్ర పదజాలంతో వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఆయన పరువు నష్టం దావా కూడా వేశారు. మరో మంత్రి మీడియాతో మాట్లాడుతూ త్వరలో రాజకీయ బాంబ్‌లు పేలతాయన్నారు. అధికార పార్టీ కేటీఆర్ కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేయడం, వేటాడటం ప్రారంభించింది. నూతన గృహ ప్రవేశ వేడుక జరుగుతుండగా, చుట్టాలు, స్నేహితుల ఉండగా పోలీసులు దాడులు నిర్వహించారు. ఈనెల 26న రాత్రి 11.30 సమయంలో ఎక్సైజ్ అధికారులు, ఎస్ఓటీతో వచ్చిన మోకిలా ఇన్‌స్పెక్టర్ అనుమతి లేకుండా ఇంట్లోకి జొరబడ్డారు. నార్కోటిక్ అవశేషాల కోసం పిటిషనర్‌ను నిర్బంధించారు. చుట్టాలను, స్నేహితులను, మహిళలను, చిన్న పిల్లలను.. ఇలా అందరి నుంచి యూరిన్ శాంపిల్స్ తీసుకున్నారు. అయితే సోదాల్లో వారికి ఎలాంటి డ్రగ్స్ దొరకలేదు. అయినా పిటిషనర్‌పై తప్పుడు కేసు నమోదు చేశారు.' అని పిటిషనర్ తరపు న్యాయవాది చెప్పారు. పిటిషనర్ ఫాంహౌస్‌లో నిర్వహిస్తున్న పార్టీలో డ్రగ్స్, విదేశీ మద్యం వినియోగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. రాత్రి 11.30 ప్రాంతంలో చట్ట ప్రకారం తనిఖీలు నిర్వహించారు. అక్కడున్న వారు మద్యం సేవించినట్టు తేలింది. మద్దూరి విజయ్ అనే వ్యక్తికి కొకైన్ పాజిటివ్ వచ్చింది. దీంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విజయ్‌కు పిటిషనర్ ఐదేండ్లుగా అత్యంత సన్నిహితుడు. అతడి నుంచి సేకరించిన వివరాల మేరకే కేసు నమోదు చేశాం. పిటిషనర్‌ను అరెస్టు చేసే ఆలోచన ప్రస్తుతానికి పోలీసులకు లేదు. ఎలాంటి వేధింపులు చేయడం లేదు.

ఏ చర్యలు చేపట్టినా చట్టప్రకారమే ముందుకు వెళ్తాం. రాజకీయ విబేధాల కారణంగానే తప్పుడు కేసులు పెడుతున్నారనడం సరికాదు' అని ఏఏజీ వాదించారు. ఒకవేళ ఏదైనా పార్టీలో డ్రగ్స్ వినియోగించే వారిని పట్టుకున్నా, వారికి ఆరు నెలలే శిక్ష విధిస్తారు కదా.. ఇలాంటి కేసుల్లో నోటీసులు జారీ చేయొచ్చు కదా.. అని ఏఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎలాంటి కఠిన చర్యలు చేపట్టొద్దని పోలీసులను ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేశారు.

ముందస్తు బెయిల్ ఇవ్వండి

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడు శ్రావణ్‌కుమార్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. దీనిని విచారించిన హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. విచారణను వచ్చేనెల ఏడో తేదీకి వాయిదా వేసింది. విదేశాల్లో ఉన్న శ్రావణ్ పాస్‌పోర్టును ఇటీవల ప్రభుత్వం రద్దు చేసింది. తిరిగి మనదేశానికి రావాల్సిన పరిస్థితులు ఉన్నందున దేశం రాగానే అరెస్టు చేసే అవకాశాలున్నందున ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ వేశారు.

కేటీఆర్ బావమరిదికి నోటీసులు

అందుబాటులో లేకపోవడంతో

ఇంటి గేటుకు అతికించిన పోలీసులు

నవతెలంగాణ-మియాపూర్/శంకర్‌పల్లి

జన్వాడ ఫామ్ హౌస్ యజమాని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. 35(3) సెక్షన్ ప్రకారం ఆయనకు నోటీసులు జారీ చేసినట్టు మోకిల పోలీసులు తెలిపారు. రాజ్‌పాకాల.. పోలీసులకు అందుబాటులోకి రాకపోవడంతో నగరంలోని రాయదుర్గంలో ఓరియన్ విల్లాస్‌లోని ఆయన నివాసానికి నోటీసును అతికించినట్టు పోలీసులు తెలిపారు.

బీసీ గురుకులాల్లో మెరుగైన సదుపాయాలు

- సమగ్ర వికాసానికి కృషి చేయాలి : బీసీ సంక్షేమశాఖమంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలతో పాటు సమగ్ర వికాసం కోసం కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్స్ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ అధికారులతో సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత నాలుగు బోర్డు ఆఫ్ గవర్నెన్స్‌లో తీసుకున్న నిర్ణయాల్లో అమలైన పనులు, పెండింగ్ పనులపై మంత్రి ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేలా ప్రస్తుతమున్న రెండు సీఈవోల సంఖ్యను పదికి పెంచుతున్నట్టు మంత్రి చెప్పారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్‌లో ఇచ్చే శిక్షణను మరింత అందించేలా ఉపయోగపడనుందని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న రెండు స్కూల్ డ్రెస్సులు, ఒక స్పోర్ట్స్ డ్రెస్‌తో పాటుగా రెండు నైట్ డ్రెస్సులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. 90 ప్రాంతాల్లో ఉన్న 104 గురుకుల విద్యాసంస్థల్లో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థల్లోనూ సోలార్ వాటర్ హీటర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైజెనిక్ కిచెన్‌తో పాటుగా స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని చెప్పారు. గురుకుల విద్యా సంస్థల్లో పదో తరగతి పాసైన విద్యార్థులు నవోదయ మాదిరి నేరుగా ఇంటర్‌లోకి చేరేందుకు అనుమతించనున్నట్టు తెలిపారు. ఇంటర్మీడి యట్ బోర్డుతో అనుసంధానం చేసుకుని విద్యార్థులకు ఉపాధి కల్పించేలా అనేక వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించాలని సూచించారు. డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న అధ్యాపకులకు సర్వీస్ రూల్స్‌ను వర్తింప చేయాలని మీటింగ్‌లో నిర్ణయించినట్టు గుర్తు చేశారు. వచ్చే వంద రోజుల తర్వాత జరిగే సమావేశంలో సర్వీస్ రూల్స్ ఆమోదించుకోవాలని సూచించారు. క్రీడలపై మరింత దృష్టి సారించేలా చూడాలని సూచించారు. సంస్కృతిక కార్యక లాపాలు, ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్‌పై మరింత శ్రద్ధ వహిం చాలన్నారు. ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం రెసిడెన్షియల్ స్కూల్స్‌కి అత్యవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి ఆర్వో ప్లాంట్లు, గురుకులాల్లో కిచెన్‌లపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వాష్ రూంల సమ స్యలు పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే అద్దె భవనాలకు 50 శాతం అద్దె చెల్లింపు పూర్తైనందున నవంబర్ 15 లోపు రిపేర్లు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ సమా వేశంలో ఎంజేపీ కార్య దర్శి బడుగు సైదులు, జాయింట్ సెక్రెటరీ తిరు పతి, మద్ది లేటి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొ న్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎస్టీయూటీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ)లకు ఓటు హక్కు కల్పించాలని ఎస్టీయూటీఎస్ కోరింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్, మాజీ అధ్య క్షులు కత్తి నరసింహారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే 80 శాతం మంది ఉపాధ్యాయులు ఉన్నత విద్యా వంతులుగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారికి ఓటు హక్కు లేకపోవడం అప్రజాస్వామికమని తెలిపారు. 1950లో చేసిన చట్టాన్ని సవరించి వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. న్యాయపరమైన సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు.

ప్రజాస్వామ్యంపై దాడి సహించం

ప్రజా పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



భూములు.. భూ అక్రమార్కులు, భూస్వాముల కబ్జాల్లో ఉన్నాయి : జి. నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై దాడి సహించేది లేదని, హైదరాబాద్‌లో 144 సెక్షన్ విధించడంతో పాటు నిరసనలు, ధర్నాలు, రాస్తారో కోలు, ఆందోళనలు చేయొద్దని పోలీస్ కమిషనర్ ఆనంద్ పేరుతో ఇచ్చిన ఆదేశాలు అప్రజాస్వామికమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పెరు మాండ్ల జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పోలీస్ కమిషనర్ ఆదేశాలు హైదరాబాద్ వరకే పరిమితం అని ప్రకటించినా, గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని ఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు అవుతున్నాయని తెలిపారు. గతంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికుల తదితరుల ఆందోళనలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ, వారు హైదరాబాద్ వెళ్లకుండా జిల్లాల్లో ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారని చెప్పారు. ధర్నా చౌక్ అనేది ఫంక్షన్ హాల్‌గా మారిందని, ఉదయం ఒక ధర్నా, మధ్యాహ్నం ఒక ధర్నా సాయంత్రం ఇంకో ధర్నా నిర్వహించుకోమని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలన కూడా బీఆర్‌ఎస్ పాలనలా ఉందని వ్యాఖ్యానించారు. లక్షలాది మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని అన్నారు. గ్రూప్-1 విద్యార్థుల పాలిట జీవో 29 దుర్మార్గంగా మారిందని, దాన్ని వ్యతిరేకించినందుకు విద్యార్థులపై లాఠీ ఉపయోగించి అరెస్టు చేసి కేసులు పెట్టడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్‌లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు.. రాత్రి, పగలు పనిచేయాలని వ్యవసాయం చేయాలని, పండ్లతోటల్లో పనిచేయాలని ఇచ్చిన జీవో.. బానిసత్వాన్ని ప్రోత్సహించే విధంగా ఉందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో ప్రభుత్వ భూముల్లో ఎనిమిదేండ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు నేటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. మహబూబాబాద్‌లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 19సార్లు దాడి చేసి వారి ఇండ్లను ధ్వంసం చేసి కేసులు పెట్టిందన్నారు. 10మంది మహిళలను చిత్రహింసలు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మూడుసార్లు దాడి చేసి కేసులు పెట్టి జైలుకు పంపిందని చెప్పారు. ఎన్నికల ముందు ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరి స్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు చేస్తోంది ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు లేదంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. హైడ్రాను హైదరాబాద్ వరకే అన్నారని, కానీ రాష్ట్రవ్యాప్తంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయని అన్నారు. మానుకోటలో పేద గుడిసె వాసులకు నోటీసులు ఇచ్చారని, రేపోమాపో కూలుస్తామని భయభ్రాంతుల గురిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఆందోళనకు వ్యతిరేకంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సూచించారు.

ప్రభుత్వ భూములు సర్వే చేసి వెలికి తీయాలి : జి. నాగయ్య

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే చేసి ఆక్రమణలో ఉన్న భూములను వెలికి తీసి పేదలకు పంచాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాలు లేని పేదలు 31 లక్షల మంది ఉన్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ పేరుతో ఒక్కో నియోజకవర్గానికి ఇస్తామన్న 3500 గృహాల లెక్కన 119 నియోజకవర్గాల్లో 4,16,500 ఇండ్లు మాత్రమే వస్తాయని, మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నాగార్జున ఎన్-కన్వెన్షన్ కూల్చి వేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, బంజరాయి, సీలింగ్ భూములు.. భూ అక్రమార్కులు, భూస్వాముల కబ్జాల్లో ఉన్నాయని, వాటన్నింటినీ వెలికితీయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులు, గిరిజనులకు భూ పంపిణీ పేరుతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేండ్లు గడిపిందని, నేడు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రపంచానికి మార్క్సిజమే ప్రత్యామ్నాయం

బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకునేది కమ్యూనిస్టులే

తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-కొణిజర్ల

రాబోయే రోజుల్లో సామ్రాజ్యవాద విధానాలకు స్వస్తి పలికి ప్రపంచానికి మార్క్సిజమే ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్నమునగాలలో ఇల్లందుల వెంకటేశ్వర్లునగర్, ప్రతాపనేని లక్ష్మయ్య, లింగాల భూషణం ప్రాంగణంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో తమ్మినేని మాట్లాడారు. మతోన్మాద బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఆగడాలను అడ్డుకునేది కమ్యూనిస్టులు మాత్రమేనని, వారు లేకుంటే ఈ దేశానికి భవిష్యత్ ఉండదని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి దేశంలో ఇండియా కూటమి ఏర్పాటు చేశాయని, దాంతో బీజేపీ చావుతప్పి కన్నులొట్ట పోయేలా చేసి ఇండియా కూటమి సత్తా చాటిందని తెలిపారు. దాన్ని నడిపించడంలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. పాలస్తీనా, ఇజ్రాయిల్, ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య జరుగుతున్న విధ్వంసకర యుద్ధాల వెనుక సామ్రాజ్యవాద అమెరికా హస్తం ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకతే ప్రధాన కారణమని తెలిపారు. కేసీఆర్ అహంకారంతోనే అధికారం కోల్పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే బీఆర్‌ఎస్‌కి పట్టిన గతే పడుతుందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. హైడ్రా, మూసీనది ప్రక్షాళన, దామగుండంలో రాడార్ స్టేషన్ నిర్మాణాలపై అఖిల పక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం) ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చిన్నచిన్నగా ప్రజావ్యతిరేకత మొదలైందని, సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లిథుయేనియా ఎన్నికల్లో

సెంటర్ లెఫ్ట్ సంకీర్ణం విజయం

విల్నియస్ : లిథుయేనియా సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షమైన మధ్యేమార్గ వామపక్ష పార్టీలు విజయం సాధించాయి. ఆదివారం జరిగిన జాతీయ ఎన్నికల తుది రౌండ్‌లో మితవాద పాలక సంకీర్ణంపై సెంటర్ లెఫ్ట్ ప్రతిపక్ష పార్టీలు పై చేయి సాధించాయి. 141 సీట్లు గల పార్లమెంట్‌లో సోషల్ డెమోక్రాట్లు 52సీట్లు గెలిచారు. దీంతో మితవాద ప్రధాని ఇంగ్రిడా సిమొనైట్ నేతృత్వంలో నాలుగేళ్ళ పాలన ముగియనుంది. మరో రెండు చిన్న పార్టీలైన డెమోక్రటిక్ యూనియన్, యూనియన్ ఆఫ్ పెజంట్స్ అండ్ గ్రీన్స్ వరుసగా 14, 8 సీట్లను గెలుచుకున్నాయి. వీటితో కలిసి సోషల్ డెమోక్రాట్లు మెజారిటీ కేబినెట్‌ను ఏర్పాటు చేయడంపై చర్చలు జరపనున్నారు. ఈ సంకీర్ణానికి 74 స్థానాలు లభిస్తాయి. రెండు రౌండ్లుగా జరిగిన ఈ ఎన్నికలో పాలక సంకీర్ణం 28సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. ప్రజలు మార్పును కోరుకున్నారని, పూర్తి భిన్నమైన ప్రభుత్వం కావాలని అనుకున్నారని ఈ ఫలితాలతో వెల్లడైందని సోషల్ డెమోక్రాట్ నేత విలిజా బ్లింక్‌విసిటె వ్యాఖ్యానించారు.



సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా రమేశ్‌బాబు ఏకగ్రీవం

మహాసభలు విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు : సీపీఐ(ఎం) జిల్లా కమిటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా రమేశ్‌బాబు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 26, 27వ తేదీల్లో నిర్వహించిన పార్టీ జిల్లా 23వ మహాసభలు విజయవంతంగా ముగిసినట్టు రమేశ్‌బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా



ఏ. రమేష్‌బాబు, కార్యదర్శి వర్గ సభ్యులుగా పెద్ది వెంకట్రాములు, నూర్జ హాన్, శంకర్‌గౌడ్, వెంకటేష్, నాగన్నను ఎన్నుకోగా, జిల్లా కమిటీ సభ్యులుగా ఏషాల గంగాధర్, నన్నేసాబ్, జంగం గంగాధర్, సుజాత, కొండ గంగాధర్, విగ్నేష్, సురేష్, రామ్మో హన్‌రావును ఎన్నుకున్నట్టు తెలిపారు. జిల్లా మహాసభలను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మొదటిరోజు ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించగా, రెండో రోజు ఎంపిక చేసిన ప్రతినిధులతో మహాసభ కొనసాగింది. ప్రతినిధుల సభలో మూడేండ్ల కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టారు. రంగాలు, ప్రాంతాలవారీగా ప్రతినిధులు చర్చించి తమ అభిప్రాయాలను తెలియజేసినట్టు తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి | పార్టీ నిర్మల్ జిల్లా మహాసభ ప్రారంభం

నవతెలంగాణ-నిర్మల్

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.జ్యోతి అన్నారు. సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా 3వ మహాసభ సోమవారం ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి టీఎన్జీవో భవనం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.



పార్టీ జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆకుల సుదర్శన్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్‌కుమార్ అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో జ్యోతి మాట్లాడారు. ఒక్క ఉచిత బస్ ప్రయాణం తప్ప మిగతా హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. రూ.2లక్షల వరకు రుణమాఫీ హామీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. జీవో నెం.29 విడుదల చేసి నిరుద్యోగులకు అన్యాయం చేయాలని చూస్తోందన్నారు. ప్రజలు కాయకష్టం చేసి కట్టుకున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చేస్తున్న ప్రభుత్వం, అనుమతి ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల డిక్లరేషన్ అమలు గురించి ఎందుకు ఆలోచించడం లేదని నిలదీశారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి గౌతమ్‌కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొమ్మెన సురేష్, బి.సుజాత, దాదారావు, జిల్లా కమిటీ సభ్యులు తొడసం శంభు, తిరుపతి, ఇప్ప లక్ష్మణ్, పి.గంగామణి, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, లంక రాఘవులు, మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి తదితరులు పాల్గొన్నారు.

జపాన్ ప్రతినిధుల సభకు

రికార్డు సంఖ్యలో మహిళలు

టోక్యో : జపాన్ ప్రతినిధుల సభకు రికార్డు సంఖ్యలో మహిళలు ఎన్నికయ్యారు. అయినా కూడా వీరి సంఖ్య 16శాతం కన్నా తక్కువే ఉంది. పార్లమెంటు దిగువ సభలోని మొత్తం 465 స్థానాలకు గాను మహిళలు 73 స్థానాలను గెలుచుకున్నారని ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కె పేర్కొంది. 2021లో జరిగిన ఎన్నికల్లో 45మంది మహిళలు మాత్రమే ఎన్నికయ్యారు. జపాన్‌లో వ్యాపార, రాజకీయ రంగాల్లో మహిళా నేతలు ఇప్పటికీ అరుదనే చెప్పాలి. ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వేదిక వెలువరించిన అంతర్జాతీయ లింగ నిష్పత్తిపై నివేదిక ప్రకారం 146 దేశాల జాబితాలో జపాన్ 118వ స్థానంలో వుంది. ప్రస్తుత కేబినెట్‌లో ఇద్దరు మహిళలు మాత్రమే వున్నారు. జపాన్‌లో రాజకీయ పార్టీలన్నీ పురుషాధిక్యతతోనే వుంటాయని, అరమరికలు లేని రీతిలో పనిచేయవని, అందువల్ల మహిళా అభ్యర్థులు వుండడం కష్టమవుతుందని 'నో యూత్ నో జపాన్' అధ్యక్షురాలు మొమొకొ నాజో గత



నెలలో పాలక పార్టీ నాయకత్వ ఎన్నికల ముందు వ్యాఖ్యానించారు. 2021లో కేబినెట్ ఆఫీస్ నిర్వహించిన సర్వే ప్రకారం, జపాన్‌లో మహిళా అభ్యర్థుల్లో ప్రతి నలుగురిలో ఒకరు లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జిజి ప్రెస్ పేర్కొంది.

తక్షణమే

కాల్పులు విరమించాలి

ఇటలీ వ్యాప్తంగా వేలాదిమంది ప్రదర్శనలు

రోమ్ : మధ్య ప్రాచ్యంలో, ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ ఇటలీ వ్యాప్తంగా వేలాదిమంది నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అంతర్జాతీయంగా పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలకు స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. రోమ్, టురిన్, మిలాన్, ఫ్లారెన్స్, బరి, పాలెర్మో, కాగ్లిరి నగరాల్లో శాంతియుతంగా ర్యాలీలు శనివారం జరిగాయి. శాంతికి, నిరాయుధీకరణకు, మానవ హక్కులకు కట్టుబడిన వందలాది గ్రూపులు, సంస్థలు ఈ ర్యాలీలకు మద్దతునిచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్న ఘర్షణలు, హింసకు తక్షణమే స్వస్తి పలకాలని వారు కోరారు. పరిస్థితులు ఇంతలా వున్నా ఐక్యరాజ్య సమితి ప్రభావవంతమైన రీతిలో వ్యవహరించ కపోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. రోమ్‌లో భారీ పతాకాన్ని చేబూని వేలాదిమంది ప్రజలు ప్రదర్శన చేశారు. మనందరం కలిసి యుద్ధాలను నివారిద్దాం, శాంతికి సమయం ఆసన్నమైందని అంటూ నినాదాలు చేశారు. ఏళ్ళ తరబడి ఉక్రెయిన్‌లో యుద్ధం కొనసాగుతోందని, ఫలితం ఏమిటని ఒక ప్రదర్శకుడు ప్రశ్నించారు. అనేకమంది సైనికులతో సహా పెద్ద సంఖ్యలో ఇరు పక్షాలకు చెందిన ప్రజలు, పిల్లలు మరణించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గాజా, లెబనాన్‌ల్లో కూడా ఇదే పరిస్థితని అన్నారు. చర్చలు, దౌత్యం కాల్పుల విరమణ వంటి పంథాను మనం తప్పక అనుసరించాలని, యుద్ధాలతో, ఘర్షణలతో లాభం లేదని ర్యాలీ నిర్వాహకుడు గిలియో మార్కాన్ వ్యాఖ్యానించారు.



నకిలీవి.. నాణ్యత లేనివి

71 మందులను గుర్తించిన సీడీఎస్‌సీఓ

వీటిలో పాన్ డీ, షెల్‌కాల్ 500 వంటి మెడిసిన్లు

యాంటీబయాటిక్స్, దగ్గు సిరప్‌లు, డయాబెటిక్, బీపీ మందులు కూడా

న్యూఢిల్లీ : దేశంలో వైద్య, ఆరోగ్య సంరక్షణ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో నకిలీ, నాణ్యతా ప్రమాణాలు పాటించని (ఎన్‌ఎస్‌క్యూ) మందులు మరింత ఆందోళనను కలిగిస్తున్నాయి. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) ఇలాంటి 71 మందులను గుర్తించింది. ఇందులో ఎన్‌ఎస్‌క్యూ మందులు 67 కాగా, నాలుగు నకిలీ మందులు ఉన్నాయి. ఈ జాబితాలో సాధారణంగా వినియోగించే పాన్ డీ, షెల్‌కాల్ 500 లతో పాటు మార్కెట్‌లో ఎక్కువగా అమ్ముడయ్యే మందులు కూడా ఉన్నాయి. యాంటీ బయాటిక్‌లు, దగ్గు సిరప్‌లు, మధుమేహం, బీపీకి సంబంధించిన మందులు కూడా ఉన్నట్టు సమాచారం. పాన్-డి, యంం రి వ ాక్ స్ - డి, షెల్‌కాల్ 500, డెకా-డ్యూరాబొలిన్ 25 ఐఎన్‌జే రకాలలో నకిలీలను సీడీఎస్‌సీఓ గుర్తించింది. నాణ్యతా ప్రమాణాలు పాటించటంలో విఫలమైన 67 రకాల మందుల (ఎన్‌ఎస్‌క్యూ మందులు) జాబితాను సీడీఎస్‌సీఓ విడుదల చేసింది. ఈ జాబితాలో యాంటిబయాటిక్స్, మధుమేహ మందులున్నాయి. వీటిని స్విస్ బయోటెక్ పేరెంటరల్స్, జీ లేబొరేటరీస్ లిమిటెడ్‌లు ఉత్పత్తి చేశాయి. అలాగే ఎపెయిన్, యాంటీ ఇన్‌ఫ్లెమెటరీ డ్రగ్స్, గుండె, బీపీ మందులు, డైయురెటిక్స్, గ్యాస్ట్రో ఇంటెస్టైనల్ డ్రగ్స్‌తో పాటు పలు మందులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి.

పెరిగిన బీటెక్ సీట్లు

గత విద్యా సంవత్సరంతో పోలిస్తే పది శాతం ఎక్కువ

2024-25లో మొత్తం 14.90 లక్షల సీట్లకు ఆమోదం

ఎనిమిదేండ్లలో ఈ సారి గరిష్టం

తమిళనాడులో అత్యధికంగా 3.08 లక్షలకు పైనే

ఆ తర్వాత ఏపీలో ఎక్కువగా 1.83 లక్షలు

తెలంగాణలో 1.45 లక్షలకు పైగా సీట్లు

ఈ ఏడాది పెరిగిన సీట్లలో 50 శాతానికి పైగా పై మూడు రాష్ట్రాల నుంచే

ఏఐసీటీఈ సమాచారం

ఆమోదం పొందిన యూజీ సీట్లు

విద్యాసంవత్సరం	సీట్ల సంఖ్య
2014-15	17.05 లక్షలు
2015-16	16.30 లక్షలు
2016-17	15.56 లక్షలు
2017-18	14.75 లక్షలు
2018-19	14.04 లక్షలు
2019-20	13.28 లక్షలు
2020-21	12.86 లక్షలు
2021-22	12.54 లక్షలు
2022-23	12.74 లక్షలు
2023-24	13.50 లక్షలు
2024-25	14.90 లక్షలు



న్యూఢిల్లీ : భారత్‌లో ఎనిమిదేండ్ల గరిష్టానికి బీటెక్ సీట్లు పెరిగాయి. 2024-25 ఏడాదికి గానూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇంజినీరింగ్, టెక్నాలజీలో 14.90 లక్షలకు పైగా అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) సీట్లకు ఆమోదం లభించింది. గత దశాబ్ద కాలంలో 2021-22లో అత్యల్పంగా 12.54 లక్షల సీట్లు ఉన్నాయి. అయితే, ఆ ఏడాదితో పోల్చుకుంటే బీటెక్ సీట్ల సంఖ్య ఈసారి దాదాపు 18.84 శాతం పెరగటం గమనార్హం. ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. భారత్‌లో 2014 నుంచి భారత్‌లో బీటెక్ సీట్ల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది.

ఏఐసీటీఈ సమాచారం ప్రకారం.. 2014-15 విద్యా సంవత్సరంలో గత దశాబ్ద కాలంలో అత్యధిక సంఖ్యలో దాదాపు 17.05 లక్షల బీటెక్ సీట్లకు ఆమోదం లభించింది. అయితే, ఈ సీట్ల సంఖ్య 2021-22 ఏడాది వరకు క్రమంగా పడిపోతూ వచ్చింది. 2022-23 విద్యా సంవత్సరంలో మాత్రం ఇది కాస్త పెరుగుదలను చూసింది. కిందటేడాదితో పోలిస్తే 2024-25లో సీట్ల సంఖ్య 10 శాతం పెరిగింది. గతేడాది ఆమోదం లభించిన మొత్తం సీట్ల సంఖ్య 13.5 లక్షలు ఉండగా.. అది 1.4 లక్షలకుపైగా పెరిగి 14.90 లక్షల రికార్డు స్థాయికి చేరటం గమనార్హం. కానీ, ఈ సంఖ్య 2014-15లో 17.05 లక్షల సీట్లు, 2015-16లో 16.30 లక్షల సీట్లు, 2016-17లో 15.56 లక్షల సీట్ల కంటే తక్కువనే కావటం గమనార్హం. పెరిగిన సీట్లలో 50 శాతానికి పైగా మూడు దక్షిణాది రాష్ట్రాల నుంచే నమోదు కావటం విశేషం. ఇందులో తమిళనాడు (32,856), ఏపీ (23,518), తెలంగాణ (20,213) రాష్ట్రాలున్నాయి. తమిళనాడులో గతేడాది 2,75,830 సీట్లకు ఆమోదం లభించగా.. ఈ ఏడాది పెరిగిన సీట్లతో అది 3,08,686కు చేరుకున్నది. దీంతో దేశంలోనే అత్యధిక బీటెక్ సీట్లు కలిగిన రాష్ట్రంగా తమిళనాడు నిలిచింది. ఆ తర్వాత స్థానంలో ఉన్న ఏపీలో ఈ ఏడాది బీటెక్ సీట్ల సంఖ్య 1,83,532కు పెరిగింది. గతేడాది ఏపీలో 1,60,014 లక్షల సీట్లు ఉన్నాయి. తెలంగాణలో గతేడాది 1,25,344 సీట్లు ఉండగా.. తాజా పెరుగుదలతో ఆ సంఖ్య 1,45,557కు చేరింది. ఈ ఏడాది యూజీ ఇంజినీరింగ్ కోర్సులకు అనుమతి పొందిన విద్యాసంస్థల సంఖ్య 2906గా ఉన్నదని ఏఐసీటీఈ మెంబర్ సెక్రెటరీ రాజీవ్ కుమార్ అన్నారు. ఈ ఏడాది 1256 సంస్థల్లో సీట్ల పెంపుదలకు ఆమోదించినట్టు తెలిపారు. వాస్తవానికి ఉనికిలో ఉన్న ఇంజినీరింగ్ కాలేజీలలో సీట్ల సంఖ్యపై గతంలో పరిమితి ఉండేది. అయితే, ఆ తర్వాత ఏఐసీటీఈ దానిని ఎత్తేసింది. 2021-22లో బీటెక్ సీట్ల ఆక్యుపెన్సీ 71 శాతంగా ఉండగా.. అది 2022-23లో 81 శాతానికి పెరిగింది. 2014-15 నుంచి 2021-22 మధ్య ఏడేండ్లలో సీట్ల సంఖ్య తగ్గటంతో పలు ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడ్డాయి.

ధనము వాడితే తరిగిపోతుంది. విద్య, విజ్ఞానం వాడితే వృద్ధి పొందుతాయి - మహాత్మాగాంధీ

సంపాదకీయం

మోడీ 'మంత్రోపాసన'



ఇన్నాళ్లూ డిజిటల్ ఇండియా అంటూ జపం చేసిన ఇదే ప్రధాని నేడు 'మన్‌కీ బాత్'లో డిజిటల్ మోసాల గురించి మాట్లాడటం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటికైనా ప్రధానమంత్రి చాప కింద నీరులా సమాజాన్ని కబళిస్తున్న ప్రమాదాన్ని గుర్తించడం సంతోషమే. అయినా, వాటిని అరికట్టడానికి తమ సర్కార్ ప్రణాళికలను గురించి మాత్రం ఆయన ప్రస్తావించలేదు. కేవలం కంటి తుడుపు చర్యగా రాష్ట్రాల సహకారంతో దర్యాప్తు సంస్థలు ఈ బెడద నిర్మూలనకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. 'క్షణమాగండి. ఆలోచించండి. ఆ తర్వాతే స్పందించండి'.. అనే మంత్రోపదేశమొకటి చేశారు. నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ వ్యవస్థలో ఎంతో పురోగతిని చూస్తున్నాం. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్ల వ్యూహాలూ మారిపోతున్నాయి. రోజుకో కొత్త విధానంతో మోసాలకు తెగబడుతున్నారు. పెరిగిపోతున్న ఈ డిజిటల్ మోసాలపై స్వయంగా ప్రధానమంత్రే ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం 'మన్‌కీ బాత్'లో సైబర్ నేరాల తీవ్రత గురించి ప్రస్తావించారు. వాటిపై ఆందోళన వద్దని, అప్రమత్తతతో ఉంటే చాలని ముక్తాయించారు. అదే సందర్భంలో ప్రధానిగా తమ ప్రభుత్వం ఇలాంటి నేరాల కట్టడికి ఎలాంటి చట్టాలు చేయనుందో ఆయన చెప్పలేదు.

దేశంలో వచ్చే ఏడాదికి అంతర్జాల వినియోగదారులు 90కోట్లకు చేరనుండగా ఇప్పటికే మొబైల్ కనెక్షన్ల సంఖ్య 116కోట్లకు పైబడింది. వినియోగ విస్ఫోటానికి దీటుగా ప్రభుత్వం కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకపోవడంతో తీవ్ర దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. వాటిల్లో పొరుగునున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని కేంద్ర హోం మంత్రిత్వశాఖే వెల్లడించింది. డిజిటల్ భద్రత బీటలు వారకుండా ఎటువంటి కనీస జాగ్రత్తలు తీసుకోవాలో, ఆన్‌లైన్ మోసానికి గురైతే తక్షణం ఎవరిని ఎలా ఆశ్రయించాలో పౌరులందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

నేడు దాదాపు అన్నిరకాల విక్రయ కేంద్రాల్లో, మారుమూల పల్లెల్లో సైతం క్యూఆర్ స్కానర్లు దర్శనమిస్తున్నాయి. సరికొత్తగా భారత్, మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్‌ల శీఘ్రతర చెల్లింపు వ్యవస్థల అనుసంధాన ప్రతిపాదనను ఆర్‌బీఐ వెల్లడించింది. ఇదంతా నాణానికి ఒకవైపు. రెండో పార్శ్వం ఆందోళనకర స్థితిగతుల్ని కళ్లకు కడుతోంది. కేంద్రహోం మంత్రిత్వశాఖ, ఆర్‌బీఐ లెక్కప్రకారం, గత ఐదేండ్లలలో నమోదైన దగాకోరు బాగోతాలు ఎకాయెకీ 5లక్షల పైనే. దేశంలో సగటున రోజుకు ఆరువేలకుపైగా సైబర్ నేరాలపై ఫిర్యాదులు అందుతున్నాయంటున్న ఐ4సీ (ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్) ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లోనే 7.4లక్షల కేసులు నమోదైనట్టు ధ్రువీకరిస్తోంది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46 శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్టు గుర్తించారు. ఈ నాలుగు నెలల్లోనే సైబర్ నేరగాళ్లు రూ.1770కోట్ల దాకా కొల్లగొట్టారు. షేర్ ట్రేడింగ్‌లో విపరీత లాభాలొస్తాయంటూ 23 రాష్ట్రాల్లో 168మందికి రూ.22కోట్లకుపైగా టోపీ పెట్టిన గాజియాబాద్ గ్యాంగ్ చేతివాటం తాజాగా బట్టబయలైంది. జార్ఖండ్, రాజస్థాన్, హర్యానా, యూపీలలో తిష్టవేసిన సైబర్ ముఠాలే 80శాతం నేరాలకు పాల్పడుతున్నట్టు ఐఐటీ కాన్పూర్ అధ్యయనం ఇటీవలే నిగ్గుతేల్చింది. రోజూ వేలల్లో ఫిర్యాదులు వస్తున్నా విచారణరేటు స్వల్పంగానే ఉందన్న జాతీయ సైబర్ భద్రతా సమన్వయకర్త, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ డాక్టర్ రాజేశ్ పంత్ వ్యాఖ్యలు సైబర్ ముష్కరుల కట్టడిలో వ్యవస్థాగత వైఫల్యాన్నే ఎత్తిచూపుతున్నాయి.

దేశంలో వచ్చే ఏడాదికి అంతర్జాల వినియోగదారులు 90కోట్లకు చేరనుండగా ఇప్పటికే మొబైల్ కనెక్షన్ల సంఖ్య 116కోట్లకు పైబడింది. వినియోగ విస్ఫోటానికి దీటుగా ప్రభుత్వం కనీస జాగ్రత్తలు కూడా తీసుకోకపోవడంతో తీవ్ర దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. వాటిల్లో పొరుగునున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని కేంద్ర హోం మంత్రిత్వశాఖే వెల్లడించింది. డిజిటల్ భద్రత బీటలు వారకుండా ఎటువంటి కనీస జాగ్రత్తలు తీసుకోవాలో, ఆన్‌లైన్ మోసానికి గురైతే తక్షణం ఎవరిని ఎలా ఆశ్రయించాలో పౌరులందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

నేరగాళ్లు ఎక్కడున్నా సాంకేతిక నిఘా, ఉమ్మడి కార్యాచరణతో ఆన్‌లైన్ నేరగాళ్లకు ఉచ్చు బిగించడం ఎలాగన్న దానిపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలి. ఇటీవల 61 దేశాలకు చెందిన పోలీస్ దళాలు 'ఆపరేషన్ ఫస్ట్ లైట్ 2024' పేరిట చేపట్టిన ఏకోన్ముఖ దాడిలో నాలుగు వేలమంది వరకు మోసగాళ్లు పట్టుబడ్డారు. ఆస్ట్రేలియా, జింబాబ్వే వంటి దేశాలు సైబర్ భద్రతకై ప్రత్యేక మంత్రిత్వశాఖనే ఏర్పాటుచేశాయి. ఆయా దేశాల అనుభవాల నుంచి సైబరాసురుల పీచమణచే వ్యూహాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదునుపెట్టాలి. సైబర్ నేరగాళ్లపై ప్రభుత్వాలు కలిసికట్టుగా ఉక్కుపాదం మోపితేనే, దేశంలో డిజిటల్ చెల్లింపులు సురక్షితమవుతాయి. అంతే కానీ, ప్రధాని చెప్పినట్టు 'ఆగి...ఆలోచించి... ఆ తర్వాత నిర్ణయించండి..' అనే "మంత్రోపాసన" వల్ల పెద్దగా ఒరిగేదేమీ ఉండదు.

మెయిల్ @ నవతెలంగాణ

రైల్వేలో జనరల్ భోగీలను పెంచాలి

దేశంలోని రవాణా వ్యవస్థల్లో సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం కలిగించేది రైల్వే వ్యవస్థ. కానీ ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాలు, కేంద్రం అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తమవుతున్నది. ఇప్పటికే అనేక ప్రమాదాల్లో అమాయకులు చనిపోయారు. ఇటీవల జరిగిన రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350 మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు సమాచారం. 2020 ఏడాదిలో ంజూకవచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు రెండు వందల ప్రమాదాలు జరినట్టు తెలుస్తున్నది. ప్రయాణికుల రక్షణకు ఏ చర్యలు తీసుకుంటున్నారు? అసలు రైల్వే వ్యవస్థలో ఉన్న ఖాళీలెన్నీ, వాటిని భర్తీ చేసే ఆలోచన కేంద్రానికి ఉందా లేదా? ప్రజల రక్షణకు బదులు ఆధునికమైన నవీకరణకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తూ గొప్పకు పోతున్నారే తప్ప, మౌలిక సదుపాయాల కల్పన పట్ల చిత్తశుద్ధి లేదే! కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదిక కూడా ముఖ్యంగా సిగ్నల్ వైఫల్యాల, పట్టాల పగుళ్ల కొనసాగడం గురించి తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే రైల్వే వ్యవస్థలో 50వేల ఖాళీ పోస్టులు ఉన్నట్టు, వాటిని భర్తీచేయకపోగా ఉన్నవారిపై పనిభారం పెరిగి, మానసిక ఒత్తిడితో కొన్ని మానవ తప్పిదాలు జరుగుతున్నట్టు కూడా ఈ నివేదిక పేర్కొంది. ఇప్పటికైనా రైల్వేలో మౌలిక సదుపాయాల ఆధునీకరణతో పాటు కవాచ్ వంటి సాంకేతిక రక్షణ భద్రత అమర్చడం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. పేరు ప్రఖ్యాతులకు పోయి, అత్యంత విలాసవంతమైన సౌకర్యాల కోసం, వందేభారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు చెప్పే పాలకులు అవి ఎవరికి ఉపయోగం? ధనవంతులకా, సామాన్యులకా? ముందు సామాన్యులు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలి. ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలి.

- డి.రాంచందర్ రావు,
9849592958

అప్పుడే ప్రజా సమస్యల్ని విస్మరించారా?



ఎస్.వీరయ్య

తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మీద కూడా అసంతృప్తి ప్రారంభమైంది. పది మాసాల్లోనే ప్రజలు ప్రశ్నించక తప్పడం లేదు. వాగ్దానాలు చేసినంత వేగం అమలులో లేదు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరేదీ అంత సంతృప్తికరంగా అమలు కాలేదు. ఇతర వాగ్దానాల ఊసు లేదు. ఆగస్టు 15కల్లా రుణమాఫీ చేసి తీరుతామని ప్రతి జిల్లాలో ప్రమాణం చేసిన పాలకులు నేటికీ పూర్తిగా అమలు చేయలేదు. రైతు భరోసా అడ్రస్ లేదు. ఆశాలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖలో నర్సింగ్ సిబ్బంది పోరుబాట పట్టక తప్పలేదు. గత, ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వేలాది గురుకుల విద్యార్థులు రోడ్డున పడ్డారు. ప్రభుత్వోద్యోగులూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నప్పటికీ ముఖ్యమంత్రి నోరు విప్పకపోవటం ఆశ్చర్యకరం. ఒకవైపు ముఖ్యమంత్రి, మరోవైపు కేటీఆర్, హరీశ్‌రావు, ఇంకోవైపు ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో వార్తలు నిండిపోతున్నాయి. కానీ వీరెవరూ పై సమస్యల గురించి మాట్లాడటం లేదు. మూసీ పునరుజ్జీవం, 'హైడ్రా' తప్ప ఇతర సమస్యలేవీ వీరికి కనిపించవు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అడుగు జారిన బీఆర్ఎస్ మళ్లీ పుంజుకునేందుకు తిప్పలు పడుతోంది. బీజేపీ మాత్రం ఇల్లు తగలబడుతుంటే బొగ్గులేరుకుంటున్నట్టు వ్యవహరిస్తున్నది. సమస్యల పరిష్కారం కోసం ఆందోళనతో ఎదురుచూస్తున్న ప్రజల దృష్టిని మత విద్వేషాల వైపు మరల్చే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణలో పాగా వేసేందుకు కుయుక్తులు పన్నుతున్నది. లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు మాత్రం పరస్పరం కాలుదువ్వుకోవడమే తప్ప కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతపరమైన విద్వేషాలు సృష్టించే బీజేపీ ప్రయత్నాలకు వ్యతిరేకంగా స్పందించటం లేదు. రాష్ట్రంలో ఏ మేరకు బీజేపీ బలపడ్డా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకత్వాల అవకాశవాదమే కారణమవుతుంది. వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది. సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టవలసిన శ్రామికులు మాత్రం మతపరమైన చిచ్చుబెట్టే ప్రయత్నాలను ఎదుర్కోవాలి. తమ మధ్య అనైక్యత సృష్టించే ప్రయత్నాలను తిప్పికొట్టాలి. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలి.

ఏండ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రూప్ 1 అభ్యర్థులు జీవో నెం.29కి వ్యతిరేకంగా రాత్రీపగలూ రోడ్డున పడవలసి వచ్చింది. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన గందరగోళం ఫలితమిది. కోటిమంది కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల సమస్యను పరిష్కరించకపోగా ఇరవై ఏండ్ల నాటి వేతనాలనే ఇప్పుడు కనీస వేతనాలుగా ముసాయిదా ప్రకటించడం యజమానుల కొమ్ముగాయటమే. 20 జిల్లాలు, 69 కేంద్రాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదల పట్టాల సమస్యను పట్టించుకోలేదు. గుడిసెవాసుల మీద కేసులైనా రద్దుచేయకపోగా వీరు కూడా మరింత కఠినమైన కేసులు పెట్టారు. ధరణి లోపాలను సవరించడం పక్కనపెట్టి భూమాత గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం పీఆర్‌సి విడుదల చేసినప్పుడల్లా రాష్ట్రంలో ప్రయివేటు ఇంజనీరింగ్ స్టాఫ్‌కు కూడా వర్తించడం ఆనవాయితీ. కానీ ఇప్పుడు అది అమలు జరగటం లేదు. ప్రభుత్వ పథకాలను పార్టీ సొత్తులాగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నిష్పాక్షికంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని చెప్పిన పాలకులు ఇప్పుడు తమ పార్టీ అనుయాయులతోనే ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమిస్తున్నారు. దీనివల్ల అర్హులకు కాకుండా తమ అనుయాయులకు కేటాయింపులు చేసే ప్రమాదం ఉంది. పాత్రికేయులకు ఇండ్ల స్థలాల సమస్య దశాబ్దాలుగా పరిష్కారం కాలేదు. కొత్త ప్రభుత్వం రాగానే ఒక సొసైటీలో ఉన్న పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ప్రకటించింది. మంచిదే. కానీ ఇంకా ఇతర సొసైటీలు కూడా ఉన్నాయి. సీనియర్లను విస్మరించిందన్న అపవాదును మూటగట్టుకుంటున్నది.



మూసీ ప్రక్షాళన, పరిరక్షణ, పర్యావరణం, సాగు నీరు, తాగునీటి సమస్యలను పక్కనబెట్టి మూసీ పునరుజ్జీవం, పర్యాటక కేంద్రం పేరుతో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా మార్చుతున్నారు. బడాబాబుల వ్యాపారాల కోసం పన్నెండు వేల కుటుంబాలను తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా రియలెస్టేట్ ప్రాజెక్టులే పాలకులకు ముఖ్యమవుతున్నాయి. పర్సెంటేజీలు కాజేయడానికి గత పాలకులకు కాళేశ్వరం ఉపయోగపడ్డట్టే నేటి పాలకులకు మూసీ ప్రాజెక్టు పాడిఆవు కానున్నదన్న చర్చ కూడా మొదలైంది. గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలో చెరువులు, కుంటల పరిరక్షణ పేరుతో కట్టడాలను కూల్చుతున్నారు. దీనికోసం హైడ్రా పేరుతో ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశారు. చెరువులు, కుంటలను ఆక్రమించి వ్యాపార సామ్రాజ్యాలను నెలకొల్పిన బడాబాబుల భవనాలను కూల్చటం తప్పుకాదు. మెల్లగా పేద, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజల ఇండ్లు కూల్చేవైపు అడుగులు వేస్తున్నారు. అమీన్‌పూర్‌లోనూ, కూకట్‌పల్లిలోనూ జరిగింది ఇదే. మధ్యతరగతి కాలనీలు, అపార్టుమెంట్లలో నివసిస్తున్న మధ్యతరగతి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒకప్పుడు చెరువులు, కుంటల కింద వ్యవసాయం జరిగింది. ఇప్పుడు హైద్రాబాద్ నగర విస్తరణతో వ్యవసాయం లేదు. మారిన పరిస్థితుల్లో ఈ చెరువులు, కుంటల పరిధిని ఎంతవరకు కాపాడాలో ప్రభుత్వానికి స్పష్టత లేదు. అందుకవసరమైన సర్వే నిర్వహించలేదు. అనేక ఏండ్లుగా ఈ స్థలాలను రియలెస్టేట్ కబ్జాదారులు ఆక్రమిస్తుంటే పాలకులు కండ్లు మూసుకున్నారు. భవనాల నిర్మాణానికి అధికారులు అమ్యామ్యాలతో అనుమతులిచ్చారు. కొనుగోలు చేసిన మధ్యతరగతి లక్షల రూపాయలు ఇ.ఎమ్.ఐల రూపంలో బ్యాంకులకు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఉన్నట్టుండి హైడ్రా పేరుతో వీరి భవనాలను కూల్చితే బజారున పడేయటమే కదా! పాలకుల వైఫల్యాలకు, అవినీతి చర్యలకు ప్రజలు బలి కావాలా? కనీసం ఇలాంటి స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులిచ్చిన ఉన్నతాధికారుల మీద మాత్రం చర్యల్లేవు. పెద్ద ఎత్తున విమర్శలు ఎదుర్కొన్న తర్వాతనే అనుమతులున్న భవనాలను కూల్చబోమని హైడ్రా ప్రకటించింది. హైడ్రా స్ఫూర్తితోనేమో, మహబూబ్‌నగర్‌లో రెవిన్యూ అధికారులు పన్నెండేండ్ల కింద ప్రభుత్వమే కేటాయించిన వికలాంగుల ఇండ్లు కూల్చి జబ్బలు చరుచుకున్నారు. గత బీఆర్ఎస్ పాలకులు చెరువులు, కుంటల్లో ఉన్న భవనాలను కూల్చుతామని బెదిరించి తెరవెనుక లావాదేవీలు నడిపారన్న అపవాదును మూటగట్టుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలకులు కూడా హైడ్రా పేరుతో చేస్తున్న హడావుడి అంతా తెరవెనుక చెల్లింపుల కోసమేనని చర్చ జరుగుతున్నది.

తెలంగాణకు మణిహారం సింగరేణి బొగ్గుగనులు. బొగ్గు బ్లాకుల వేలంపాటకు కేంద్ర బీజేపీ సర్కారు నిర్ణయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయిచేయీ కలిపి సహకరిస్తున్నది. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటుకు కేంద్రంతో భుజం కలిపింది. కనీసం ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యతను కూడా మరిచింది. హైద్రాబాద్ మహానగరంలో స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నట్టు గొప్పగా చెపుతున్నది. రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శిస్తున్న అదానీ ఈ స్కిల్ యూనివర్సిటీకి 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. 'ఊరక రారు మహానుభావులు' అని నానుడి. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యూనివర్సిటీలన్నీ స్కిల్ యూనివర్సిటీలుగా మార్చాలి కదా! వాటిల్లో తగిన సిబ్బంది, సౌకర్యాలు లేక మూలుగుతున్నాయి. అవన్నీ వదిలి కొత్తగా స్కిల్ యూనివర్సిటీ ప్రకటించారు. అదనంగా మరో యూనివర్సిటీ వస్తే అభ్యంతరమేమీ లేదు. అదొక్కటే స్కిల్ యూనివర్సిటీ కావడమే అభ్యంతరం. అంతేకాదు, అది కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్ణయించిన నూతన విద్యావిధానానికి మారుపేరు కావడమే అసలు సిసలైన వాస్తవం. మండల కేంద్రాలలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని అంటున్నారు ముఖ్యమంత్రి. ఉన్న పాఠశాలల్లో తగిన సిబ్బంది, సౌకర్యాలు కల్పిస్తే ప్రతి పాఠశాల ఒక నాణ్యమైన విద్యాసంస్థగా వృద్ధి చెందుతాయి. ఆ విషయం పక్కనబెట్టి మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం పట్ల మోజు ఎందుకు? అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధరలు తగ్గినా, మోడీ ప్రభుత్వం ధరల భారం మోపింది. అయినా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రశ్నించవు. రాష్ట్రానికి కేటాయింపులు తగ్గినా, విభజన హామీలు అమలు జరగకపోయినా రాష్ట్ర ప్రభుత్వం 'కేంద్రంతో సహకారం' అనే పల్లవి ఎత్తుకున్నది. సహకారం అంటే కేంద్రానికి రాష్ట్రాలదే కాదు, రాష్ట్రాలకు కేంద్రం సహకారం కూడా. ఇది పరస్పరం ఇచ్చిపుచ్చుకోవలసిన బాధ్యత. కేంద్రం పెత్తనంలో సహకారం వెతకడం 'నేతి బీరకాయలో నెయ్యి వెతకడం' లాంటిదే. రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం చేసే విషయంలో బీజేపీ కన్నా ముందు కాంగ్రెస్ చేసింది కూడా అదే. అందుకే ఇప్పుడు కేంద్రంతో పోరాడటంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం అశక్తురాలయింది. లౌకిక విలువల విషయంలో మాత్రమే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీజేపీతో విభేదిస్తున్నాయి. అదే సమయంలో, అదే మోతాదులో అవకాశవాదం కూడా ప్రదర్శిస్తున్నాయి. అందుకే సెప్టెంబర్ 17, తెలంగాణ విలీన సందర్భాన్ని బీజేపీ వక్రీకరించినా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకత్వాలు మెతకగా వ్యవహరించాయి. వామపక్షాలు మాత్రమే వాస్తవాలు చెప్పాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలే తప్ప కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలన్న స్పృహ లేదు. లౌకిక భావాలను పాదుకొల్పి ప్రజలను ఐక్యంగా నడపాలన్న సోయి లేదు. బీజేపీ కుయుక్తులను ప్రశ్నించే తీరిక లేదు వీరికి. బహుశా కేంద్రాన్నీ, బీజేపీని ప్రశ్నిస్తే ఈడీ దాడులు జరుగుతాయని భయపడుతున్నారేమో!

తెలంగాణకు మణిహారం సింగరేణి బొగ్గుగనులు. బొగ్గు బ్లాకుల వేలంపాటకు కేంద్ర బీజేపీ సర్కారు నిర్ణయిస్తే రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయిచేయీ కలిపి సహకరిస్తున్నది. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటుకు కేంద్రంతో భుజం కలిపింది. కనీసం ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యతను కూడా మరిచింది. హైద్రాబాద్ మహానగరంలో స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నట్టు గొప్పగా చెపుతున్నది. రాహుల్‌గాంధీ తీవ్రంగా విమర్శిస్తున్న అదానీ ఈ స్కిల్ యూనివర్సిటీకి 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. 'ఊరక రారు మహానుభావులు' అని నానుడి. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యూనివర్సిటీలన్నీ స్కిల్ యూనివర్సిటీలుగా మార్చాలి కదా! వాటిల్లో తగిన సిబ్బంది, సౌకర్యాలు లేక మూలుగుతున్నాయి. అవన్నీ వదిలి కొత్తగా స్కిల్ యూనివర్సిటీ ప్రకటించారు. అదనంగా మరో యూనివర్సిటీ వస్తే అభ్యంతరమేమీ లేదు. అదొక్కటే స్కిల్ యూనివర్సిటీ కావడమే అభ్యంతరం.

ఏండ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రూప్ 1 అభ్యర్థులు జీవో నెం.29కి వ్యతిరేకంగా రాత్రీపగలూ రోడ్డున పడవలసి వచ్చింది. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సృష్టించిన గందరగోళం ఫలితమిది. కోటిమంది కార్మికులకు సంబంధించిన కనీస వేతనాల సమస్యను పరిష్కరించకపోగా ఇరవై ఏండ్ల నాటి వేతనాలనే ఇప్పుడు కనీస వేతనాలుగా ముసాయిదా ప్రకటించడం యజమానుల కొమ్ముగాయటమే. 20 జిల్లాలు, 69 కేంద్రాల్లో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదల పట్టాల సమస్యను పట్టించుకోలేదు. గుడిసెవాసుల మీద కేసులైనా రద్దుచేయకపోగా వీరు కూడా మరింత కఠినమైన కేసులు పెట్టారు. ధరణి లోపాలను సవరించడం పక్కనపెట్టి భూమాత గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం పిఆర్‌సి విడుదల చేసినప్పుడల్లా రాష్ట్రంలో ప్రయివేటు ఇంజనీరింగ్ స్టాఫ్‌కు కూడా వర్తించడం ఆనవాయితీ. కానీ ఇప్పుడు అది అమలు జరగటం లేదు. ప్రభుత్వ పథకాలను పార్టీ సొత్తులాగా వ్యవహరిస్తున్నారు.

రేపోమాపో విద్యుత్తు ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీల పెంపుదలకు రంగం సిద్ధమవుతున్నది. ప్రజల మీద భారాలు మరింత పెరగనున్నాయి. మరోవైపు ప్రజల అసంతృప్తిని స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడానికి బీజేపీ నాయ కత్వం సిద్ధంగా ఉన్నది. ఇప్పటికే బక్రీద్ సందర్భంగా మెదక్ పట్టణంలో బీజేపీ-బజరంగదళ్ నేతల ప్రత్యక్ష నాయకత్వంలో మైనారిటీల ఆస్తులు ధ్వంసం చేశారు. మరో నాలుగు జిల్లాల్లో ఇలాంటి ఘటనలే జరిగాయి. సమ్మక్క, సారక్క జాతరలో ఎప్పుడూ లేని విధంగా హలాల్ చేసిన మాంసం అనే పేరుతో వివాదం సృష్టించారు. జైనూరులో ఆటో డ్రైవర్ ఒక మహిళ మీద చేసిన లైంగిక దాడిని మత ఘర్షణగా మార్చారు. ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారు. ఉట్నూరులో ఇద్దరు యువకుల మధ్య ఘర్షణను కూడా మతాల మధ్య ఘర్షణలుగా చిత్రీకరించారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆదివాసీల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.

మరోవైపు మైనారిటీలలో కొందరు మతోన్మాదులు కూడా వీరికి తోడ్పడుతున్నారు. హైద్రాబాద్ ఉప్పుగూడలో దుర్గాభవాని ఆలయం మీద దాడిగానీ, సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో విగ్రహం చోరీ గానీ ఇలాంటివే. మతోన్మాదానికి హిందువులా, ముస్లింలా అన్న తేడా లేదు. రాజకీయ ప్రయోజనాల కోసం సాధారణ ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించడమే వీరి ధ్యేయం. బీజేపీ, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ లాంటి సంస్థలు ఒక పథకం ప్రకారం ప్రజల మధ్య మతపరమైన విభజన సృష్టిస్తున్నాయి. శ్రామికులను చీల్చుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటానికి ఇలాంటి మతపరమైన చిచ్చు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. శ్రామిక ప్రజలు ఇలాంటి ప్రయత్నాలను సమైక్యంగా తిప్పికొట్టాలి. సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి.

పోరాట స్ఫూర్తినిచ్చిన 'ఐద్వా' రాష్ట్ర మహాసభలు



మల్లు లక్ష్మి
9848481099

భద్రాద్రి కొత్తగూడెం. ఈ పేరు వినగానే మనకు గుర్తొచ్చేది ఆదివాసీలు, గిరిజనులు. ఎన్నో ఏండ్లుగా తమ హక్కుల కోసం, ఉపాధి కోసం ఎర్రజెండా నీడలో పోరాడిన వీరులు. ఎన్నో నిర్బంధాలు, మరెన్నో ఉక్కుపాదాలు, నిర్దాక్షిణ్యమైన అణచివేతల్ని లెక్కచేయని ధీరులు. నెత్తుటి గాయాల నుంచి వచ్చిన శ్వాసనే ఆశయంగా మలుచుకున్న యోధులు. అందుకే ఈ జిల్లా పోరాటాల ఖిల్లా. గిరిజన, కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ జిల్లా అంతా ఎర్రజెండా పోరాటాలు బొగ్గుగనుల్లో అగ్గిరవ్వలా ఎగిసాయి. పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేశాయి. వామపక్షాలకి ఘన చరిత్ర కలిగి, అలాంటి పోరాట నేపథ్యం ఉన్నచోట అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర నాలుగో మహాసభలు జరగడం ప్రత్యేకతను సంతరించు కున్నది. మల్లు స్వరాజ్యం నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంగా నామకరణం చేసి కొత్తగూడెం క్లబ్‌లో ఈ నెల 21-23 వరకు నిర్వహించిన ఐద్వా సభలు ఎంతో ఉత్తేజాన్ని నింపాయి. రాష్ట్రంలో నలుమూలల నుంచి హాజరైన ప్రతినిధులు తమ పోరాటాలు, అనుభవాలు పంచుకోవడమే కాదు, భవిష్యత్తు కార్యచరణకు నడుం బిగించారు. తొలిరోజు బహిరంగసభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ హాజరై ప్రసంగించడం వేలాదిమంది మహిళల్లో స్ఫూర్తి నింపింది.

పారిశ్రామిక ప్రాంతానికి, గిరిజన సంస్కృతికి, అభ్యుదయ భావాలకు అనేక సమరశీల రైతు పోరాటాలకు నిలయమైన జిల్లా కొత్తగూడెం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి, బొగ్గు కార్మికుల ఉద్యమానికి భద్రా చలం కేంద్రంగా ఆదివాసీ పోరాటాలకు ఈ జిల్లా నిలయం. మహిళలను, గ్రామీణ పేదలను, ఆదివాసీలను సమీకరించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన యోధులు ప్రాణాలర్పించి ఈ జిల్లాను త్యాగాలతో పునీతం చేసి, చరిత్ర కలిగినటువంటి జిల్లాలో నాలుగో రాష్ట్ర మహాసభలు జరగటం అభినందనీయం. కొండపల్లి దుర్గాదేవి, రాజేశ్వరమ్మ, హైమావతి వంటి అనేకమంది మహిళా నాయకులను తయారు చేసిన గడ్డ ఇది. దేశానికి తెలంగాణ తలమానికంగా ఉన్న సింగరేణికి పుట్టినిల్లు. కల్మషం ఎరగని ఆదివాసి సంస్కృతి దోపిడీని సహించలేని పోరాటపటిమ కలిగిన వారసత్వం భద్రాద్రి కొత్తగూడానిది. ఇక్కడి నుంచే రాష్ట్ర నాయకత్వం అనేక మహిళా ఉద్యమాలకు ప్రారంభించి విజయవంతం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకం. అలాంటి జిల్లాకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరవ్వడం మంచి పరిణామం.

ఉత్తేజం నింపిన మహాసభలు

నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నప్పటికీ సమాజంలో చులకన భావమే నెలకొన్నది. మనువాదం, మత రాజకీయాలతో ముడిపడిన ప్రస్తుత రాజకీయం స్త్రీలను వస్తువుగా, వంటింట్లో కుందేలుగానే చూస్తున్నది. పురుషాధిక్య సమాజంలో వారి విలువలు తరుగుతున్న సందర్భంలో 'ఐద్వా' అనేక సమస్యలపై ఉద్యమిస్తున్నది. దేశంలో రోజు రోజుకూ పెరుగుతున్న హింస పట్ల నూతన పోరాటాలను ఆవిష్కరిస్తున్నది. అందులో భాగమే తమ కర్తవ్యాల్ని గుర్తుచేస్తూ, బాధ్యతల్ని నెమరువేసుకుంటూ భవిష్యత్తు కార్యచరణలో భాగంగా మహిళల్ని ఐక్యం చేసేందుకు కొత్తగూడెంలో నిర్వహించిన ఈ మహాసభలు ఎంతగానో తోడ్పడ్డాయి. సభ ప్రారంభమైన మొదటిరోజున ఒక చేతిలో పిడికిళ్లు, మరోవైపు ఎర్రజెండాలు, ఇంకో వైపు ప్రత్యేక చీరలు ధరించిన ఐద్వా కార్యకర్తలు, డోల్ కొయ్యల కళాకారులు, డప్పు దళాల కళాకారులు, మహిళల కోలాటాలు, గిరిజన రేలా దళంతో పాత డిపో నుంచి సూర్యాప్యాలెస్ బహిరంగ సభ ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహించారు. ' ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి వర్ధిల్లాలి', 'హింస, మద్యం, మాదకద్రవ్యాలు లేని సమాజం కోసం పోరాడదాం' అంటూ పెద్ద ఎత్తున నినదించారు. మహిళలు స్వేచ్ఛగా జీవించే హక్కు కావాలని, వారి భద్ర తకు తీసుకొచ్చిన చట్టాలు నిర్వీర్యమవుతున్నాయని, ఆ చట్టాల్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం మహసభల ప్రారంభ సూచికంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు బత్తుల హైమావతి జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత అమరవీరుల స్థూపం వద్ద అఖిల భారత నాయకులు, ప్రతినిధులు నివాళులర్పించారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ మీడియం బాబురావు సభనుద్దేశించి మాట్లాడారు. ముందుతరం నాయకుల పోరాట పటిమ, త్యాగనిరతి, క్రమశిక్షణ, ఉక్కు సంకల్పం స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ప్రారంభోపన్యాసం చేశారు. జాతీ అధ్యక్షురాలు శ్రీమతి, ఉపాధ్యక్షురాలు పుణ్యవతి కూడా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాలతో మహిళలకు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. భారతదేశంలో కోట్లాది మందికి రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు అందరికి సమానంగా వర్తిస్తున్నాయా అనేది పశ్నించు కోవాలని, సమాన హక్కుల కోసం పోరా డాలని ప్రతి నిధులకు మంచి సందేశాన్నిచ్చారు. నిజాం పాలనలో తెలంగాణ రైతాం గ సాయుధ పోరాట చరిత్ర కీలకమైనది, అందులో చిన్నతనంలో బంధూకు పట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం భవిష్యత్తు తరం నేతలకు ఆదర్శమన్నారు.



పోరాటాలు..పరిష్కారాలు

మహాసభల్లో వక్తల ఉపన్యాసాలు కార్యకర్తల్లో ఎంతో పోరాటాన్ని, ధైర్యాన్ని నింపాయి. ఈ అసమానతల సమాజంలో, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని మహాసభల ఆవశ్యక్త నొక్కి చెప్పింది. ధరల పెరుగుదల, నిత్యావసర సమస్యలన్నింటి మూలమేంటి? నిరుద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు సమస్యలు ఏమిటి? ప్రభుత్వాలు ప్రజలపై ఎలాంటి భారాలు మోపుతున్నాయి? ప్రజాబాహుళ్యంలో ఉన్న సంఘంగా మహిళల ముందున్న సవాళ్లు ఏమిటో పరిశీలించాలని వక్తలు మహాసభల్లో ప్రతినిధులకు సూచించారు. బ్యాంకు ఉద్యోగాల నియామక సమయంలో గర్భంతో ఉన్న మహిళలను పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వరంగ బ్యాంకులు జారీచేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా ఐద్వా పోరాటం చేయటం వల్ల ఆ ఉత్తర్వులు రద్దయ్యాయని, అలాంటి పోరాటాలు భవిష్యత్తులో మరిన్ని కూడా చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మోడీ ప్రధాని అయ్యాక స్త్రీలు తిరోగమణ దిశలో పయనిస్తున్నారని, అందుకే మహిళలను అభ్యుదయ భావాల వైపు మళ్లించే విధంగా విస్తృతంగా ప్రచారం అనివార్యమని, ఐద్వా విధానాలు మహిళలకు చేరువయ్యేలా ఉండాలని కోరారు. తెలంగాణలో కులదురహంకార హత్యలు, మహిళల్లో పెరుగుతున్న మూఢ నమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాల పట్ల రాష్ట్ర మహాసభ తీసుకునే నిర్ణయాలు, కర్తవ్యాల అమలుకు కార్యకర్తలు కృషిచేయాలని కోరారు.

కార్యదర్శి నివేదిక..సంతాప తీర్మానం

రాష్ట్రంలో మహిళల స్థితిగతులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, చేయాల్సిన పోరాటాలు, చేస్తున్న ఉద్యమాల పట్ల ప్రజల్లో స్పందన గురించి ఐద్వారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ నివేదిక ప్రవేశపెట్టారు. 29 జిల్లాల నుండి వచ్చిన 400మంది ప్రతినిధులు పాల్గొని నివేదిక మీద మాట్లాడారు. వారు చేసిన పోరాటాలు, సాధించిన విజయాల్ని గుర్తుచేశారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఐద్వా సహాయ కార్యదర్శి నాగలక్ష్మి ప్రవేశపెట్టారు. మహాసభ ప్రాంగణంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, కొండపల్లి దుర్గాదేవి చిత్రపటానికి ఐద్వా అధ్యక్షురాలు పీకే. శ్రీమతి, ఎస్.ఎస్. లక్ష్మీదేవమ్మ చిత్రపటానికి ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి, కుంజా కృష్ణకుమారి చిత్రపటానికి ఐద్వా జాతీయ ఉపాధ్యక్షులు సుధాసుందర రామన్ పులమాల వేసి నివాళులర్పించారు. గత మహాసభ నుంచి నేటి వరకు మూడేండ్ల కాలంలో వివిధ కారణాల వలన చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి నాయకులను, అతిథులను భద్రాద్రి కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి జ్యోతి వేదికపైకి ఆహ్వానించారు.

తీర్మానాలు

నేడు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఆమోదం తెలిపారు. మహిళా సాధికారత కల్పించాలి.చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి. మహిళలు - ఉపాధి సమస్యలు, ఆహార భద్రత, అర్హత కలిగిన అందరికీ డబుల్ బెడ్రూంలు, పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయంమహిళలపై వివిధ రూపాల్లో పెరుగుతున్న హింసను అరికట్టడం, రాష్ట్రంలో మహిళల పరిస్థితి - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీర్మానాలు పెట్టి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకున్నారు.అలాగే నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శు లుగా ఆర్.అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, కోశాధికారిగా మాచర్ల భారతి ఎన్నికవ్వగా ఆఫీస్ బేరర్స్ 19, రాష్ట్ర కమిటీ 71 మందితో ఎన్నుకోబడింది. కొత్తగూడెంలో నిర్వహించిన ఐద్వా మహాసభలు విజయవంతం కావడంతో ఐద్వా కార్యకర్తలు, ప్రతినిధులు ఎంతో ఉత్సాహంతో ఉన్నారు. భవిష్యత్తు కార్యచరణకు సన్నద్ధమవ్వడమే కాకుండా మహిళల్ని ఐక్య ఉద్యమాల్లో పాల్గొనేలా చేస్తామనే ఆశాభావం వ్యక్తం చేశారు.



ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి

- ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి
- గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలి : టీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీలో యూనియన్లపై ఉన్న ఆంక్షలు ఎత్తేసి ప్రజాతంత్ర హక్కులను పునరుద్ధరించా లనీ, ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) డిమాండ్ చేసింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఆర్టీసీ కార్మికుల కోసం పొందుపర్చిన హామీలను నెరవేర్చాలని కోరింది. హైదరాబాద్‌లో ఆ యూనియన్ సమావేశం జరిగింది. అందులో పలు తీర్మానాలను ఆమోదిం చింది. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ పాల్గొని రాజకీయ చైతన్య క్లాసును బోధించారు. సమావేశానికి సంబంధించిన వివరాలను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్.రావు మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం నియమించిన ఎంప్లాయి వెల్ఫేర్‌బోర్డులను కొత్తవారితో నింపాలని ఆర్టీసీని ఆదేశించి పాత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నామనే సంకేతాన్ని రాష్ట్ర సర్కారు పంపడం సరిగాదన్నారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లు రాజ్యాంగానికి లోబడి రిజిస్టర్ అయినవే ఉన్నాయనీ, వాటిపై ఆంక్షలు విధించడం సరిగాదని చెప్పారు. దీనివల్ల వాక్స్వాతంత్ర్యం, భావ ప్రకటనాస్వేచ్ఛ, సమిష్టి బేరసారాల హక్కు, లివింగ్ వేజెస్‌ను పొందే హక్కు, యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం అయ్యే హక్కులను కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. 2017 వేతన పెంపుదలను అప్పటి ప్రభుత్వం ఏకపక్షంగా చేసిందని విమర్శించారు. వేతనాలు పెంచినట్లే పెంచి, ఏడేండ్ల అరియర్స్ రిటైర్మెంటు అయ్యేటప్పుడు చెల్లిస్తామని చెప్పి తీరని అన్యాయం చేసిందని వాపోయారు. విలీనం కంటే ముందే 11 సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంలో కార్మిక సంఘాల పాత్ర కీలకమని నొక్కి చెప్పారు. హక్కుల పునరుద్ధరణకు జరిగే ఆందోళనలో కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కార్మికులను చైతన్యపర్చటం కోసం డిపోల్లో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు పర్యటించాలనీ, కార్మికుల నుంచి అభిప్రాయాలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి 2025 మార్చిలో జరిగే "చలో పార్లమెంట్" కు పెద్ద సంఖ్యలో తరలొచ్చేందుకు కార్మికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంతాప తీర్మానాన్ని ఆ యూనియన్ ప్రచార కార్యదర్శి పి. రవీందర్‌రెడ్డి ప్రతిపాదించగా..సమావేశం సంతాపం తెలిపింది. సమావేశాల్లో రాష్ట్ర ఆఫీస్‌బేరర్లు, ఆయా డిపోల నాయకులు పాల్గొన్నారు.

టారిఫ్ యథాతథం



(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ ఉచిత విద్యుత్‌కు రూ.9,800.07 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. దీనితో కరెంటు చార్జీల టారిఫ్‌ను యథావిధిగా ఉంచారు. ప్రభుత్వ సబ్సిడీ గత ఏడాదికంటే ఈసారి రూ.2,374.7 కోట్లు అదనంగా చెల్లించేందుకు అంగీకరించిందని టీజీఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు, సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు, బండారు కృష్ణయ్య సోమవారం విద్యుత్ నియంత్రణ్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రభుత్వ శాఖల నుంచి రూ.25వేల కోట్ల బకాయిలు రావల్సి ఉందనీ, వాటిని వసూలు చేసుకోవాలని డిస్కంలకు ఈఆర్సీ సూచించింది.

రెవెన్యూ లోటు రూ.11,156,40 కోట్లు

తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) 2024-25 వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలను (ఏఆర్‌ఆర్) రూ.57,728.90 కోట్లుగా ఈఆర్సీకి నివేదించారు. దీన్ని రూ.54,183.28 కోట్లుగా ఈఆర్సీ ఖరారు చేసింది. అలాగే రెవెన్యూ లోటును డిస్కంలు రూ.13,022.25 కోట్లు ప్రతిపాదించగా, దాన్ని రూ.11,156.40 కోట్లకు ఈఆర్సీ ఖరారు చేసింది. సిరిసిల్ల సెస్ రెవెన్యూలోటును రూ.494.95 కోట్లు ప్రతిపాదించగా, ఈఆర్సీ దాన్ని రూ.343.11 కోట్లకు ఖరారు చేసింది. మొత్తంగా రూ.11,499.52 కోట్ల రెవెన్యూ లోటును ఈఆర్సీ లెక్కించింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లించేందుకు అంగీకరించింది.

హార్స్‌పవర్ పెంపు

పుట్టగొడుగులు, కుందేళ్ల పరిశ్రమకు చెందిన ఎల్‌టీ-3 ఇండస్ట్రీ కేటగిరిలో హార్స్‌పవర్ పరిమితిని 10 హెచ్‌పీ నుంచి 25 హెచ్‌పీకి పెంచారు. గొర్రెలు, మేకల పెంపకం, డెయిరీ ఫార్మ్‌కు కూడా పై విధంగానే హార్స్‌పవర్‌ను పెంచారు. కాటేజ్ ఇండస్ట్రీకి నెలకు కనీస మొత్తం రూ.30ని ఎత్తేశారు. హార్టికల్చర్ నర్సరీలకు కూడా హార్స్‌పవర్ పరిమితిని 15 హెచ్‌పీ నుంచి 20 హెచ్‌పీకి పెంచారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ కేంద్రాలకు ప్రస్తుతం కిలోవాట్‌కు రూ.50 ఫిక్సెడ్ చార్జీని ఎత్తేశారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు జరిగే విద్యుత్ వినియోగం (టైం అఫ్ డే)పై ప్రోత్సాహకాలను యూనిట్‌కు 1 రూపాయి నుంచి రూ.1.50కి పెంచారు.

ఎమ్‌వైటీ ఖరారు

డిస్కంలు ప్రతిపాదించిన 2024-25 నుంచి 2028-29 వరకు మల్టీ ఇయర్ టారిఫ్ (ఎమ్‌వైటీ) ప్రతిపాదనలను సంవత్సరాలవారీగా ఈఆర్సీ ఖరారు చేసింది. డిస్కంల ప్రతిపాదనల్లో భారీగా కోత విధించింది. 2028-29 నాటికి డిస్కంల ఏఆర్‌ఆర్ రూ.93,683.98 కోట్లుగా ఉంటుందని ప్రతిపాదించగా, దాన్ని రూ.74,520.35 కోట్లుగా ఈఆర్సీ ఖరారు చేసింది.

ఫిక్సెడ్ చార్జీల భారం

ఎల్‌టీ-1 నాన్ డొమెస్టిక్/కమర్షియల్ కేటగిరిలో 301 యూనిట్ల నుంచి 500 అంతకంటే ఎక్కువ వినియోగదారులకు ప్రస్తుతం ఫిక్సెడ్ చార్జీ రూ.70 ఉండగా దాన్ని రూ.100కి పెంచారు.

ఎల్‌టీ-2(సీ) కేటగిరిలోని అడ్వర్టయిజ్‌మెంట్ హోర్డింగ్స్ ఫిక్సెడ్ చార్జీని రూ.70 నుంచి రూ.150కి పెంచారు.ఎల్‌టీ-3 ఇండస్ట్రీ కేటగిరిలోనూ ఫిక్సెడ్ చార్జీలను పెంచారు. పౌల్ట్రీ ఫామ్‌లు, సీజనల్ ఇండస్ట్రీ, ఫెర్రో అలాయ్ యూనిట్లు, ఎయిర్‌పోర్టులు, బస్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, హెచ్‌టీ-4(ఏ) కేటగిరి సహా అన్నింటిలోనూ ఫిక్సెడ్ చార్జీలను పెంచారు.

జెన్‌కో,ట్రాన్స్‌కో ఎమ్‌వైటీ

టీజీజెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్‌ఎల్‌డీసీలకు సంబంధించిన మల్టీ ఇయర్ టారిఫ్ ఆర్డర్లను టీజీఈఆర్సీ ఖరారు చేసింది. అయితే జెన్‌కో ప్రతిపాదించిన రూ.963.18 కోట్లు, ట్రాన్స్‌కో ప్రతిపాదనలు రూ.16,346 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తామని గతంలోనే హామీ ఇచ్చినందును దాన్నే పరిగణనలోకి తీసుకున్నట్టు కమిషన్ తెలిపింది.

ముగిసిన ఈఆర్సీ కాలపరిమితి

టీజీఈఆర్సీ పాలకమండలి కాలపరిమితి బుధవారంతో ముగియనుంది. కమిషన్ చైర్మెన్ సహా సభ్యులు తమ బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలకమండలిని ఏర్పాటు చేయాల్సి ఉంది.

గ్రామీణ రోడ్లకు మహర్దశ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మండల కేంద్రానికి ప్రతి ఊరితోనూ అనుసంధానం ఉండేలా రోడ్లను వేయిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి హామీ త్వరలో పట్టాలెక్కనున్నది. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో ఉన్న రోడ్లన్నింటినీ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాలు కవరయ్యేలా ఏటా నాలుగు నుంచి ఐదు వేల కిలోమీటర్ల లక్ష్యం చొప్పున నాలుగేండ్లలో 17,300 కిలోమీటర్ల రోడ్ల వార్షిక ప్రణాళికను రూపొందించింది. అందుకుగానూ రూ.12 వేల కోట్ల ప్రతిపాదనలను సిద్ధం చేసింది. మండల కేంద్రం నుంచి మారుమూల పల్లెలకు రోడ్డు సౌకర్యం కల్పించడంపై ప్రాధాన్యం కల్పించింది. పల్లెలకు మధ్య అనుసంధానంగా ఉండే లింకురోడ్లను కూడా నిర్మాణం చేపట్టనున్నది. దీంతో పదేండ్ల కాలంలో కనీసం చిన్నచిన్న మరమ్మత్తులకు కూడా నోచుకోని రోడ్లకు ఈసారి మహర్దశ పట్టనున్నది. ఎమ్మెల్యేలు, ఎంపీల వినతులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం గుర్తించిన రోడ్లను పరిగణనలోకి తీసుకుని ముందుకెళ్లాలని రాష్ట్ర సర్కారు నిర్ణయం తీసుకున్నది. అందులో భాగంగానే గ్రామీణ నేపథ్యమున్న 92 నియోజవర్గాలకు ప్రాధాన్యం కల్పించింది. అందులోనూ ప్రజల ప్రయాణాలకు అత్యంత అవసరమున్న కొత్త రోడ్లను వేయడంపై దృష్టిసారించింది.


రాష్ట్రంలో ప్రస్తుతం పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో మొత్తం 68, 539.27 కిలోమీటర్ల రోడ్ నెట్వర్క్ ఉంది. ఇందులో 26146.83 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, 7752.10 కిలోమీటర్ల మేర డబ్ల్యూబీఎం రహదారులు, 4146.63 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, మిగతా 30493.72 కిమీ మట్టిరోడ్లున్నాయి. ఇప్పుడున్న పంచాయతీ రాజ్ రోడ్లు కేవలం 10 మెట్రిక్ టన్నుల వాహన సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు. కానీ, కొంతకాలంగా 25 నుండి 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న వాహనాల రద్దీ పెరిగింది. దీంతో పంచాయతీ రాజ్ రోడ్లు తొందరగా దెబ్బతింటున్నాయి. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.

కొన్నేండ్లుగా ప్రభుత్వం పంచాయతీ రాజ్ రోడ్ల నిర్వహణకు, పునరుద్ధరణకు తగినన్ని నిధులను కేటాయించలేదు. మరోవైపు నిరంతరం కురిసిన భారీ వర్షాలతో చాలాచోట్ల గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే పీఆర్ రోడ్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఈ ఏడాది జులై నుంచి సెప్టెంబర్ మధ్య పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. ఇటీవల వరదల అనంతరం అంచనా వేసిన నష్టాలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ముందుగా17,300 కిమీ రోడ్లను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు నిర్మించాలని లక్ష్యంగా ఎంచుకుంది. మట్టి, మెటల్‌రోడ్లు లేకుండా గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇప్పుడున్న రోడ్ల సామర్థ్యాన్ని 10 మెట్రిక్ టన్నుల నుండి 30 మెట్రిక్ టన్నులకు పెంచనుంది. రాబోయే నాలుగేండ్లలో ఈ రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు రూ. 12,000 కోట్ల అంచనా వ్యయం అవుతుందని పంచాయతీరాజ్ విభాగం ఇటీవలే ప్రతిపాదనలు తయారు చేసింది. 2024-25 లో 5000 కిలోమీటర్లు, వచ్చే ఏడాది 2025-26లో 4 వేల కిలోమీటర్లు, 2026-27లో 5 వేల కిలోమీటర్లు, 2027-28లో 3300 కిలోమీటర్ల రోడ్లను.. మొత్తం 17300 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ రోడ్ల పనులను పీపీపీ మోడల్లో చేపట్టాలనీ, పదేండ్ల పాటు ఈ రోడ్ల నిర్వహణను కూడా అదే సంస్థకు అప్పగించాలని రాష్ట్ర సర్కారు యోచిస్తున్నది.

అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్స్ వర్సిటీ

- సువిశాల ప్రాంగణంలో అధునాతనంగా భవనాల నిర్మాణం
- 6 వేల మందికి శిక్షణ ఇచ్చేలా మౌలిక సదుపాయాల కల్పన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లు తయారు చేయించింది. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని వర్సిటీ స్థలంలో పరిపాలన భవనంతోపాటు అకడమిక్ బ్లాక్, వర్క్‌షాపులు, అమ్మాయిలు, అబ్బాయిల హాస్టల్ భవనాలు, భోజనశాల, సిబ్బంది నివాస గృహాల నిర్మానాలను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటితోపాటు ఆడిటోరియం, గ్రంథాలయం, సువిశాల మైదానం, పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లను రూపొందించింది. ఎక్కువ ఖాళీ స్థలం ఉండేలా, పచ్చదనం ఉండేలా భవన నమూనాలు తయారు చేయించింది. ఆరు వేల మంది విద్యార్థుల నైపుణ్య శిక్షణ, వసతి సదుపాయాలు ఉండేలా ప్రాంగణంలో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు. వాటితోపాటు విద్యుత్తు వినియోగం తగ్గించేలా ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి, వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లలో వర్క్‌షాపులు, అకడమిక్ భవనాలను నిర్మిస్తారు. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలుండేలా వర్సిటీ ప్రాంగణం దేశం దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్కిటెక్ట్ ఇంజినీర్లకు, నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మెఘా సంస్థ ప్రతినిధులకు సూచించారు. వచ్చేనెల ఆరో తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. ఎనిమిది నుంచి పది నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. స్కిల్స్ వర్సిటీ నిర్మాణానికి మెఘా సంస్థ రూ.200 కోట్లు, అదానీ సంస్థ రూ.వంద కోట్లు విరాళం అందించిన విషయం తెలిసిందే. వాటితోపాటు వివిధ కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం, విరాళాల ద్వారా సమీకరించిన నిధులన్నీ కార్పస్ ఫండ్ కింద జమ చేస్తోంది. వాటితో వర్సిటీ నిర్వహణకు భవిష్యత్తులో ఆర్థికపరమైన ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నది.



మెప్మా ఆర్‌పీల పెండింగ్ వేతనాలివ్వాలి : ఎస్వీ రమ

సీఐటీయూలో చేరిన ఆర్‌పీలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్‌పీల పెండింగ్ వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మెప్మా రిసోర్స్ పర్సన్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ.రమ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో బడంగ్‌పేట, జల్‌పల్లి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పనిచేస్తున్న మెప్మా ఆర్‌పీలు ఆమె సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఆర్‌పీలు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారనీ, వారికి కనీస భద్రత, గుర్తింపు లేదని చెప్పారు. మున్సిపల్ పట్టణాల్లో మహిళలు ఆర్థికంగా ఎదిగేలా సూచనలు చేస్తూ, ప్రభుత్వం నుంచి లోన్లు ఇప్పిస్తూ కృషి చేస్తున్న ఆర్‌పీల జీవితాలు మాత్రం బాగుపడటం లేదని వాపోయారు. వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చే అరకొర వేతనాలను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడమేంటని ప్రశ్నించారు. వారి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలనీ, జాబ్‌చార్టును విడుదల చేయాలని కోరారు. అట్లాగే, వారికి హెల్త్, గుర్తింపు కార్డులివ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెప్మా రీసోర్స్ పర్సన్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మంజుల, ఎన్.మమత, సరోజ, సరిత, కల్పన, సుగుణ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్‌లో దోపిడీని అరికట్టాలి

తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పత్తి మార్కెట్లలో దోపిడీని అరికట్టి, కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా క్వింటాలుకు రూ.475 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి సాగర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని మార్కెట్లలో పత్తి ధరలను క్వింటాలుకు రూ.6000-7000కు తగ్గించి మధ్య దళారులు విపరీతంగా లాభాలు సంపాదిస్తున్నారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలని గుర్తు చేశారు.

ప్రస్తుతం కనీస మద్దతు ధర రూ.7,521 ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ ధరలను బట్టి అమ్మకాలు జరగాలని తెలిపారు. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర కొనసాగుతుందని పేర్కొన్నారు. అయినా రాష్ట్రంలోని వ్యాపారులు మిలాఖత్ అయ్యి పత్తి ధరను రూ.6000- 7000కు తగ్గించారని తెలిపారు. నాణ్యత ప్రమాణాల పేరుతో రైతులను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 43 లక్షల ఎకరాల్లో పత్తి పంట వేశారని పేర్కొన్నారు. అధిక వర్షాల వల్ల ఐదు లక్షల ఎకరాల్లో పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. రెండుసార్లు వేసిన పంట మరింత దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ఎకరాకు 3-5 క్వింటాళ్ల లోపు మాత్రమే పత్తి దిగుబడి వస్తున్నదని తెలిపారు. ఎకరానికి రూ 70 వేల పెట్టుబడి పెట్టినా..రూ. 40 వేలకు మించి ఆదాయం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరకు బోనస్ కలిపి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీసీఐ కొనుగోలు చేస్తే అంతర్జాతీయ మార్కెట్ ధరలను చూస్తే ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ధరలు తగ్గిస్తే అప్పులపాలై ఆత్మహత్యలు మరింత పెరుగుతాయని గుర్తు చేశారు. ఇప్పటికే ఏటా దేశంలో 12వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, ఇందులో పత్తి, కౌలు రైతులే ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. ఇలాంటి స్థితిలో పత్తి రైతులకు మద్దతు ధర అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రైతాంగాన్ని కదిలించి ఆందోళన, పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఒక్క డీఏ మాత్రమేనా?: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క డీఏను మాత్రమే ప్రకటించడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ పాలనలో మూడు, కాంగ్రెస్ హయాంలో రెండు డీఏలు కలిపి మొత్తం ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఐదింటికిగాను ఒక్క డీఏను మాత్రమే ఇవ్వడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మిగతా డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. డీఏ అనేది జీతం కాదనీ, పెరుగుతున్న ధరలకు అనుగునంగా పెంచుతున్న భత్యం తప్ప మరొకటి కాదని తెలిపారు. డీఏలు విడుదల చేయకపోవడం వల్ల నిజ వేతనం తగ్గిపోతున్నదని పేర్కొన్నారు. తద్వారా కొనుగోలు శక్తి పడిపోతున్నదని వివరించారు. 317 జీవో ప్రకారం భార్యాభర్తలు వేర్వేరు జిల్లాలకు కేటాయించారని తెలిపారు. కొత్త జిల్లాల ప్రకారం స్థానికతను కోల్పోయారని పేర్కొన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల ప్రకారం భార్యాభర్తలు, వ్యాధిగ్రస్తులు, పరస్పర బదిలీలు పెట్టుకున్న వారికి అమలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సొంత జిల్లా కాకుండా ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న వారిని సొంత జిల్లాకు పంపిస్తామనే నిర్ణయం చేయలేదని పేర్కొన్నారు. సొంత జిల్లాలకు బదిలీ కావాల్సిన ఉపాధ్యాయుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం చేయాలని కోరారు. ఖాళీల్లేకుంటే రిటైర్మెంట్ ఖాళీలు ఏర్పడినప్పుడు ప్రస్తుతం ఖాళీలున్న మేరకు సొంత జిల్లాకు వెళ్లే వారిని బదిలీలు చేయాలని సూచించారు. మిగిలిన వారిని రిటైర్మెన్ ఖాళీలు ఏర్పడుతున్న క్రమంలో బదిలీలు అమలు చేయొచ్చని కోరారు.

అనుమతి లేని విదేశీ మద్యం లభ్యం

- పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్టు వెల్లడి
- నార్కోటిక్ డ్రగ్ కేసుగా నమోదు : మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేటీఆర్ బావమరిది మిడ్ నైట్ పార్టీలో అనుమతి లేని విదేశీ మద్యం లభ్యమైందని రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అనంతరం జరిపిన పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్టు వెల్లడి కావడంతో నార్కోటిక్ డ్రగ్స్ కేసుగా నమోదు చేశారని చెప్పారు. చట్టంలో ఉన్న విధంగా ఫంక్షన్లు, కార్యక్రమాలు ఎవరైనా చేసుకోవచ్చనీ, అయితే ఎక్సైజ్ నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. సదరు ఫామ్‌హౌస్‌పై ఫిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారే తప్ప రాజకీయంగా ఎవరిపైనా కేసు పెట్టలేదని స్పష్టం చేశారు. వీఐపీ బావమరిది కావడంతోనే మీడియా అట్రాక్ట్ అయిందని తెలిపారు. తాము స్పందిస్తలేమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పోలీసుల మనోధైర్యం దెబ్బతినేలా మాట్లాడుతున్నారని విమర్శిం చారు. ఎలాంటి వివక్ష లేకుండా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు చేయడం లేదని స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ వైఫల్యాలు బయటపడుతుండటంతో వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో రూ.7 లక్షల కోట్ల అప్పులతో తమకు అధికారం ఇస్తే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తున్నట్టు తెలిపారు. 2022 నుంచి ఒక్క డీఏ ఇవ్వకుండా తాము డీఏ ప్రకటించిన విషయం గుర్తుచేశారు. గురుకులాల అద్దెభవనాలకు కిరాయిలు, ఆస్పత్రులకు బకాయిలతో పాటు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు.

ప్రజావాణిలో యువకుని ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వివరాల్లోకెళ్తే.. తగరం అనిల్ కుమార్ సోమవారం ప్రజావాణికి వచ్చాడు. తన ఇంటి నిర్మాణం విషయంలో కుటుంబ సభ్యుల కలహాల వల్ల అధికారులు నిర్లక్ష్యం వహించి ఆరోపణలు చేస్తున్నారని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన పోలీసులు, విజిలెన్స్ అధికారులు వెంటనే అడ్డుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులకు లంచం ఇచ్చినా పట్టించుకోలేదని బాధితుడు ఆరోపించాడు. ముషీరాబాద్ ఏసీపీ, డీసీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాడు. ప్రస్తుతం అనిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వచ్చే నెల 6 నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే...

(మొదటిపేజీ తరువాయి)

ప్రొఫెసర్లు, పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అనే సంస్థ ప్రతినిధులతో అధికారులు సమావేశాలు నిర్వహించారు. వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా న్యాయపరమైన చిక్కులు రాకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది.

సర్వే సందర్భంగా రాష్ట్రంలో ఏ కులం జనాభా ఎంత? ఎవరెవరికి సంక్షేమ పథకాలు ఎంత మేరకు అందాయి? అవి అందని వారి సంఖ్య ఎంత? తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు వచ్చే నెల నుంచి సర్వే చేపట్టాలని ప్రణాళికా శాఖను ఆదేశించింది. సంబంధిత ప్రణాళికలు కూడా ఖరారయ్యాయి. సర్వే కోసం మొత్తం మూడు వేల మంది సిబ్బందిని వినియోగించనున్నారు. వారికి శిక్షణను కూడా ఇవ్వనున్నారు. దానికి సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. సర్వే నేపథ్యంలో అధికారులు, సిబ్బంది 15 రోజులపాటు క్షేత్రస్థాయిలోనే ఉండాలంటూ ప్రభుత్వం ఆదేశించింది. ప్రజలకు సంబంధించిన అన్ని వివరాలను వారు సేకరించనున్నారు. ఆ రకంగా రాష్ట్రంలోని 1.10 కోట్ల కుటుంబాలపై సర్వే చేపట్టనున్నారు. ఈ క్రమంలో మొత్తం 54 ప్రశ్నలను ఫార్మాట్‌లో చేర్చగా, ఇందులో సగం వ్యక్తులు, కుటుంబాలకు సంబంధించినవి కాగా, మిగతావి వ్యక్తిగత వివరాలకు సంబంధించినవి ఉన్నాయి.

సర్వేలో భాగంగా మొదటి దశలో అధికారులు... కుటుంబ సభ్యుల సంఖ్యను సేకరిస్తారు. ఆ తర్వాత కుటుంబ యజమాని, సభ్యులు, యజమానితో సంబంధం, జెండర్, మతం, కులం/సామాజిక వర్గం, ఉప కులం, కులానికి సంబంధించిన ఇతర పేర్లు, వయస్సు, మాతృభాష, ఆధార్ నంబర్లను సేకరించనున్నారు. రెండో దశలో ఓటర్ ఐడీ కార్డు, వికలాంగులైతే సంబంధిత పూర్తి వివరాలు, వివాహమైందా? కాలేదా? పెండ్లి నాటికి వయస్సు, ఆరేండ్ల వయసులోపు పిల్లలను పాఠశాలలో చేర్చారా? లేదా? ఒకవేళ చేర్చితే వారి చదువు వివరాలు, మధ్యలో బడి మానేస్తే అందుకుగల కారణాలు మొదలగు అంశాలను సేకరిస్తారు. మూడో దశలో కుటుంబ సభ్యులు చేస్తున్న వృత్తి, ఉపాధి, ఉద్యోగం, రోజువారీ వేతనాలు, జీతభత్యాలు తదితర వివరాలను నమోదు చేసుకుంటారు. వీటితోపాటు కుటుంబ సభ్యులకున్న జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు, వార్షికాదాయం, పన్ను చెల్లింపులు, బ్యాంకు ఖాతాలు తదితరాంశాలను సేకరిస్తారు. నాలుగో దశలో రిజర్వేషన్లకు సంబంధించిన విషయాలు, ఐదో దశలో భూమి, ధరణి పాస్‌బుక్కులు, భూమిపై తీసుకున్న రుణాల వివరాలను నమోదు చేసుకుంటారు. ఆరో దశలో ఒక్కో కుటుంబానికున్న పశుసంపద, గొర్రెలు, మేకలు, కోళ్లు, బాతులు, ఇతర పెంపుడు జంతువులు, పక్షుల గురించి నమోదు చేసుకుంటారు. ఇక చివరిదైన ఏడో దశలో కుటుంబ సభ్యుల స్థిరచరాస్తులు, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, నివాస గృహాలు, మరుగుదొడ్లు, ఇంటికి విద్యుత్ సదుపాయం లాంటి అంశాలపై వివరాలను సేకరిస్తారు.

ప్రతీ 150 కుటుంబాలకు ఒక అధికారి...

ప్రస్తుతం రాష్ట్ర జనాభా 3.80 కోట్లకు పైగా ఉంది. మొత్తం కుటుంబాల సంఖ్య 1.10 కోట్లు దాటిందనేది అధికారిక వర్గాల అంచనా. దీనికి తగ్గట్టుగానే సిబ్బంది నియామకానికి ప్రణాళికా శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. ఆ ప్రకారంగా ప్రతీ 150 కుటుంబాలకు ఓ సర్వే గణకుడిని నియమిస్తారు. ఈ లెక్కన సర్వే కోసం మొత్తం 75 వేల మంది అవసరమవుతారు. పర్యవేక్షకులుగా మరో 15 వేల మంది అవసరం. వీళ్లందరినీ నియమించేందుకు అన్ని శాఖల నుంచి సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. అయితే ఉపాధ్యాయులను ఇలాంటి సర్వేలకు పంపించొద్దంటూ కోర్టులు గతంలో తీర్పులు వెలువరించాయి. ఈ నేపథ్యంలో టీచర్లు కాకుండా 15 వేల మంది ఇతర ఉద్యోగులను ఈ సర్వే కోసం నియమించనున్నారు. జిల్లాల్లో కుటుంబాల సంఖ్య ఆధారంగా అన్ని శాఖల నుంచి కనీసం 2,500 నుంచి 3 వేల మంది ఉద్యోగులను ఈ సర్వే కోసం వినియోగించనున్నారు. వీళ్లందరూ 15 రోజులపాటు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారు. ఒకసారి సర్వే పూర్తయ్యాక వివరాలు పక్కాగా సేకరించారా? లేదా? అనే దానిపై తనిఖీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు. మరోవైపు ఈ నెలాఖరులోగా సర్వేను ప్రారంభించేందుకు సర్కారు యోచిస్తోంది. ఆ నివేదికను మొత్తం 60 రోజుల్లోగా అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

కుల గణనపై నేడు కలెక్టర్లతో కాన్ఫరెన్స్

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలు వేస్తే బాగుంటుందనే అంశంపై వారిని అడిగి తెలుసుకున్నారు. మరికొద్ది రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 మంది సామాజికవేత్తలు, మేధావులు, అభ్యుదయవాదులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించటం ద్వారా కుల గణనపై వారి నుంచి సలహాలను స్వీకరిస్తామని తెలిపారు. ఆ భేటీకి కుల, యువజన సంఘాలను కూడా ఆహ్వానిస్తామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్లను కూడా ఈ ప్రక్రియలో భాగస్వాములను చేసి, వారి అభిప్రాయాను కూడా సేకరిస్తామని వివరించారు. సర్వేకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నాపత్రం బాగుందంటూ సామాజికవేత్త యోగేంద్ర యాదవ్ సైతం ప్రశంసించారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కుల గణన చేపడతామంటూ కామారెడ్డిలో ఎన్నికలకు ముందు నిర్వహించిన బీసీ డిక్లరేషన్ బహిరంగ సభలో ప్రకటించామని గుర్తు చేశారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పొందుపరిచామని చెప్పారు. ఆ ప్రకారంగా ఇప్పుడు కుల గణనను చేపట్టబోతున్నామని వివరించారు. సర్వే సందర్భంగా న్యాయ పరమైన చిక్కులు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ మురళి మనోహర్ సూచించారు. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 15 ఇండ్లను సర్వే చేయడం కష్టమవుతుందనీ, అందువల్ల ఆ సంఖ్యను పదికి కుదించాలని విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి సూచించారు. సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ సింహాద్రి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మూడు డీఏలు ప్రకటించాలి

- క్యాబినెట్ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ, ఉద్యోగుల్లో అసంతృప్తి
- 317 జీవో బాధితులందరికీ న్యాయం చేయాలి
- పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి : యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐదు వాయిదాల కరువు భత్యం (డీఏ) పెండింగ్‌లో ఉంటే ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతోపాటు 317 జీవో సమస్యలపై దాటవేత వైఖరి పట్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్రంగా నిరసిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ తెలిపింది. మూడు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం సోమయ్య, యు పోచయ్య, కొమ్ము రమేష్, జాడి రాజన్న, జాదవ్ వెంకట్రావు, బి కొండయ్య, కె బిక్షపతి, ఎ గంగాధర్, ఎస్ హరికిషన్, శాగ కైలాసం, ఎం రామారావు, కుర్సం రామారావు, చావ రవి, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, డి సైదులు, ఎం సైదులు, మేడి చరణ్ దాస్, డి రాజనర్సుబాబు, ఎస్ మహేశ్, వై విజయకుమార్, శ్రీను నాయక్, సిహెచ్ రమేశ్, నజీరుద్దీన్ తదితరులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డీఏను విడుదల చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామనీ, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామనీ, 317 జీవో బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా ఓపిక పట్టామని పేర్కొన్నారు. సగం మందికైనా నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తున్నందుకు సంతోషించామని తెలిపారు. 317 జీవో సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినందున సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరిస్తారని ఆశించిన వారికి కమిటీ సిఫారసులు తీవ్ర నిరాశను కలిగించాయని పేర్కొన్నారు. భార్యాభర్తలు, ఆరోగ్య కారణాలతో బదిలీలకు జీవోలోనే అవకాశం ఉన్నదనీ, స్థానికత కోల్పోయిన వారి గురించి నిర్ణయం చేయకపోతే కమిటీ వల్ల ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు గురించి ఊసే లేదని తెలిపారు. రెండేండ్లుగా వేలాది బిల్లులు విడుదల కావడం లేదని పేర్కొన్నారు. వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆర్నెళ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం (డీఏ) ప్రకటించబడుతుందని తెలిపారు. గత కొన్నేండ్లుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదని విమర్శించారు. ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వం మూడు వాయిదాల డీఏ బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చాక మరో రెండు వాయిదా డీఏలు వచ్చి చేరాయని వివరించారు. కనీసం రెండు వాయిదాల డీఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూశారని తెలిపారు. కేవలం ఒక్క వాయిదా డీఏ మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డీఏలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా?అని ప్రశ్నించారు. డీఏతోపాటు 317 జీవో సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున్ణ సమీక్షించుకోవాలనీ, ఇతర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి సమస్యలన్నింటినీ కాలయాపన లేకుండా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

బొలీవియా మాజీ అధ్యక్షుడు మొరేల్స్‌పై హత్యాయత్నం



లాపాజ్ : తనపై హత్యాయత్నం జరిగిందని బొలీవియా మాజీ అధ్యక్షుడు ఎవో మొరేల్స్ వెల్లడించారు. తన కారుపై గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం కాల్పులు జరిపారని తెలిపారు. ఈ దాడిలో ఆయన గాయపడలేదు. ఈ పరిస్థితికి అధ్యక్షుడు లూయిస్ అరెస్ ప్రభుత్వమే కారణమని మొరేల్స్ విమర్శించారు. రాజకీయాల నుండి తనను పక్కకు తప్పించాలన్నది ప్రభుత్వ కుట్రగా వుందని, అందుకే వారు ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శిం చారు. మాజీ అధ్యక్షుడిపై హత్యా యత్నాలకు వెనుకాడబోని ఫాసిస్ట్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం మనమున్నామనడానికి స్పష్టమైన ఆధా రాలున్నాయని మొరేల్స్‌కి చెందిన ఎంఎఎస్ చీలిక గ్రూపు ఒక ప్రకటనలో వ్యాఖ్యానించింది. నల్ల దుస్తులు ధరించి, భారీగా ఆయుధాలు కలిగిన వ్యక్తులు రెండు వాహనాల్లో వచ్చి మొరేల్స్ కాన్వాయ్‌పై పొంచి వుండి దాడి జరి పారని ఆ ప్రకటన పేర్కొంది. మొరేల్స్ తలకు కొద్ది సెంటిమీటర్ల దూరం నుండి బుల్లెట్లు వెళ్లాయని, త్రుటిలో ప్రాణాపాయం తప్పిందని తెలిపింది. ఇందుకు సంబంధించి వీడియో విడుదల చేసింది. ఈ సంఘటన జరిగినప్పుడు గగనతలంలో హెలి కాప్టర్ల రొద కూడా వీడియోలో వినిపిస్తోంది. ఈ దాడిని అధ్యక్షుడు అరెస్ ఖండించారు. తక్షణమే దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తు ను చంపడం వల్ల సమస్యలు పరిష్కారం కావని ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. పాలక పార్టీ మూవ్‌మెంట్ టూవర్డ్స్ సోషలిజం (ఎంఎఎస్) ఉన్నత స్థాయి వర్గాల్లో విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వచ్చే ఏడాది జరిగే ఎన్ని కల్లో పార్టీకి ఎవరు నేతృత్వం వహించాలనే విషయంలో మొరేల్స్, అరెస్‌ల మధ్య ఘర్షణ జరుగుతోంది. మొరేల్స్ ప్రభుత్వ హయాంలో అరెస్ ఆర్థిక మంత్రిగా చేశారు.

కేసీఆర్ కుటుంబ సభ్యుల ఆస్తులపై విచారణ జరపాలి : షబ్బీర్ అలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హవాయి చెప్పులు వేసుకున్న మాజీ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు 50 మంది ఆస్తులపై విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్, ఆయన బావమరిది నార్కోటెస్ట్ చేయించుకుంటే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ అనగానే కేటీఆర్ ఎందుకు ఉలికిపడుతున్నారని ప్రశ్నించారు. రాజ్ పాకాల ప్రతివారం ఫామ్‌హౌజ్‌లోనే రేవ్ పార్టీ నిర్వహిస్తారని ఆరోపించారు. పక్కా సమాచారంతోనే పోలీసులు దాడి చేశారనీ, త్వరలో వాస్తవాలు ప్రజల ముందు పెడతామని తెలిపారు.

పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలి

- కౌలు రైతులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి



నవతెలంగాణ-చిట్యాల

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతులు నిల్వ చేసిన పత్తిని సోమవారం మల్లు లక్ష్మి, నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక.. దళారులు, వ్యాపారులు కుమ్మక్కై రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటలో తేమ శాతం ఎక్కువగా ఉన్నదని, నల్ల మచ్చలు ఉన్నాయనే సాకులతో సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కొనకపోవడం వల్ల దళారీలను ప్రోత్సహించినట్టుగా ఉందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో కూడా క్వింటాకు రూ.7521 ధర కల్పిస్తున్నారని, అలా కాకుండా కనీసం క్వింటాకు రూ.10వేలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో కాటన్ కంపెనీల యాజమాన్యం, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించి, సకాలంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేస్తలేరని రైతులు వాపోతున్నారని, కలెక్టర్ స్పందించి రైతులకు సహకరించాలని కోరారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. పత్తి సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా రాక కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మాజీ జెడ్పీటీసీ పామ నుగుళ్ళ అచ్చాలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, నాయకులు అరూరి శ్రీను, మండల అధ్యక్షులు లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

మరో డీఎస్సీ వేసేదెలా?

ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వం | **సర్కారు బడుల్లో ఏటా తగ్గుతున్న విద్యార్థులు**

- ఇప్పటికే అదనంగా ఉపాధ్యాయులు
- విద్యాశాఖ అధికారుల్లో అంతర్మథనం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'మరో డీఎస్సీ వేసేదెలా?, ఉపాధ్యాయ పోస్టుల్లేకుండా కొత్త నోటిఫికేషన్ ఎలా జారీ చేయాలి' అని విద్యాశాఖ అధికారులు సమాలోచన చేస్తున్నారు. వచ్చే నెలలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ రాతపరీక్షలను నిర్వహిస్తుంది. ఆ తర్వాత ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ) నోటిఫికేషన్‌ను ఫిబ్రవరిలో జారీ చేస్తామని జాబ్‌క్యాలెండర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఐదు వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ వేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 29న విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈనెల తొమ్మిదిన ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా 10,006 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు నియామకపత్రాలను అందుకున్నారు. ఈనెల 10,11 తేదీల్లో డీఈవో కార్యాలయాల్లో వారు రిపోర్టు చేశారు. 16న కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు కేటాయిస్తూ డీఈవోలు ఉత్తర్వులిచ్చారు. కొత్త టీచర్లు విధుల్లో చేరి పాఠాలను బోధిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పది వేల మంది ఉపాధ్యాయులు అదనంగా ఉన్నారని విద్యాశాఖ అధికారులు లెక్క తీశారు. ఇంకోవైపు డీఎస్సీ-2008 ఉపాధ్యాయులకు సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ)గా కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే సుమారు 1,500 మందికి ఉద్యోగాలను కల్పించనుంది. ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతున్నది. విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) ప్రకారం విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తిని పరిశీలిస్తే టీచర్ల సంఖ్య ఎక్కువున్నది. ఒకవేళ రిటైర్మెంట్ అయ్యే ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతాయి. అయితే అవి తక్కువ పోస్టులుంటాయి. ఈ నేపథ్యంలో మరో డీఎస్సీ ఎలా వేస్తారన్న ప్రశ్న అందరిలోనూ తలెత్తు తున్నది. పట్టణీకరణ పెరుగు తున్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వస్తు న్నారు. దీంతో పట్టణాల్లో కొత్త ప్రభుత్వ పాఠశాలలు నెలకొల్పాల్సిన అవసరముందని విద్యావేత్తలు సూచిస్తున్నారు. ఇంకోవైపు విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి రాష్ట్రంలో తక్కువగానే ఉన్నప్పటికీ తరగతి గదికొక టీచర్ ఉండాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఆలోచిస్తే ఉపాధ్యాయ పోస్టులను సృష్టించి మరో డీఎస్సీ ద్వారా భర్తీ చేయడానికి అవకాశముంటుందన్న అభిప్రాయం వినిపిస్తున్నది.

ప్రయివేటు బడులకు విద్యార్థులు

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో 30,723 సర్కారు బడుల్లో 33,94,300 (49.08 శాతం) మంది విద్యార్థులు చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో 29,536 ప్రభుత్వ పాఠశాలల్లో 28,06,173 (47.57 శాతం) మంది విద్యనభ్యసించారు. అంటే 2021-22 విద్యాసంవత్సరం కంటే 2022-23 విద్యాసంవత్సరంలో 5,88,127 మంది విద్యార్థులు తగ్గారు. 2023-24 విద్యా సంవత్సరంలో 29,509 సర్కారు బడుల్లో 25,68,551 (42.51 శాతం) మంది చదివారు. 2022-23 విద్యాసంవత్సరం కంటే 2023-24 విద్యాసంవత్సరంలో 2,37,622 విద్యార్థులు తగ్గారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో 29,541 ప్రభుత్వ పాఠశాలల్లో 23,91,813 (40.76 శాతం) మంది విద్యార్థులు చదువుతున్నారు. గత విద్యాసంవత్సరం కంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 1,76,738 మంది విద్యార్థులు తగ్గారు. 2021-22 విద్యాసంవత్సరంలో చదివిన విద్యార్థులను ప్రస్తుత విద్యా సంవత్సరానికి పోల్చితే 10,02,487 (8.32 శాతం) మంది తగ్గుముఖం పట్టారు.

వారంతా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చేరుతున్నారు. 2021-22 విద్యాసంవత్సరంలో 12,360 ప్రయివేటు బడుల్లో 35,20,941 (50.92 శాతం) మంది విద్యార్థులు చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో 11,120 ప్రయివేటు స్కూళ్లలో 30,92,513 (52.43 శాతం) మంది విద్యనభ్యసించారు. కరోనా నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గింది. 2023-24 విద్యాసంవ త్సరంలో 11,466 ప్రయివేటు స్కూళ్లలో 34,73,509 (57.49 శాతం) మంది విద్యా ర్థులు చదివారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో 11,890 ప్రయివేటు పాఠశాలల్లో 34,75,781 (59.24 శాతం) మంది చదువుతున్నారు. 2021-22తో ప్రస్తుత విద్యాసంవత్సరాన్ని పోల్చితే ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 50.92 శాతం నుంచి 59.24 శాతానికి పెరిగింది.

విద్యార్థుల నమోదు వివరాలు

విద్యాసంవత్సరం	పభుత్వ స్కూళ్లు	పభుత్వ విద్యార్థుల సంఖ్య	ప్రయివేటు స్కూళ్లు	ప్రయివేటు విద్యార్థుల సంఖ్య
2021-22	30,723	33,94,300 (49.09 శాతం)	12,360	35,20,941 (50.92 శాతం)
2022-23	29,536	28,06,173 (47.57 శాతం)	11,120	30,92,513 (52.43 శాతం)
2023-24	29,509	25,68,551 (42.51 శాతం)	11,466	34,73,509 (57.49 శాతం)
2024-25	29,541	23,91,813 (40.76 శాతం)	11,890	34,75,781 (59.24 శాతం)

రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారు

మోడీ ప్రభుత్వంపై ప్రియాంక మండిపాటు



వాయనాడ్ : కేరళలోని వాయనాడ్‌లో రెండో విడత ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ అభ్యర్థి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోమవారం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్డీఏ పాలనలో రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని ఆరోపించారు. మీనాన్‌గడీలో జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ మణిపూర్ హింసను ప్రస్తావించారు. దేశంలోని మైనారిటీలపై ఓ పథకం ప్రకారం దాడులు జరుగుతున్నాయని చెప్పారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనారిటీలలో భయాన్ని, ఆగ్రహాన్ని, ఆవేదనను వ్యాపింపజేస్తున్న విషయం మీకు తెలుసు. మైనారిటీలపై జరిగిన దాడులను మీరు చూశారు. మణిపూర్‌లో జరిగిన హింసను చూశారు. ఓ పథకం ప్రకారం విద్వేషాన్ని వ్యాప్తి చేశారు. మైనారిటీలలో భయాన్ని రేకెత్తించారు' అని ప్రియాంక అన్నారు. సామాన్య ప్రజలకు బదులుగా నరేంద్ర మోడీ స్నేహితుల కోసం ప్రభుత్వం అనేక విధానాలు రూపొందించిందని ధ్వజమెత్తారు. రాత్రింబవళ్లూ కష్టించి పనిచేసే రైతులపై ఈ ప్రభుత్వానికి కనికరం లేదని, గిరిజనుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని అంటూ వారి భూములను సంపన్నులు ఆక్రమిస్తున్నారని చెప్పారు. వాయనాడ్ స్థానానికి రాజీనామా చేసినప్పుడు తన సోదరుడు రాహుల్ గాంధీ ఎంత ఆవేదన చెందాడో తనకు తెలుసునని అన్నారు. 'ఇవాళ మేము పెద్ద పోరాటం చేస్తున్నాము. దానికి రాహుల్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ దేశం ఏ విలువలపై నిర్మితమైనదో వాటి కోసం మేమంతా పోరాడుతున్నాము. రాజ్యాంగ విలువల కోసం పోరాడుతున్నాము. మన ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నాము. సమానత్వం కోసం పోరాడుతున్నాము. మీలో ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో ఓ సైనికుడే' అని ప్రియాంక చెప్పారు. కాగా నియోజకవర్గంలో జరిగిన మరో రెండు సభలలో కూడా ఆమె ప్రసంగించారు. వాయనాడ్‌లో ఎల్డీఎఫ్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సత్యన్ మొకెరీతో ప్రియాంక తలపడు తున్నారు. అక్కడ బీజేపీ అభ్యర్థిగా నవ్య హరిదాస్ పోటీ చేస్తున్నారు.

సెట్విన్ అభివృద్ధికి అండగా ప్రభుత్వం

ఇతర ప్రాంతాలకు మినీ బస్సుల విస్తరణ : రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ - ధూల్‌పేట్

నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ పురానాహవేలీలో ఉన్న సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ చైర్మెన్ కార్యాలయాన్ని చైర్మెన్ ఎన్.గిరిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి పురోగతి ఇతర అంశాలను మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్‌రావు, చైర్మెన్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్‌పోర్ట్, ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్పక ఉంటుందన్నారు. జంట నగరాల్లోని నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి సెట్విన్ సంస్థను స్థాపించినట్టు గుర్తు చేశారు. గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమన్నారు. సెట్విన్ మినీ బస్సు సర్వీసులను జంట నగరాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తమ శాఖాపరంగా సహకారం ఉంటుందన్నారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించడంతోపాటు మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు సహకరిస్తామని చెప్పారు. సెట్విన్ చైర్మెన్ ఎన్.గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. సెట్విన్ సేవలను అన్ని జిల్లాలకు విస్తరింపజేసే సందర్భంలో త్వరలోనే జహీరాబాద్, జడ్చర్ల, హుస్నాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో 50 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రతి ఏటా కనీసం 25 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ అందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై సమీక్ష

మూడు నెల్లకోసారి లైజన్ ఆఫీసర్లతో నిర్వహించాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య
- 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం : సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు నెల్లకోసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలనీ, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన కమిషన్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మెన్, ఎమ్‌డి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీ, రక్షణ కమిటీల్లోనూ ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలనీ, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరపున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. కమిషన్ దృష్టికొచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. బలరామ్ మాట్లాడుతూ కమిషన్ చైర్మెన్ సూచించిన విధంగా మూడు నెల్లకోసారి సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ సమస్యను నిబంధనలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ కార్యాలయాన్ని కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో ఏర్పాటు చేశామనీ, వచ్చే నెల 12న దాన్ని ప్రారంభించనున్నట్టు తెలిపారు. సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్‌తో పాటు సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

- ఎకో పార్క్ శంకుస్థాపనలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-రామగిరి

సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లాలో సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు రూ.3 కోట్ల 56 లక్షలతో నిర్మించనున్న ఎకో పార్క్‌కు సోమవారం మంత్రి భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కూడా సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంస్థకు వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికులను కూడా భాగస్వాములను చేశామన్నారు. గోదావరిఖని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎకోపార్క్ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్‌రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మెన్ బి.జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ, రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్ఓటు జీఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

కీలక ఆధారాలు దొరికినట్టేనా ?

- కమిషన్‌కు కాళేశ్వరం ఫైళ్లు
- జస్టిస్ ఘోష్‌కు మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లు అందజేత



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు దొరికనట్టేనసే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జలసౌధలో ఈ తరహా చర్చోపచర్చలు కొనసాగు తున్నాయి. సోమవారం రామగుండం మాజీ ఈఎన్సీ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. ఇందులో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని విషయాలు ఉన్నట్టు తెలిసింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) అంశాలు కూడా కమిషన్‌కు అందుబాటులోకి వచ్చినట్టు సమాచారం. రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ మూడోసారి క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన అంశాలు కమిషన్ దృష్టికి తీసుకురావడంతోపాటు ఫైళ్లను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్ ఘోష్ డీపీఆర్‌ను ఎవరు ఆమోదించారని నల్లా వెంకటేశ్వర్లును ప్రశ్నించగా అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని చెప్పారు. అలాగే కాళేశ్వరం డిజైన్లనూ ఫైనల్ చేయాలని కేసీఆర్ చెప్పినట్టు వెంకటేశ్వర్లు తెలిపారు. పలు సమావేశాలు, మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్‌కు అందించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా ? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్టు సమాచారం. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశాలు ఇచ్చారని వెంకటేశ్వర్లు బదులిచ్చారు. ఈనేపథ్యంలో కమిషన్‌కు చేతికి కీలక ఆధారాలు చిక్కినట్టేనని జలసౌధలో అధికారుల మధ్య చర్చలు సాగుతున్నాయి. నల్లా వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫైళ్ల నేపథ్యంలో ఉన్నతాధికారులు, కాళేశ్వరం బాధ్యతలు చూసిన సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏఈలు ఒకింత భయపడుతున్నట్టు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యానికి రకరకాల కారణాలు ఉన్నాయనీ, అందులో బ్లాకులు కుంగడానికి, సీపేజీలు రావడానికి పిల్లర్ల కింద ఇసుక కదిలిపోవడమే కారణమని జస్టిస్ ఘోష్ కమిషన్‌కు అధికారులు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు ఉన్నతా ధికారులు, మాజీ ఈఎన్సీ మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, ఈఎన్సీ నాగేంద్ర రావు కమిషన్‌తోపాటు పలువురు అధికారులు, సిబ్బంది స్టేట్‌మెంట్లు ఇచ్చిన విషయం విదితమే. అధికారుల స్థాయిలో క్రాస్ ఎగ్జామినేషన్ కూడా జరుగుతున్న నేపథ్యంలో తదుపరి విచారణకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను పిలిచే అవకాశం ఉంది. అధికారుల వాంగ్మూలాలు అన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావు వైపు వేలెత్తి చూపిస్తున్నాయి. ప్రాజెక్టు వైఫల్యానికి కారకులను తేల్చే క్రమంలో ఎవరినైనా పిలుస్తామనీ, విచారణకు రాకపోతే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని గతంలో కమిషన్ చైర్మెన్ జస్టిస్ ఘోష్ అంతర్గత సమావేశాలో చెప్పినట్టు తెలిసింది. ఇప్పటికే విచారణకు ఎన్డీఎస్ఏ, పోలీస్ విజిలెన్స్ నివేదికల ఆధారంగా కమిషన్ విచారణ చేస్తామని చైర్మెన్ గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే.

చంద్వాడ్, ధూలే నియోజకవర్గాల్లో సీతక్క ప్రచారం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా నాసిక్ జిల్లాలోని చంద్వాడ్ నియోజకవర్గంలో తెలంగాణ మంత్రి, ఉత్తర మహారాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పర్యటించారు. చంద్వాడ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శిరీష్ కొత్వాల్‌తో కలిసి ద్రాక్ష, ఉల్లి రైతులతో ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల ఉల్లి, ద్రాక్ష పంటలను నష్టపోయినా మహారాష్ట్ర ప్రభుత్వం తమను ఆదుకోలేదనీ, గిట్టుబాటు ధర దక్కడం లేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..రైతు వ్యతిరేక బీజేపీ-షిండే ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించలేని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ అభ్యర్థి శిరీష్ కొత్వాల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూలే పట్టణంలో ఎంవీఏ కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ రోడ్డు షోను సీతక్క నిర్వహించారు. ధూలే వీధులు జనసంద్రం అయ్యాయి.

హరీశ్ రావు క్షమాపణ చెప్పు

- లేకపోతే అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వం : మెట్టు సాయికుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిని అవమానించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు క్షమాపణ చెప్పాలని ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. లేకపోతే అసెంబ్లీ అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరించారు. ప్రజల కోసం బయటికి రాని కేసీఆర్ కుటుంబ పరువు పోతుందని డీజీపీ కాల్ చేశారని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి అంటే విశ్వసనీయతకు మారుపేరని కొనియాడారు. పోలీసులు వెంటనే హరీశ్ రావును అరెస్టు చేయాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



నవతెలంగాణ-ధూల్‌పేట్

జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ.వెంకన్న పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణగుట్ట సర్కి ఫూల్‌బాగ్ లోని జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణ గుట్ట సర్కిల్ సంబంధించిన సమస్యపై ఒక్క ఫిర్యాదు అందింది. వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు సర్కిల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూబీడీ డీప్యూటీ డైరెక్టర్ అమీనా బీ, జోనల్ ఏఎంసీ రాజారావు, ఎలక్ట్రికల్ ఈఈ రామారావు, సీనియర్ అసిస్టెంట్ హమీద్, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు 12 మందికి నాలుగు లక్షల 24 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చ కుర్తి ప్రభాకర్, రామచందర్, రాజేష్, వల్లాల రవి యాదవ్, పోతుల శ్రీకాంత్, శ్రీధర్ చారి, సాయి చాణిక్య రెడ్డి, సాయి యాదవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'రిటైల్ కార్యకలాపాలను విస్తరించిన మిఆ బై తనిష్క్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశంలో అత్యంత ఆధునాతన, విలువైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్‌లలో ఒకటైన మిఆ బై తనిష్క్ పండుగ సీజన్ కు ముందు నగరంలో అతిపెద్ద బ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించిందని సౌత్-3 రీజనల్ బిజినెస్ మేనేజర్ వాసుదేవరావు సోమారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినూత్న పనితనం, ట్రెండ్ సెట్టింగ్ డిజైన్‌లకు ప్రసిద్ధి చెందిన మిఆ సాంస్కృతిక చైతన్యం గొప్ప పండుగలను వైభవంగా జరుపుకునే రాష్ట్రంలో తన రిటైల్ కార్యాకలాపాలను విస్తరిస్తోందని, ఈ కొత్త స్టోర్‌తో మిఆ బై తనిష్క్ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 11 స్టోర్ లను కలిగి ఉందని, హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను మరింత పటిష్ఠం చేసుకోవడం కోసం ఈ ప్రత్యేకమైన వారసత్వం, బ్రాండ్ ఆఫరింగ్స్ కు అందాన్ని జోడిస్తుందన్నారు. పండుగకు మరింత సంతోషాన్ని జోడించడంలో భాగంగా కొత్తగా ప్రారంభించబడిన స్టోర్ లో ఈనెల 31 వరకు 20 శాతం తగ్గింపుతో సెలబ్రేటరీ ఆఫర్ ను అందిస్తుందన్నారు.

'ప్రముఖ సైకాలజిస్ట్ గొగ్గి శ్రీకాంత్ మృతి సైకాలజీ రంగానికి తీరని లోటు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, జీపీఎ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైకియోథెరపీ క్లినిక్ అధిపతి డాక్టర్ గొగ్గి శ్రీకాంత్ ఆచార్య అకాల మృతి సైకాలజీ రంగానికి తీరని లోటని తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ అన్నారు. నగరంలో ప్రముఖ సైకాలజిస్ట్‌గా పేరుగాంచిన డాక్టర్ గొగ్గి శ్రీకాంత్ ఆచార్య పలు కళాశాలల్లో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై ఎన్నో తరగతుల నిర్వహించి అవగాహన కల్పించారని, ఎందరో విద్యార్థులకు ఆయన మార్గదర్శనం చేశారని గుర్తు చేశారు. అందరి సైకాలజిస్టులతో కలుపుగోలుగా మేదిలే తన చిరకాల మిత్రుడు శ్రీకాంత్ ఆచార్య గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు మోతుకూరి రాం చందర్, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సుధాకర్, డా.శ్రీపూజ, డా.నండూరి అర్చన శ్రీకాంత్ ఆచార్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ తన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

'ఫాగింగ్'ను సక్రమంగా అమలు చేయండి

- సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీది చంద్రమోహన్ గౌడ్

నవతెలంగాణ-ధూల్‌పేట్

దోమల నివారణ అధికారులు 'ఫాగింగ్'ను సక్రమంగా అమలు చేయాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డమీది చంద్రమోహన్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌలిపుర డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల్లో దోమలు విజృంభించి స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఈ విషయమై సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేసిన ఏలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని ఆరోపించారు. దోమల నివారణకు జీహెచ్‌ఎంసీ మలేరియా విభాగం ఆధ్వర్యంలో పని చేస్తున్న 'ఫాగింగ్' ప్రక్రియ సక్రమంగా జరుగకపోవడం కారణంగా దోమలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. దీంతో ఇక్కడి ప్రజలకు చాలా బాధాకరంగా మారిపోయిందని విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫాగింగ్‌లో ఉపయోగించే ముడి చమురు డీజిల్, పెట్రోల్ నల్లబాజార్‌లో అమ్మి ఉట్టి కిరోసిన్ పోసి ఫాగింగ్ చేస్తున్నారని వాపోయారు. ఇట్టి విషయంపై విచారణ జరిపించి తగిన చర్యలు చేపట్టి, డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలలో కల్తీ లేని డీజిల్, పెట్రోల్ కలిపిన మిశ్రమాన్ని తరుచూ ఫాగింగ్ ప్రక్రియ సక్రమంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.



మంగళ్‌హాట్ రహీంపుర ప్లే గ్రౌండ్‌లో జై లోధేశ్వర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ లోధ్
నవతెలంగాణ-ధూల్‌పేట్

బీజేపీతో ప్రమాదంలో ప్రజాస్వామ్యం..

- సీపీఐ(ఎం) ప్రతినిధులు

నవతెలంగాణ-ధూల్‌పేట్

దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. అబ్బాస్, కార్యదర్శివర్గ సభ్యులు జి.విఠల్, ఎం. మీనాలు అన్నారు. చాంద్రాయణగుట్ట జోన్ సీపీఐ(ఎం) 4వ మహాసభలు పార్టీ జంగంమేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం.లక్ష్మమ్మ, స్థానిక జిల్లా నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ ప్రారంభ మహా సభలో పార్టీ 3ఏండ్ల జోన్ రిపోర్ట్‌ను నాయకులు కోటయ్య ప్రవేశపెట్టగా దానిపై పార్టీ సభ్యులు చర్చించి అభిప్రాయంతో ఆమోదించారు. ఈ మహా సభలో వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదన్నారు. ప్రజలను మతం అనే మత్తులో పెట్టి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు. రామ్ మందిర్ పేరుతో, దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని అనే ఉదేశ్యంతో మనుధర్మాన్ని అమలు చేయాలనే దురుద్దేశంతో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వారిని సమస్యల వలయంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలు అదుపు చేసే విషయంలో బీజేపీ విఫలమవుతున్నారని ముచ్చట



గా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా బడా కార్పొరేట్, భూస్వామ్య, పెట్టుబడిదారీ సంస్థలకు ఊడిగం చేస్తూ వారి లాభాల కోసం ఆరాటపడుతోందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చి వాటిపై దృష్టి పెట్టకుండా టీఎస్‌ని, టీజీగా మార్చడం, తెలంగాణ లోగోని మార్చడం ద్వారా సామాన్య ప్రజలకు ఎలాంటి ఉపయోగంలేదన్నారు. చేసిన వాగ్దానాలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటానికి సంసిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



నూతన కమిటీ

సీపీఐ(ఎం) చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ కార్యదర్శిగా ఎస్.కిషన్, జోన్ కమి టీ సభ్యులుగా ఎం. లక్ష్మమ్మ, కోటయ్య, ఎ. కృష్ణ, వి. రాంకుమార్, ఆర్.శ్రీను, స్వామి, జ్యోతి, మీరాజ్, అఫ్జల్ బేగం, వెంకట్రాం, అంజజేయులు 12 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సౌహార్ద సందేశం సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రావణ్ కుమార్ సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కృష్ణ మోహన్, ఫర్జానా, లక్ష్మీ, హసలి, సుధాకర్, సోమన్న, చిన్న, మురారి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో/సుల్తాన్‌బజార్

అబిడ్స్ చేరువలోని బొగ్గులకుంటలో అగ్ని ప్రమాదానికి గురైన క్రాకర్స్ దుకాణ ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్, ఐజీ ఏవీ రంగనాథ్ సోమవారం పరిశీలించారు. ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో క్రాకర్స్ దుకాణాంతో పాటు పక్కనే వున్న టిఫిన్ సెంటర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇందులో భాంగా క్రాకర్స్ దుకాణంతోపాటు సమీపం ప్రంతంలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణం లోపలి భాగం ఏ మేర దెబ్బతిన్నది, అనేది నేరుగా షట్టర్‌లోకి వెళ్లి పరిశీలించారు. టపాసుల దుకాణ దారులు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లోనే క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన దుకాణానికి అనుమతులు లేవని, ఆ దగ్గరలోని బహిరంగ ప్రదేశంలో దీపావళి సందర్భంగా తాత్కాలిక క్రాకర్స్ దుకాణం ఏర్పాటు చేయడానికి అనుమతులు పొందారని, అయితే షట్టర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తున్నట్టు స్థానిక అధికారులు హైడ్రా కమిషనర్‌కు వివరించారు.

ప్రస్తుత రాజకీయాల ప్రక్షాళనే కామ్రేడ్ ఓంకార్‌కు నివాళి

- బీఎల్‌ఎఫ్ చైర్మెన్ నల్ల సూర్య ప్రకాష్

నవతెలంగాణ-ముషీరాబాద్

కుల, మత ప్రాంతీయ తత్వాలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రస్తుత రాజకీయాలను ప్రక్షాళన చేయడమే కామ్రేడ్ ఓంకార్ కి నివాళి అని బీఎల్‌ఎఫ్ చైర్మెన్ నల్ల సూర్య ప్రకాష్ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16 వర్ధంతి సందర్భంగా 'ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై అక్టోబర్ 17 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బాగ్ లింగంపల్లిలోని ఓంకార్ భవన్ బి.ఎన్ హాల్‌లో యంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదంశెట్టి రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నల్ల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ దీర్ఘకాలం దేశాన్ని పాలించిన దోపిడివర్గ, మతోన్మాద, అవినీతి ఆకాశవాద పార్టీలు రాజకీయాలను దిగజారయని ఆరోపించారు. ప్రజల ఓట్లతో గెలిచి చట్ట సభలను శాసించిన పార్టీలు ప్రజలకు అనుకూలమైన పాలన చేయకుండా దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరచకుండా రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయాలు అంటే ప్రజలు అసహ్యించుకునే పరిస్థితికి దిగజార్చరన్నారు. రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ ఓంకార్ అని గుర్తు చేశారు. వర్గ నిర్మూలన కోసం కమ్యూనిస్టులు లేకం కావాలని బహుజనులకు రాజ్యాధికారం కోసం సామాజిక శక్తులు ఏకం కావాలని ఆశించిన ఏకైక వ్యక్తి కామ్రేడ్ ఓంకార్ కలుషితమైన ప్రస్తుత రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేసి వర్గ కుల తత్వాలను నిర్మూలించడం తక్షణ రాజకీయ కర్తవ్యంగా భావించడమే ఓంకార్ కి నిజమైన నివాళి అని తెలిపారు. యంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ తరతరాలుగా దోపిడి పెట్టుబడిదారీ వర్గాల ఆర్థిక విధానాలతో శ్రామిక వర్గ ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందలేదన్నారు. కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతూ రాజకీయాలలో విలువలను పెంపొందిస్తూ వర్గ కుల రైతు సమాజం కోసం మరిన్ని ఉద్యమాలను బలో పేతం చేస్తామని ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, బీఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్,యంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, నాయకులు వి తుకారం నాయక్, తాండ్ర కళావతి, అంగడి పుష్ప, ఈ దశరథ్ నాయక్, డి.మధుసూదన్, బి.విమల, లక్ష్మణ్, వై. రాంబాబు, టి.పుష్పలత, జి.శివాని, వి.అనిత,ఎన్ నాగభూషణం, డి నరసింహ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



'మూసీ' ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించాకే ముందుకెళ్లాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్
- జోన్ కన్వీనర్‌గా పి.నాగేశ్వర్ ఎన్నిక



నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ పరిసర బస్తీల ప్రజలతో చర్చించాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాకే ప్రభుత్వం ముందుకెళ్లాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ పేర్కొన్నారు. గౌలిగూడలోని సంజయనగర్ బస్తీలో జరిగిన భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) 3వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూసీ అభివృద్ధి పేరుతో బఫర్ జోన్‌లో ఉన్న ప్రజలతో ఏమాత్రం చర్చించకుండానే భూసేకరణకు, 5 విదేశీ కంపెనీలకు 141 కోట్లు కేటాయించి ప్రాజెక్టు డీపీఆర్ రూపకల్పనకు ప్రయత్నాలు ప్రారంభించడం ప్రజల్లో భయాందోళనలకు గురి చేయడమేనని తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశం బయటికి స్పష్టం చేయాలన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో పేద, మధ్యతరగతి ప్రజలకు నష్టం చేకూర్చే ప్రయత్నాలను సీపీఐ(ఎం) ఎక్కడికక్కడ అడ్డుకుంటుందని, ప్రజల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇంతపెద్ద ప్రాజెక్టు విషయంలో ఇంతవరకు రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో చర్చించాలని, ప్రజాపాలన పేరుతో పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆలోచన రాకపోవడం విచారకరమన్నారు. ఈ మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని 6 కార్పొరేషన్ డివిజన్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న 70 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొన్నారు. నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ రద్దీ సమస్యల నివారణకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై మహాసభల్లో చర్చించిన ప్రతినిధులు ఆయా తీర్మానాలను ఆమోదించారు. వీటిపై త్వరలో కార్యాచరణను నూతన కమిటి చేపట్టనున్నదని కన్వీనర్ పి.నాగేశ్వర్ ప్రకటించారు. ఈ మహాసభల్లో వివిధ కార్మిక వాడలకు ప్రాతినిధ్యం వహించే నాయకులు పి.చెన్నయ్య, బీ గంగపురి, ఎన్ వెంకటేష్, భాగ్యమ్మ, ఆర్ సాయిలు, మంగమ్మ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం 10 మందితో సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నూతన కమిటీని మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు.

నూతన జోన్ కమిటీ

గోషామహల్ జోన్ కమిటి నూతన కన్వీనర్‌గా పి.నాగేశ్వర్, కమిటీ సభ్యులుగా కే.జంగయ్య, ఎన్. శ్రీరాములు, ఎండి ఆయుబ్ ఖాన్, తుపాకి ఆంజనేయులు, పి.కుర్మ య్య, బీ.సత్యనారాయణ, ఎండి బాబా, ఎన్.గోపాల్, కో - ఆప్షన్ గా మహిళా సభ్యురాలు, పది మందితో సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు



- బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, సాయి గౌడ్ అరెస్టు

నవతెలంగాణ-ముషీరాబాద్

రాయదుర్గం ఓరియెన్ విల్లాస్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్లో తనిఖీలు చేసేందుకు పోలీసులు బలవంతంగా ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులను అడ్డుకున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా యువ నాయకులు ముఠా జైసింహ, సాయి గౌడ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటి కప్పుడు ఎండగడుతున్నందుకే కేటీఆర్‌పై కక్షసాధింపు ధోరణికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అనుమతులు లేకుండా ఇంట్లో సోదాలు చేసేందుకు వచ్చారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో ప్రజ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరి మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయం 'ప్రజారాజ్యం'

- పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్
- తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రస్తుత రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ అవతరించబోతుందని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. ఇతర పార్టీల నాయకులు ప్రజలను ప్రలోభాలు పెట్టి అధికారంలోకి రావడం కోసం ఎంతకైనా దిగజారుతున్నారని తమ పార్టీ వాటికి విరుద్ధంగా ఉంటుందన్నారు. పార్టీ ఆధ్వర్యంలో సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ ప్రజా రాజ్యం' పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిలుకర రవికుమార్ మాట్లాడుతూ యువత రాజకీయాల వైపు రాణించేలా తమ పార్టీ తరుపున ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చి నేటికీ హామీల అమల్లో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా తమ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. నవంబర్ నెలలో హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తమ పార్టీ విధి విధానాలను ప్రకటిస్తామని వెల్లడించారు. ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పార్టీలు, ప్రభుత్వాలు పని చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, రానున్న ఎన్నికల్లో అధికారమే ధ్యేయంగా పని చేస్తామని చెప్పారు. తప్పుడు హామీలతో కాలం వెళ్లదీస్తున్న పాలకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 2028 వరకు రాష్ట్రంలో బలమైన శక్తిగా తమ పార్టీ ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దాసరి శ్యామ్ రావు, సోమయ్య, బి.రవికుమార్, నరేందర్, రత్న రాజ్, జి.శైలేష్, బంగారి రమేష్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కమ్యూనిస్టుల వర్గ పోరాటాల చైతన్యమే నేటి కుల చైతన్యానికి స్ఫూర్తి'



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సమాజంలో అన్ని రంగాలు, వర్గాల కోసం మొట్ట మొదటి నుంచి ఉద్యమిస్తున్నది కమ్యూనిస్టులేనని, సమ సమాజమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ జరిపిన వర్గ పోరాటాల చైతన్యమే నేటి కుల చైతన్యానికి స్ఫూర్తి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షతన సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'జనగణనలో కులగణన' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కాంతయ్య, జి.సాయిల్ గౌడ్ (గీత పనివారుల సంఘం), బొడ్డుపల్లి కృష్ణ (రజక సంఘం), డి.టి.నర్సయ్య(మత్స్య కార్మిక సంఘం), బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ధనంజయ నాయక్, తాటి వెంకటేశ్వరరావు, పి.యాదయ్య, మెరుగు కుమార్, కె.ప్రమిల, శ్రావణ్ కుమార్, ఎన్.రాజమౌళి, సి.హెచ్.దశరథ్, ఉమా మహేశ్, జె.లక్ష్మి, బీసీ ఉద్యమ నాయకులు కొలా జనార్ధన్, చీమల శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం దక్కాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమన్నారు. బీసీలకు తరతరాలుగా అన్యాయం జరుగతున్న నేపథ్యంలో వారి న్యాయం కోసం జరుగుతున్న బీసీ ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అధికారం లేకపోయినా ప్రజల పార్టీ కాబట్టే 100 ఏండ్లు వర్ధిల్లిందని, వర్ధిళ్లతేనే ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కులం అనేది ఈ సమాజాన్ని ఓ భూతంలా పట్టి పీడిస్తోందని, దాని కోరలు పీకాలంటే ఆదివాసీ, గిరిజన, దళిత, బీసీ వర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వారి వాటా వారికే దక్కాల్సిందేన ని అందుకే కమ్యూనిస్టు పార్టీగా తాము సైతం ఉద్యమి స్తున్నామని చెప్పారు. అన్ని వర్గాలకు సమన్యాయం.. కమ్యూనిస్టు పార్టీ అంతిమ లక్ష్యమైన సమ సమాజ స్థాప నకు మార్గం సుగమం అయినట్లేనని ఆయన పేర్కొన్నారు.

400 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంలో నిలిచిన చిన్నారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జింఖానా అథ్లెటిక్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'జూనియర్‌థాన్' రెండవ ఎడిషన్‌లో 400మీటర్ల పరుగు పందెంలో 'ఆర్చిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్' విద్యార్థినిని మూడో స్థానాన్ని దక్కించుకుంది. బొల్లారంలోని 'ఆర్చిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్'లో ఫస్ట్‌గ్రేడ్ చదువుతున్న నాగమోతు అన్య మూడవ స్థానంలో నిలిచింది. దాంతో హైదరాబాద్ సైకిలింగ్ గ్రూప్ (హెచ్‌సీజీ) తోపాటు షీ టీమ్ వారు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారని స్కూల్ యాజమాన్యంతో పాటు బంధువులు, కుటుంబసభ్యులు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

కోర్టు ఆర్డర్ లేకుండా రోడ్డు నిర్మిస్తామంటే అడ్డుకుంటాం

- బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

పేదలకు న్యాయం చేయకుండా హై కోర్టు ఆర్డర్ లేకుండా రోడ్డు నిర్మిస్తామంటే ఊరుకునేలేదని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ వివేకానంద నగర్‌లో తొలగించిన గుడిసెల స్థానంలో రోడ్డు వేయడానికి వచ్చిన అధికారుల తీరుపై స్థానికులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా వినయ్ కుమార్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ స్థానానికి తాము కట్టుబడి ఉన్నామని, పేదలకు పునరావాసం కల్పిం చిన తరువాతే ఇండ్లు కూల్చాలన్న హై కోర్టు ఆదేశాలను ధిక్కరించి అన్యాయంగా దళితుల ఇండ్లు కూల్చారని, పది నెలలు గడిచిపోయిన ఇంతవరకు పేదలకు ఎలాంటి పునర్నివాసం కల్పించకపోగా, కోర్టు ఆర్డర్ లేకుండా ఇప్పు డు రోడ్డు నిర్మాణం పనులను చేపడతామంటే సహించేది లేదన్నారు. రోడ్డు నిర్మాణానికి తగిన కోర్టు ఆర్డర్ కాపీని చూపించాలని డిమాండ్ చేయడంతో టౌన్ ప్లానింగ్, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వారి సిబ్బంది వెనుదిరిగి వెళ్లారు. అనంతరం బస్తీ వాసులతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మినిస్టర్ ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్‌ను కలిసి నివేది క అందజేశారు. స్పందించిన మంత్రి వెంటనే కలెక్టర్‌తో సమీ క్షించి త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బస్తీవాసుల కు ఇండ్లను కేటాయించేందుకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎ.వినయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ బాధితులు ఎంబి.కృష్ణ, శ్యామ్ సుందర్, జ్ఞానేశ్వర్, ఆనంద్ రావు, తిలక్ బాబు, బీజేపీ నేతలు ఎం. ఉమేష్, సాయి కుమార్, అశోక్ యాదవ్, జగదీష్, బాబ్జీ, వున్న సత్యనారాయణ, రాకేష్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com

నాగారం మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎస్. భాస్కర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, 18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవి కుమార్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తవిడబోయిన గిరిబాబు ఆధ్వర్యంలో పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఇర్షద్ ఖాన్, పబ్బోజు భిక్షపతి చారి, తదితరులున్నారు.

ఏఎస్‌రావు విలువలతో జీవించారు



- విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్
- శ్రీచైతన్య స్కూల్‌లో ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన

నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు విలువలతో కూడిన సాధారణ జీవితం గడిపారని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, డాక్టర్ ఎస్ రావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని సంయుక్తంగా సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 31 వరకు నిర్వహించే డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా సోమవారం కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ చైతన్య స్కూల్లో డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ టెంపర్ అనే అంశంపై టి రమేష్ మాట్లాడుతూ.. ఏఎస్‌రావు అతి సామాన్య జీవితం గడిపారని తెలిపారు. ఎన్నో మహోన్నత విలువలతో జీవించారని అన్నారు. దేశ స్వావలం కొరకు ఎంతో ఘనమైన ఉత్పత్తులు సాధించి పెట్టారని చెప్పారు. బాల్యంలో కడు పేదరికంలో జన్మించినా చదువుపై ఇష్టంగా పట్టుదలతో చదివారని చెప్పారు. విదేశాలలో చదివినప్పటికీ భారతదేశానికి సేవ చేయాలనే దృక్పథంతోనే ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏఎస్‌రావు చిత్రాన్ని 800 మంది విద్యార్థులకు షిఫ్టుల వారీగా ప్రదర్శించారు. అంతకుముందు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రభు మాట్లాడుతూ.. ఏ ఎస్‌రావు దేశ స్వావలంబన కొరకు ఆయన జీవిత కాలం పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పీబీ చారి, శ్రీమన్నారాయణ, జయరాజ్ పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి



- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నర్సింహారావు
- కాప్రా సర్కిల్‌లో సీపీఐ(ఎం) మూడో మహాసభ

నవతెలంగాణ-కాప్రా

జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ పరిధిలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నర్సింహారావు అన్నారు. సోమవారం కాప్రా సర్కిల్ చర్లపల్లి లోని వివేకానంద నగర్ కాలనీలో కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్‌లో సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ మూడో మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా సీనియర్ నాయకులు జి. యాదగిరి రావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రారంభ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగరావు, ముగింపు సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మూడేండ్ల కాలంలో జరిగిన పార్టీ కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. నివేదికపై మహాసభకు హాజరైన ప్రతినిధులు కూలంకశంగా చర్చించి పార్టీ అభివృద్ధి, విస్తరణ, పునాది కొరకు నిరంతరం పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించాలని, అదేవిధంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాపై నిరంతరం పోరాటం చేయాలని, కార్మిక సమస్యలపై, నివాస ప్రాంత సమస్యలపై విద్యార్థి, యువత మహిళ సమస్యలపై, సాంస్కృతిక, సేవా రంగంలో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేయాలని మహాసభలో ఆరు సమస్యల తీర్మానాలను ప్రవేశపెట్టగా మహాసభ ఆమోదించింది.

13 మందితో సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక

కాప్రా సర్కిల్ కమిటీ నూతన కార్యదర్శిగా జి.శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా సిహెచ్. వి. ప్రసాద్, జె. రాఘవరావు కే.వెంకటాచారి పి.గణేష్ డీకే. దుర్గయ్య బి వి సత్యనారాయణ, డి. కొండల్ రెడ్డి, సఫియా సుల్తానా, కురునెల్లి వెంకటేశ్, శివన్నారాయణ, ఎండీ. జెన్నీ ఒకరు కో ఆప్షన్‌గా ఎన్నికయ్యారు. అనంతరం వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన బహిరంగ సభతో మహాసభను ముగించారు.

ప్రజావాణికి 71 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డీఆర్ఓ హరిప్రియతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 71 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

రోడ్డు కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని సర్వేనెంబర్ 55 సీనియర్ సిటీజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీకి సంబంధించి ఎస్ఆర్ఐ కాలనీ వాళ్లు రోడ్డు కబ్జా చేశారని సీనియర్ సిటీజెన్ కాలనీ అధ్యక్షులు సందీప్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ ఆధ్వర్యంలో 40 మంది కాలనీ సభ్యులు కాప్రా సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం పత్తి కుమార్, సందీప్ రెడ్డిలు మాట్లాడుతూ..రోడ్డు సమస్యపై గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు. లేనిచో కాప్రా జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ సభ్యులు పార్థు కుందు, అజయ్ కిన్నెర, కార్తీక్ భోగ్ర, శేరి నరేష్, దీపక్ భార్గవ, ఎం. జ్ఞానేశ్వర్, విజయ్ పాల్ రెడ్డి, ఫణి కుమార్, ఏ. సాయిబాబ, కుమార స్వామి, సాయి శివ రామ కృష్ణ, హేమంత్ కుమార్ బి, టీ. శ్రీనివాస్, ఆర్. మహేష్, వి. కరుణ సాగర్, సాయి కిరణ్, పి. జహంగీర్, లంబ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి శాశ్వత పరిష్కారానికి కృషి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్
- రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - జవహర్‌నగర్

మురుగు నీటికి శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ గబ్బిలాల్ పేటలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే మురుగు రహిత నగరంగా జవహర్ నగర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు స్వామి, కొమురయ్య, శీను, రాజు, గణేష్, వినోద్, సాయి, స్థానిక మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం వినతి



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని శ్రీలక్ష్మీ నగర్ కాలనీ, ఓల్డ్ అల్వాల్‌లోని పలు సమస్యలపై స్థానికుడు బి.నాగేశ్వరరావు తమ కాలనీ వాసుల ప్రతినిధిగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ సభ్యులతో కలిసి తమ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఈ విషయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును అక్టోబర్ 10వ తేదీన ఖైరతాబాద్‌లో కలిసి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. మెగా సంస్థ కాలనీలో ప్రారంభించిన తాగునీటి పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, నారాయణ, జైపాల్ రెడ్డి, రవి, శివశారణప్ప, లింగారెడ్డి, సీతారామయ్య, సిద్ధిరాంరెడ్డి ఉన్నారు.

పోలీసు అమరవీరులను స్మరించుకోవటం మన బాధ్యత



- కీసర సీఐ వెంకటయ్య
- నాగారం సెరినిటీ విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-కీసర

పోలీసు అమర వీరులను స్మరించుకోవటం మన అందరి బాధ్యత అని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. సోమవారం పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా ఎస్ఐ నాగరాజు నేతృత్వంలో నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నాగారం పుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎండా, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబాలను త్యజించి ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసు అమర వీరులను స్మరించు కోవటం మన అందరి బాధ్యత అన్నారు. ఎస్ఐ నాగారాజు మాట్లాడుతూ.. ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి గౌరవం చూపించటం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు, టీచర్లు, పాఠశాల కరస్పాండెంట్ నో ముల జంగి రెడ్డి పాల్గొన్నారు.

నాచారం కార్పొరేటర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-కాప్రా

నాచారంలో రోడ్డు నిర్మాణానికి రూ.54 లక్షలు మంజూరు చేయించినందుకుగాను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్‌కు నాచారం గ్రామ పెద్దలు భూపాల్ రెడ్డి, సాయిబాబా, యాదగిరి గౌడ్, భరత్, ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారిని కలిసి శాలువాతో సత్కరించారు. కాగా నాచారం ఓల్డ్ విలేజ్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.30 లక్షల 50 వేలు మూడేండ్ల క్రితం మంజూరయ్యాయి. భూగర్భ డ్రయినేజీ లేకపోవడంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు కాస్త ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం నాచారం ఓల్డ్ విలేజ్‌లో కోటి రూపాయలతో భూగర్భ డ్రయినేజీ పనులు పూర్తి చేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరిక మేరకు జోనల్ కమిషనర్ రూ.54 లక్షలకు మంజూరు చేశారని, టెండర్ దక్కించుకున్న వ్యక్తికి తొందర్లోనే అగ్రిమెంట్ చేసి పనులు ప్రారంభించాలని కార్పొరేటర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ఉప్పల్ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



- అధ్యక్షులుగా చిందం వెంకటేష్ కురుమ

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ కురుమ సంఘం ఎన్నికలు కడగంచి ఎట్టయ్య, కంకల ఏలెందర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర శ్రీనివాస్ కురుమ, సలహాదారులుగా గొరిగే రమేష్ కురుమ, జన్ని రఘు కురుమ, గొరిగే ఐలయ్య కురుమ, ఉపాధ్యక్షులుగా కొంద్రు హనుమంతు కురుమ, గొరిగే బాల మహేష్ చంద్ర కురుమలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గొరిగే రమేష్ కురుమ, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే మల్లేష్ కురుమ, అడ్వకేట్ రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి రేవు కిష్టయ్య కురుమ, తదితరులున్నారు.

మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నూతన క్లినిక్‌లు



నవతెలంగాణ- మేడ్చల్

మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో మండల పరిధిలోని రావల్ కోల్, అక్బర్జపేట గ్రామాలలో సోమవారం రెండు నూతన క్లినిక్‌లను ప్రారంభించారు. గ్రామాల్లోని ప్రజలు, ఆస్పత్రికి రాలేనివారు ఉపయోగించుకునేందుకు వీలుగా క్లినిక్‌లు ప్రారంభించినట్టు నిర్వాకులు తెలిపారు. ఈ క్లినిక్‌లలో బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూస్తామని వెల్లడించారు. ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఇతర పరీక్షలు, ఆపరేషన్ అవసరమైన వారిని మెడిసిటీ ఆస్పత్రికి తరలించి ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు మహేందర్ ముదిరాజ్, మంగ్యా నాయక్, మాజీ ఎంపీటీసీ అంకిత రవినాయక్, మాజీ ఉప సర్పంచ్ నారాయణ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు రాము గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆస్పత్రి సీఈవో ఇనేష్, సీఏవో సత్యంరెడ్డి, సీపీవో రత్నమ్, ఆస్పత్రి సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

హయత్ నగర్ పరిధిలో ముగ్గురు అదృశ్యం



నవతెలంగాణ-హయత్ నగర్

ముగ్గురు వ్యక్తులు అదృశ్యమైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగానూర్ లోని ద్వారకా నగర్ కాలనీలో శ్రీకాంత్, పావనీ దంపతులు నివాసం ఉంటున్నారు. ఈనెల 22న భార్యా భర్తలు గొడవ పడ్డారు. దీంతో శ్రీకాంత్ ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండడంతో పావనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మరో ప్రాంతంలోలో తండ్రీ కొడుకు..

తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మునగానూర్‌లో సౌజన్య, రాజు దంపతులు కలిసి నివాసం ఉంటున్నారు. ఈనెల 23న భార్యాభర్తలు గొడవ పడి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా రాజు తన కుమారుడు బాబు అర్జున్‌ను కూడా తీసుకుని వెళ్లాడని అతడి భార్య హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనారోగ్య బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీకి చెందిన సురేందర్‌రెడ్డి తండ్రి కీసర మండలంలోని బోగారం గ్రామ మాజీ సర్పంచ్ చెప్పాల రాంరెడ్డి అనారోగ్యంతో ఈసీఐఎల్‌లోని అక్సికేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అలాగే చిన్న చర్లపల్లికి చెందిన ఈగ భిక్షపతి అనారోగ్యంతో చికిత్స పొంతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారిరిద్దనీ సోమవారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కూచిపూడి నృత్యోత్సవం




నవతెలంగాణ-అల్వాల్

నృత్య మయూరి కళానికేతన్ కూచిపూడి నృత్యోత్సవం అల్వాల్ డివిజన్ వేణుగోపాల్ నగర్ కాలనీలో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ గవర్నమెంట్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మెన్ జి.చిన్నారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గురు జయంతి నారాయణ ఆధ్వర్యంలో చెంచులక్ష్మి కూచిపూడి బాలేట్ ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కూచిపూడి గ్రామంలో పుట్టిన కూచిపూడి నాట్యం మనోవికాసమునకు తోడ్పాటు అవుతుందని, భారతీయ సంప్రదాయాలను ముందుతరాల వారికి ఆదర్శ ప్రాయంగ కొనసాగుతుందని వక్తలు అభిప్రాయం చేశారు. ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి ఉపాసకులు మంగళగిరి నరసింహమూర్తి, గురు నీరజాదేవి, డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు, జి.రవీందర్, డిప్యూటీ డైరెక్టర్ రఘునందన్ పాల్గొన్నారు.

మల్లారెడ్డి యూనివర్సిటీలో డెబిట్ కార్డుల ద్వారా వినూత్న ప్రయోగం



నవతెలంగాణ-మేడ్చల్

దేశంలోనే తొలిసారిగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం ఒక వినూత్న ప్రయోగంతో చరిత్ర సృష్టించబోతున్నదని ఎమ్మెల్యే, యూనివర్సిటీ వ్యవస్థాపక చైర్మెన్ చామకూర మల్లారెడ్డి, కార్యదర్శి మహేందర్ రెడ్డి, అధ్యక్షులు డా.భద్రారెడ్డిలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ..యూనివర్సిటీలో నూతనంగా చేరిన విద్యార్థు లకు అందచేస్తున్న గుర్తింపు కార్డులలో చిప్‌ను అమర్చి తద్వారా లైబ్రరీ, హాస్టల్‌లో విద్యార్థుల హాజరును ఆటోమేటెడ్ పద్ధతిలో నమోదు చేయబోతున్నామన్నారు. దీంతో సిబ్బందికి, విద్యార్థులకు సమయం సద్వినియోగం అవుతుందన్నారు. యూనివర్సిటీ ఉపకులపతి డా.వీఎస్ కే రెడ్డి మాట్లాడుతూ.. ఈ గుర్తింపు కార్డు బహుళప్రయోజనకారిగా ఉండేలాగా మల్లారెడ్డి విశ్వవిద్యాలయం, ఐసీఐసీఐ బ్యాంకు సంయుక్తంగా అభివృద్ధి చేశాయన్నారు. ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానంతో పని చేసే ఈ కార్డును డెబిట్ కార్డుగా ఉపయోగించి సుమారు రూ.5లక్షల పరిమితికి లోబడి నగదు లావాదేవీలు నిర్వహించుకోవచ్చుని పేర్కొన్నారు. ట్యూషన్, పరీక్షా ఫీజులు వంటివి ఈ కార్డు ద్వారా చెల్లింపులు చేయవచ్చని వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో, బయట ప్రాంతాల్లో కూడా విద్యార్థులు జరిపే అన్ని రకాల డిజిటల్ లావాదేవీలకు ఈ డెబిట్ కార్డు వినియోగించవచ్చని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆంజనేయులు, డా.సుజిత్, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య ధనుంజనా చారి,బ్యాంకు ఉన్నతాధికారులు రాహుల్ గోడ్సే,శివ పాలపర్తిలు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిశారు. 129 డివిజన్‌లో పలు సమస్యల కొరకు వినతి పత్రాన్నికి ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కుల సంఘాలు, పలు కాలనీల సంక్షేమ సంఘాలు ప్రతినిధులు, నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద కలిసి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యేకి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సింగరేణి సంస్థది వందేండ్లకుపై చరిత్ర





- అందరి భాగస్వామ్యంతోనే లాభాలు సాధ్యం
- సింగరేణి కాలరీస్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాం

నవతెలంగాణ-సిటీబ్యూరో

కంపెనీ లాభాల్లో నడుస్తున్నదంటే ఆ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల శ్రమ, ట్రేడ్ యూనియన్ లీడర్ల సహకారంతోపాటు భాగస్వామ్యం ఎంతగానో ఉంటుందని సింగరేణి కాలరీస్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బలరాం అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా మైనింగ్ డివిజన్ ఏర్పాటు చేసిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ట్రేడ్ యూనియన్ లీడర్ల అంశంపై నాలుగు రోజులు జరిగిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బలరాం మాట్లాడారు. సింగరేణి సంస్థకు వందేళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇన్నేండ్ల చరిత్రలో వేలాది మంది కార్మికులు సింగరేణిలో పని చేసి కంపెనీ అభివృద్ధికి వారి శారీరక శ్రమను ధారబోశారన్నారు. సింగరేణిలో ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో పాటుగా అత్యధిక ఉత్పత్తులను సాధించడంలో ప్రతి కార్మికుడి శ్రమ, ట్రేడ్ యూనియన్‌ల సహకారం ఉందన్నారు. కార్మికుల ఐక్యతలో ట్రేడ్ యూనియన్‌ల పాత్ర గొప్పగా ఉంటుందని, ఇంతమంది కార్మికుల మధ్య పని చేస్తున్నందుకు గర్వపడుతుంటానని అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో మైనింగ్ డివిజన్ ప్రారంభించిన తరువాత సింగరేణి కంపెనీతో పాటుగా గనులు భూగర్భ శాఖకు సంబంధించిన మరెన్నో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి, కార్మికులకు ఆయా కంపెనీలకు సంబంధించిన వివిధ విషయాల్లో నిపుణులైన వారిచే శిక్షణ ఇస్తున్నామని, సింగరేణి కంపెనీలో ట్రేడ్ యూనియన్ లీడర్లకు ఇస్తున్న శిక్షణలో వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నందుకు వారందరికీ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో బొగ్గు పరిశ్రమ సుస్థిర అభివృద్ధిలో ట్రేడ్ యూనియన్ల పాత్ర, లేబర్ పాలసీలో పారదర్శికత, కార్మికుల కోసం రూపొందించిన చట్టాలు, సేఫ్టీ మెజర్స్ కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ బిల్డింగ్, లీడర్ షిప్ డెవలప్ తదితర అనేక విషయాలపై నిపుణులతో శిక్షణ ఇప్పించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వి.సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కే. రాజ్ కుమార్‌తోపాటుగా వైస్ ప్రెసిడెంట్, సెంట్రల్ సెక్రటరీ ఇంకా శ్రీరాంపూర్, రామగుండం, కొత్తగూడెం, ఇల్లందు డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, వివిధ ప్రాంతాలకు చెందిన బ్రాంచ్ సెక్రటరీలు, ఎస్.సీ, ఎం.ఎల్.యూకు చెందిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు, పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో సింగరేణి సంస్థకు చెందిన అధికారులు కవితా నాయుడు, దిలీప్ కుమార్, జ్ఞాన సుందరం, ఎస్.కె.సాహు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మైనింగ్ డివిజన్ హెడ్ కె.జె. అమరనాథ్ ఫ్యాకల్టీ ఎల్.కృష్ణ ప్రోగ్రామర్ కె.సత్యలక్ష్మి నిర్వహించారు.

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీలోకి ఆరుగురు

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీలోకి మేడ్చల్-మల్కాజిగిరి నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. ఈ నెల 25, 26 తేదీల్లో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 4వ రాష్ట్ర మహాసభల్లో జిల్లా నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కడలి నాగలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కె.చంద్రమోహన్, గుడ్డి బాలయ్య, సుల్తాన్ రమేష్, జంగిటి మల్లేష్, వెంకటయ్య ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచి వెంటనే అమలు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న 18 రకాల సమస్యలపై తీర్మణాలు చేశామని గుర్తు చేశారు. వికలాంగుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలనీ, నవంబర్ 4వ తేదీ నుంచి రాష్ట్రంలో జరుగనున్న కులగననలో వికలాంగుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలనీ, ప్రమోషన్లలో రిజర్వేషన్స్ అమలు చేయాలనీ, ప్రయివేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు అరికట్టాలనీ, వికలాంగులపై దాడులు, వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ఎంఈ-2024 పాలసీలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ పాలసీలో సవరణలు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో వికలాంగులకు అడ్మిషన్స్ ఇవ్వాలనీ, ఉన్నత విద్యా సంస్థల్లో 5శాతం సీట్లు వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి రుణాల యూనిట్స్ సంఖ్య ప్రతి మండలానికి 50 కేటాయించాలనీ, ఎలాంటి షూరిటీ లేకుండా రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలనీ, వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక ప్రాంతాలను వికలాం గులకు అనుకూలంగా మార్చాలని కోరారు. వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ, ఆర్‌సీఐ నిబంధనలు పాటించని స్పెషల్ స్కూల్స్, అటీజం, హియరింగ్, స్పీచ్ తెరపి సెంటర్లపై చర్యలు తీసుకోవాలనీ, పారా స్పోర్ట్స్ అభివద్ధి కోసం చర్యలు తీసుకోవాలనీ, వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు 2016 ఆర్‌పీడీ చట్టానికి సవరణలు చేయాలనే గెజిట్‌ను రద్దు చేయాలనీ, వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా పాలసీ ఏర్పాటు చేయాలనీ, లెప్రసీ వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలనీ, మండల పునరావాస కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, మానసిక వికలాంగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలనీ, 21రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలనీ, సదరం స్లాట్ బుకింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలనీ, మహిళా వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

బుచ్చమ్మ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

హైడ్రా అనే సంస్థ కారణంగానే.. బుచ్చమ్మ బలన్మరణం పొందారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. హైడ్రా కూల్చివేతల భయం కారణంగా.. కూకట్‌పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రులు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు,స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవిలతో కలిసి, ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా, గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు, కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారన్నారు.

హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి నోటీసులు ఇవ్వకుండానే, మీ ఇండ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని తెలిపారు. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకొనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు.

ఎక్కడ నా ఇండ్లు కూలగొడుతారమోనని 52 ఏండ్ల బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులు ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వాళ్ల కుటుంబాన్ని చూస్తే బాధనిపిస్తోందని.. ఎంతో కష్టపడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇండ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఆలోచన, ప్రణాళిక, పద్ధతి లేకుండా చేశారు. వాళ్లే పర్మిషన్లు ఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇండ్లు కూలగొడుతారంట.. హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారు.

ఇది ఆత్మహత్య కాదు.. హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన.. హత్య అని మీ దిక్కుమాలిన చర్యల కారణంగా పేదలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజలు మాకు ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ, కసి పెంచుకుంది. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనందరం తిరగబడాల్సిందే అని అన్నారు. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ.. పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోని వ్వకుండా ఇళ్లు కూలగొట్టారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించాలా అని ప్రశ్నించారు. ఎన్నో హామీలు ఇచ్చారని, ఇందిరమ్మ ఇల్లు కడతాం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అని ఒక్క ఇండ్లు కట్ట లేదని.. కానీ ఎన్ని ఇండ్లు కూలగొట్టవో ప్రజలు గమనిస్తున్నారన్నారు.

బాలానగర్‌లో యువకుడు దారుణహత్య

నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ సబ్ డివిజన్ పరిధిలోనిలో ఓ యువకుడు దారుణ హత్యకు గుర య్యాడు. లేత్ మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఓ యువకుడిని గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసం హత్య చేశారు. ఈ సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నరసింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ్ కుమార్ (21)గత రెండు సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి రంగారెడ్డి నగర్ పంచశీల కాలనీలో తండ్రితో పాటు కలసి నివాసం ఉంటున్నాడు. స్థానికంగా లేత్ మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. కాగా సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో నిర్మానుష్య ప్రదేశంలో యువకుడి మృతదేహం పడి ఉందని డయల్ 100 ద్వారా బాలా నగర్ పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, సీఐ నరసింహ రాజు, ఎస్సై రామనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతికి గల కారణాలను పలు కోణాల్లో పోలీసులు పరిశీలిస్తున్నట్లు సీఐ నరసింహారాజు పేర్కొన్నారు. హత్యకు గల కారణాలు ఇంకా తెలియ రాలేదని ఆయన తెలిపారు.

ఉద్యమ నేత అప్పాల శ్రీకాంత్ పటేల్‌కు పీహెచ్‌డీ ప్రదానం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జవహరాలాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమం సమయంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకుడు అప్పాల శ్రీకాంత్ పటేల్‌కి ఎన్విరామెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విభాగంలో పరిశోధనాలకు గాను.. యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రదానం చేసారు. 2012 లో పీహెచ్‌డీలో చేరిన అయన తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని పట్టుదల, కృషితో తన విద్యను పూర్తి చేసారు. అని తన శ్రీకాంత్ పటేల్ గైడ్, ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ పటేల్ మాట్లాడుతూ డాక్టరేట్ తన చిన్నప్పటి కళ అని, తనకి డాక్టరేట్ రావడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ బస్సు సేవలు వినియోగించుకోవాలి



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం రాజీవ్ గృహకల్ప సూరారం కాలనీ నుంచి బాలానగర్ రూట్‌లో వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను ఆయా కాలనీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సుభాష్ నగర్ డివిజన్ సూరారం రాజీవ్ గృహకల్ప నుంచి బాలనగర్ మీదుగా వెళ్లే నూతన ఆర్టీసీ బస్సును మాజీ కార్పొరేటర్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించారన్నారు. బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేటర్, అధికారులకు డివిజన్ ప్రజల తరఫున సురేష్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రాజీవ్ గృహకల్ప నుంచి ప్రతిరోజు వీలైనన్ని ట్రిప్పులు తిరుగుతుంది సూచించారు. రాజీవ్ గృహకల్ప ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి సురేష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో వికలాంగుల సంక్షేమ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు ఉన్నారు.

ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో పార్క్‌ను ఏర్పాటు చెయ్యండి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిలో పార్క్ ఏర్పాటు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ అన్నారు. గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్ట డివిజన్‌లో ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరుతూ.. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా గాజుల రామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి సీపీఐ శ్రేణులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో నేటి వరకు ఒక్క పార్కు కూడా లేదని.. కానీ అనేక ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆ ప్రభుత్వ భూమిలో ఆహ్లాదకరమైన ఒక పార్కును ఏర్పాటు చెయ్యాలని వినతిలో కోరారు. ముఖ్యంగా 348/1 సర్వే నంబర్‌లో రాజీవగృహకల్పలో, పోలీస్ స్టేషన్ పక్కన, ఎదురుగా.. అదేవిధంగా హెచ్‌ఎంటి ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఉందన్నారు. వీటి పైన నిర్ణయాలను తీసుకొని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీణ్, సీపీఐ మండల నాయకులు శేఖర్, ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాసమస్యలు పరిష్కరించాలి



- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో డీసీ మల్లారెడ్డికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన డిసి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటస్వామి, చిత్తరమ్మ దేవినగర్ కాలనీ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ సాబేర్ అలీ కలిశారు. ఈ సందర్భంగా మేయర్ నూతన కమిషనర్‌ని శాలువాతో సత్కరించి.. అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పవన్ కుమార్, అధికారులు దాసయ్య, సుకృత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



- బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ అడ్డమీది కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి బీపి, షుగర్, కిడ్నీ, లివర్, లాంటి 16 రకాల చికిత్స పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రవిసింగ్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడుకి హెల్త్ కార్డ్స్ చేయించడం జరిగిందన్నారు. అలాగే ఆరు నెలలకు ఒకసారి చెక్ చేయించుకోవాలని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్, ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీలు, కోశాధికారులు, ఆర్గనైజర్స్, అడ్వైజర్స్, కమిటీ సభ్యులు, మహిళలు, వృద్ధురాలు, వితంతువులు, వికలాం గులు, అదేవిధంగా అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే నిత్యం కార్మికులతోనే ఉంటూ భవన నిర్మాణ కార్మికులు ఏలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉండాలని నేను మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు. ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్న లేబర్ ఆఫీస్ డాక్టర్లకి ధన్యవాదాలు తెలియజేశారు.

సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, పీజేఆర్ నగర్ కాలనీలో డ్రయినేజీ, విద్యుత్‌కు సంబంధించి సమస్యలు ఉన్నాయని.. కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా.. కార్పొరేటర్ పీజేఆర్ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో డ్రయినేజీ, విద్యుత్ త్రాగునీరుకు సంబంధించిన సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు మంగళవారం రోజున శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మెన్ అరెకపూడి గాంధీని, జి.ఎచ్.ఎం.సి అధికారులను పీజేఆర్ నగర్ కాలనీకి తీసుకువచ్చి సమస్యలను వారికి చూపించి... త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ, మున్నా, అగ్రవాసు, పి.మహేష్, కె.నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి



- సీఐటీయూ దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె.లింగస్వామి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ డి.పోచంపల్లి పరిధిలోని గండి మైసమ్మలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని సిఐటీయూ కన్వినర్ లింగ స్వామి తెలిపారు. ఈమేరకు సోమవారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అంతజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు మంచినీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంచినీళ్ల కోసం ప్రజలు చాలా డబ్బులు ఖర్చు పెట్టి కొనుక్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇక్కడ ప్రజలకు ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే అదనంగా మంచినీళ్ల కోసం డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుందని ఇది చాలా భారంగా ఉందని తెలిపారు. కావున తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా మెయిన్ రోడ్ నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు రావాలంటే చాలా భయంగా రావాల్సి వస్తుంది.. దారి మధ్యలో ఆకతాయిలు మహిళలను ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పారిశుధ్యం బాగు చేయాలని రేషన్ షాప్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రం బస్తీ దావకాన ఏర్పాటు చేయాలని తెలిపారు. డబల్ బెడ్ రూమ్, ప్రజలకు ఉచితంగా కరెంటు ఇవ్వాలన్నారు. ఇక్కడున్నట్టు వంటి షాపులను డబుల్ బెడ్ రూమ్ వాసులకే కేటాయిం చాలని తెలిపారు. ఈ సమస్యలన్నీ తొందర్లోనే పరిష్కారం చేయాలని కమిషనర్‌ని కోరారు. లేకుంటే ఇక్కడున్న ప్రజలను సమీకరించి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమస్యలన్నీటిపై కమిషనర్ స్పందిస్తూ తక్షణమే వీధిలైట్ల సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. పారిశుధ్యం కూడా సరిగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. మిగ తా సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ వాసులు భాస్కర్, రాజు, చాంద్ భై, నాగమణి, వెంకట్, శ్వేత, పుష్ప, భారతి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
మంగళవారం | అక్టోబర్ 29, 2024 | www.navatelangana.com

జాతీయ క్రీడా పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి



నవతెలంగాణ-హాయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్. ధోని ఆదివారం ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ క్రాస్ కంట్రీ రేస్ (పది కిలోమీటర్లు) పోటీలో మూడవ స్థానంలో నిలిచాడు. వచ్చే నవంబర్ నెలలో మహారాష్ట్రలో జరగబోయే భారత జాతీయ క్రాస్ కంట్రీ రేస్ పోటీలకు ఎంపికయ్యాడు. యూనివర్సిటీ స్థాయిలో జరిగిన టీం చాంపియన్షిప్ పోటీలో పి.అరవింద్ (బీకాం), ఎం.హరిప్రసాద్ (బీఎస్సీ), బి.అరవింద్ (బీఎస్సీ), హెచ్.గోపాల్ (బీకాం) లతో కూడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్ జట్టు మూడవ స్థానంలో నిలిచింది.విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జ్యోత్స్నప్రభ, ఫిజికల్ డైరెక్టర్ డా. కె. అనిత ఇతర అధ్యాపకులు అభినందించారు.

పొంగులేటికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఆయనను సోమవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు చెప్పారు. సచివాలయంలో మంత్రికి ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బద్రి యాదవ్, బలవంత రెడ్డి, సంతోష్ యాదవ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలలో 'ఓపెన్ హౌజ్'



నవతెలంగాణ-బేగంపేట

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచనల మేరకు ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్, ట్రాఫిక్ డీసీపీ వన్ రాహుల్ హెగ్డే పర్యవేక్షణలో సోమవారం పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మహంకాళీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాడే పరికరాల గురించి, సిగ్నల్స్ గురించి రోడ్డు దాటేటప్పుడు పాటించవలసిన నియమాలతో పాటు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే పిల్లలు కూడా చిన్నతనం నుంచి ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కలిగి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్ రాజు మహంకాళీ ట్రాఫిక్ ఎస్సై పి. మహేష్, ఏఎస్సై శివ రాజు పాల్గొన్నారు.

పురాతన బావుల పునరుద్ధరణకు కృషి

- ఓయూ వీసీ ప్రొ.కుమార్

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పురాతన నీటి బావులను పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని ఓయూ వీసీ ప్రొ.కుమార్ అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం ఆవరణలోని మెట్లబావి పునరుద్ధరణ పనులను సోమవారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన మహాలఖాబాయి స్టెప్ వెల్ పునరుద్ధరణ ద్వారా చారిత్రక వారసత్వ కట్టడాలను కాపాడుకోవచ్చని తెలిపారు. దిగుడుబావి పునరుజ్జీవన కార్యక్రమంలో ఓయూ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. కల్పనా రమేష్ నేతత్వంలో ది రెయిన్ వాటర్ ప్రాజెక్టు సహకారంతో ఇన్ఫోసిస్, దొడ్ల డెయిరీల సహకారంతో వారసత్వ ప్రదేశాలను సంరక్షించడం, పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మినారాయణ, ఓయూ గార్డెన్స్, గ్రీన్ బెల్ట్ డైరెక్టర్ ఆచార్య సి. శ్రీనివాసులుతో పాటు ఇన్ఫోసిస్, దొడ్ల డెయిరీ, సేవ్ కాప్రా లేక్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొన్నారు. మెట్ల బావి పూర్వ వైభవానికి ప్రయత్నం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఓయూ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ ప్రొ. రవీంద్రనాథ్ కె. మూర్తి కతజ్ఞతలు తెలిపారు.

'కాంగ్రెస్ వచ్చాక మహిళలకు పెరిగిన ప్రాధాన్యత'

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పరిపాలనలోకి వచ్చాక మహిళలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. చిలకలగూడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ మేయర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళల అభ్యున్నతికి, పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి స్కీం, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తూ వారి అభివద్ధికి గౌరవానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రేణు కుమార్ , రాష్ట్ర యువ నాయకుడు శ్రవణ్ కుమార్, సేవా దళ్ జనరల్ సెక్రెటరీ రామని, సికింద్రాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రదీప్ చంద్ర, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ

బౌద్ధ నగర్ డివిజన్‌లో కౌసర్ మసీదు వద్ద సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదాం సంతోష్ కుమార్ ప్రారంభించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సికింద్రాబాద్ నియోజకవర్గానికి మంజూరు చేసిన పది కోట్ల బడ్జెట్‌లో భాగంగా రూ. 24 లక్షలతో ఈ రోడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, అబ్బు బాయ్, చక్రధర్, బబ్లు,మహేందర్, శ్రీకాంత్, పాల్గొన్నారు.



ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్

- ఏసీపీలు కృష్ణయ్య,కాశి రెడ్డి

నవతెలంగాణ-హాయత్ నగర్

పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా వనస్థలిపురం, ఎల్‌బీనగర్ డివిజన్ లలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఎల్బీనగర్ చౌరస్తా నుంచి కొత్తపేట చౌరస్తా వరకు కొనసాగింది.అదేవిధంగా వనస్థలిపురం నుంచి హాయత్ నగర్ వరకు సైకిల్ తో వెళ్లారు.ఈ సందర్భంగా ఏసీపీ కష్ణయ్య,కాశి రెడ్డి లు మాట్లాడుతూ పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు ప్రజల కోసం శ్రమించి విధి నిర్వహణలో అసువులు బాసారని కొనియాడారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలందరూ తమకు సహకరించినప్పుడే శాంతిభద్రతను కాపాడేందుకు వీలవుతుందని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రజలు సహకరించినప్పుడే నేరాలను అదుపు చేసేందుకు నేరస్తులను పట్టుకునేందుకు వీలవుతుందన్నారు.ప్రజలు కూడా పోలీసులలో భాగమే అని అన్నారు. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని భావించి సంఘవిద్రోహుల ఆట కట్టించేందుకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నివేళలా అందుబాటులో పోలీసులు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం, హాయత్ నగర్,ఎల్బీనగర్,మీర్ పేట,చైతన్య పురి,నాగోల్, సరూర్ నగర్,అబ్దుల్లా పూర్ మెట్ ఇన్‌స్పెక్టర్లు, సరూర్ నగర్ మహిళ ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

నాలాలు, ఫ్లై ఓవర్‌ల నిర్మాణం వేగవంతం చేయాలి

- ఎక్కడ నాలాలు,ఫ్లై ఓవర్లు అవసరమో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలి
- 90 రోజుల వాటర్ హార్వెస్టింగ్ ప్రోగ్రాం
- అపార్ట్మెంట్‌లలో ఇంకుడు గుంతల పై అవగాహన కల్పించాలి..
- నగరంలో వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉండకుండా చర్యలు తీసుకోవాలి
- జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్‌ల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్‌ఎంసీలో పెండింగ్‌లో ఉన్న నాలలు,ఫ్లై ఓవర్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జీహెచ్‌ఎంసీ ఎస్ఆర్డీపి, ఎస్ఎన్డీపీలో ప్రాజెక్ట్ భాగంగా చేపట్టిన ఫ్లై ఓవర్లు, నాలాల నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నుంచి ప్రజల ఇబ్బందులను తగ్గించడానికి నగరంలో ఎస్ఆర్డీపిలో భాగంగా 48 ఫ్లై ఓవర్ లను ప్రారంభించింది. ఈ ఫ్లై ఓవర్ ద్వారా ట్రాఫిక్ సిగ్నల్ అవైడ్ చేయడానికి, సమయాన్ని, ఫ్యూయల్‌ను ఆదా చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్ఆర్డిపి వర్క్‌లో భాగంగా జీహెచ్‌ఎంసీకి సంబంధించి 42 వర్క్ కాగా 6 ఫ్లై ఓవర్‌లు ఆర్ అండ్ బి, హెచ్ఎండీఏ కి చెందినవి అందులో ఇప్పటికే 36 పనులు పూర్తయ్యాయని చీఫ్ ఇంజనీర్ అధికారులు మంత్రి దష్టికి తీసుకొచ్చారు. ఎన్‌హెచ్‌లో భాగంగా నిర్మిస్తున్న అంబర్‌పేట ఫ్లై ఓవర్, ఉప్పల్-నారపల్లి నిర్మాణం కొనసాగుతున్నాయని తెలిపారు. అందుచేత పెండింగ్‌లో ఉన్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అరంఘర్ వయ శాస్త్రిపురం మధ్య నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు చివరి దశలో ఉండడంతో డిసెంబర్ లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎన్డీపీ లో భాగంగా నగరంలో నాలాల ద్వారా మురుగు నీటి వ్యవస్థ తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చించారు.పెండింగ్ లో ఉన్న నాలాల పై ఆరా తీశారు. వచ్చే వర్షాకాలం సీజన్ లోపు వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఫ్లై ఓవర్‌లు, కొత్త నాళాలు అవసరమైన చోట ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీలో మాత్రమే కాకుండా పరిసర ప్రాంత మున్సిపాలిటీ లలో బడంగ్ పెట్, జల్పల్లి, మీర్పేట్ తదితర కోర్డినేట్ చేసుకొని పెండింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. రైల్వే డిపార్ట్మెంట్ కడుతున్న అండర్ పాస్‌లు తదితర పనులు సీఎస్‌డీపీఎల్ 11కేవీ /33కేవీ పనులపై విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే తన దష్టికి తీసుకురావాలని సూచించారు. సీఆర్ఎంపీ రోడ్లలో భాగంగా జీబ్రా క్రాసింగ్ లైన్ సైనెడ్ బోర్డులు ఇతర రోడ్డు మార్కింగ్ లు ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చెయించాలని కొత్త రోడ్లు అవసరం ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి దష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం నగరంలో 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 50 స్ట్రక్చర్స్ నిర్మించాల్సి ఉన్నప్పటికీ మొదటిదశ చేపట్టిన రైన్ వాటర్ హార్వెస్టింగ్ 18 ప్రాంతాల్లో 23 సంపులు పనులు ఎంత వరకు వచ్చాయి వాటి పురోగతి పై ఆరా తీశారు. కొన్ని నాళాల ద్వారా నీరు నేరుగా మూసిలోకి పోకుండా భూగర్భంలోకి ఇంకే విధంగా ప్రయత్నాలు చేయాలని దాని ద్వారా భవిష్యత్ లో వాటర్ సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఇప్పటికే 90 రోజుల వాటర్ హార్వెస్టింగ్ ప్రోగ్రాంలో భాగంగా పెద్ద పెద్ద అపార్ట్మెంట్ లలో ఇంకుడు గుంతలు నిర్మించుకునేల ప్రజలకు అవగాహన కల్పించాలనీ సూచించారు. భావితరాలకు నీటి వనరులు అందించే సామాజిక బాధ్యతను అందరూ పాటించాలన్నారు. నగరంలో ఎక్కడ పెండింగ్ పనులు ఉన్న వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జీహెచ్‌ఎంసీ ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ ఎం. దేవానంద్, ఎస్ఎన్‌డీపీ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, చీఫ్ ఇంజనీర్ మైంటనేన్స్ భాస్కర్ రెడ్డి ఆరు జోన్ల ఎస్‌సీ లు తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయా అధికారులకు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత ఆర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 88 విన్నపాలు రాగా అందులో అత్యధికంగా హౌసింగ్/లేక్స్ విభాగానికి 43, టౌన్ ప్లానింగ్ 23, ట్యాక్స్ సెక్షన్ 8, ఈ.ఎస్.సి 3, ఎల్.డబ్ల్యు.ఎస్, ఎఫ్.ఏ, శానిటేషన్ విభాగాలకు 2 చొప్పున, సి.ఎం అండ్ హెచ్.ఓ, ఎలక్ట్రికల్, ఎస్టేట్స్, వెటర్నరీ, హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.ఎస్.బి విభాగాలకు ఒకొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 89 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, యాదగిరి రావు, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సత్యనారాయణ, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ గంగాధర్, చీఫ్ వెటర్నరీ అధికారి డా.అబ్దుల్ వకీల్ ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వెంగళరావు నగర్‌లోని పార్కు స్థలాన్ని హైడ్రా కమిషనర్, ఐజీ రంగనాథ్ పరిశీలించారు. వెంగళరావునగర్-మోతీనగర్ మార్గంలోని పార్కు కబ్జాకు గురైందని స్థానికుల హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దాంతో సోమవారం పార్కు స్థలాన్ని హైడ్రా కమిషనర్ పరిశీలించారు. నలంద స్కూల్‌కు చేరువలో ఉన్న 9800 చదరపు గజాల స్థలం పార్కుకోసం కేటాయించారని, అది తమదంటూ కొంతమంది ఆక్రమించారని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఆక్రమణలు తొలగించి ఈ స్థలం జీహెచ్‌ఎంసీకి చెందినదిగా బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు హైడ్రా కమిషనర్‌ను కోరారు. ఈ క్రమంలో రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, హైడ్రా అధికారులతో పాటు స్థానికుల సమక్షంలో హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సరైన పత్రాలను తీసుకుని వస్తే విచారించి, ఆ స్థలం పార్కుకోసం కేటాయించారా లేదా ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు వ్యక్తులదా అనేది నిర్ధారిస్తామని రంగనాథ్ వివరించారు.

ప్రపంచాన్ని శాసిస్తున్న విజ్ఞాన విప్లవం

నవతెలంగాణ-ఓయూ

విజ్ఞాన విప్లవం ప్రపంచాన్ని శాసిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. ఒక్కో శతాబ్దానికి ఒక్కో ప్రత్యేకత ఉందన్న ఆయన ప్రస్తుత 21వ శతాబ్దం ఆధునిక, సాంకేతిక విజ్ఞాన అభివద్ధికి కేంద్రంగా నిలిచిందని తెలిపారు. "ఆధునిక మేధో విజ్ఞానం-భారతీయ జ్ఞాన వ్యవస్థల మూలాలు, పునరుద్ధరణ" అనే అంశంపై సోమవారం ఓయూలో ప్రొఫెసర్ జి. రాంరెడ్డి దూరవిద్యా కేంద్ర ఆడిటోరియంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేసిన మూడు రోజుల జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాంకేతికత అనే పదం కొత్తగా వచ్చిందేమీ కాదని భారతీయ మూలాల్లోనే ఉందని గుర్తు చేశారు. దేశంలో నేటికీ అనేక సమస్యలున్నాయని, వాటి పరిష్కారం దిశగా విజ్ఞానాన్ని వినియోగిస్తే భారత్‌కు ప్రపంచంలో ఎదురేలేదని స్పష్టం చేశారు. విద్యా సామాజిక బాధ్యతగా ప్రతి అధ్యాపకుడు, పరిశోధకుడు సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. కాలం విసిరే సవాళ్లు కొత్త అవకాశాలను సష్టిస్తాయని కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం అభిప్రాయపడ్డారు. కొవిడ్ విద్యావ్యవస్థలో నూతన ఒరవడులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సాంకేతికత భవిష్యత్తు విద్యావిధానాన్ని సమూలంగా మార్చేస్తుందని ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవటం ద్వారా ప్రతి అధ్యాపకుడు ఇందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్య కేవలం ఉద్యోగావకాశాలకు మాత్రమే పరిమితం కాదని వ్యక్తి సమగ్ర వికాసానికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించడానికి, భారతీయ నాలెడ్జ్ సిస్టమ్స్ (ఐకెఎస్) అధ్యయనాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఓయూ సిద్ధంగా ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ ఉన్నత విద్యారంగాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు ఉన్నత విద్యామండలితో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. బలమైన విద్యావ్యవస్థను నిర్మించడంలో నైపుణ్యం కలిగిన విద్యావేత్తల ఆవశ్యకతను అఖిల భారతీయ రాష్ట్రీయ షైక్షిక్ మహాసంఘ్ ప్రధాన కార్యదర్శి, గుంతా లక్ష్మణ్ జీ నొక్కిచెప్పారు. ఐకేఎస్‌లో ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఐకేఎస్ తాత్విక, శాస్త్రీయ ఔచిత్యంపై తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ రాణి సదాశివ మూర్తి కీలకోపన్యాసం చేశారు. ఆధునిక విద్యావ్యవస్థలో భారతీయతను చేర్చటం, భారత దేశ విద్యావారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరాన్ని విద్యాభారతి శిక్షా సంస్థాన్ ఉపాధ్యక్షుడు మురళీ మనోహర్ వివరించారు. భారతీయ జ్ఞాన వ్యవస్థ ఐకేఎస్ లో పొందుపరిచిన విజ్ఞానాన్ని పునరుజ్జీవింపజేయాలని ఎన్‌సీటీఈ-ఎస్ఆర్‌సీ మాజీ సభ్యులు ఆచార్య గంటా రమేష్ కోరారు. మూడురోజుల పాటు జరిగే ఈ జాతీయ సదస్సు డైరెక్టర్లు ఆచార్య రవీంద్రనాథ్ కె. మూర్తి, ఆచార్య టి. మణాళిని అతిథులకు స్వాగతం పలికారు.

ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం మానుకో కేటీఆర్


- యాదవ సేన చైర్మెన్ కట్టెల శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

యాదవుల సదర్ సమ్మేళనం ప్రభుత్వం తరుపున నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో తెలంగాణ యాదవ సేన హర్షం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. యాదవ సేన చైర్మెన్ కట్టెల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి పీజీ రోడ్‌లోని ఆయన నివాసం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రుల వద్దకు ఈ డిమాండ్ తీసుకుని వెళ్లినా ఎవరు స్పందించలేదన్నారు. రేవంత్‌రెడ్డి యాదవుల డిమాండ్ గుర్తించి స్పందించడం పట్ల యాదవ సమాజం మొత్తం ఎంతో రుణపడి ఉందన్నారు. నగర అభివద్ధి కోసం సీఎం ఎంతో కృషి చేస్తుంటే కేటీఆర్ అడ్డుపడుతున్నాడని, రాజకీయాలు చేసే సమయంలో చేయాలని కానీ ప్రతిదాన్ని రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు. జన్వాడ ఫామ్ హౌజ్‌లో కేటీఆర్ బావమరిది ఇచ్చిన పార్టీలో డ్రగ్స్, విదేశి మద్యం, క్యాసినో చిప్స్ లాంటివి దొరికితే దాన్ని కేటీఆర్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల కోసం నియోజకవర్గంలో తిరిగి పనిచేయాల్సిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అక్కడికి వెళ్లి రాద్ధాంతం చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తుంటే దాన్ని అడ్డుకునేలా బీఆర్ఎస్ నాయకులు గందరగోళం సష్టిస్తూ ప్రజల దష్టి మరల్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ గౌస్, యాదవ సేన ప్రతినిధులు నీలం శ్రీనివాసయాదవ్, పెండ్యం శ్రీనివాసయాదవ్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, డేగల శ్రీనివాసయాదవ్, బోయిన కిషన్ యాదవ్, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ బీసీ గర్జనను విజయవంతం చేయండి



నవతెలంగాణ-హాయత్ నగర్

నవంబర్ 3న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని పలువురు బీసీ నేతలు పిలుపునిచ్చారు.సోమవారం ఎల్.బీ.నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మిర్యాలగూడ బీసీ గర్జన పోస్టర్‌ను పలువురు బీసీ నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ రంగంలో తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ గర్జనను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. పభుత్వ ఉద్యోగాల కల్పనలో బీసీల కు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, దీని వెనుక దాగి ఉన్న కుట్రలను చేధించాలని పలువురు ఈ సందర్భంగా కోరారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లతో ఒకవైపు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు జీవో 29 తీసుకొచ్చి బీసీలకు ఉన్నత ఉద్యోగాలు దక్కకుండా అనేక కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలు రాజకీయ రంగంపై పట్టు సాధించుకోకపోవడంతోనే విద్యా ఉద్యోగ ఆర్థిక రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బీసీలు రాజకీయాల్లో రాణించాలని అందు కోసం రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, రాష్ట్ర ఇన్‌చార్జి కెవి గౌడ్, బి సి కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీసమాఖ్య అధ్యక్షులు ఎస్.దుర్గయ్య గౌడ్, ఓబీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ అవ్వరు వేణు కుమార్, బీ సీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పదవి విరమణ సభ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఓయూ ఎన్జీవోఎస్ మాజీ అధ్యక్షులు యోల్లోజు మధుకర్ రాజ్ పదవి విరమణ సభను ఓయూ ఎన్‌జీఓఎస్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉస్మాని విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ హోమ్‌లో ఓయూ మాజీ తుంటియా ఎన్జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఓయూ వీసీ కుమార్ ముల్గారం, విశిష్ట అతిథులుగా మాజీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ చోల్లేటి గోపాల్ రెడ్డి, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పప్పుల లక్ష్మీనారాయణ, యూజీసీ డీన్ ప్రొ. గడ్డం మల్లేష్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేని ముజీబ్, టీఎన్‌జీఓ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు ,హైదరాబాద్ అధ్యక్షుడు, శ్రీనివాస్ యాదవ్, కష్ణ యాదవ్ , అక్బర్ బేగ్, రాకేష్ ,నాగరాజా రావు, ఎస్ .విజయ్ కుమార్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సేవల రారాజ్..

మధుకర్ రాజ్ ఒక అంకితం భావం కలిగిన నేత. ఉద్యోగుల హక్కుల కోసం గళ మెత్తి ఎంతో మంది ఓయూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు స్ఫూర్తిని నింపారని ఓయూలో ఆయన శిష్యులే ఉద్యోగ సంఘాల ప్రతినిధులుగా కొనసాగుతున్నట్టు అతిథులు చెప్పారు. ఎన్‌జీఓఎస్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడుగా విశిష్ట సేవలు అందించినట్టు చెప్పారు. ఆయన సమయ స్ఫూర్తి, వాక్ చతుర్యం, విషయ అవగాహన ,డ్రాఫ్టింగ్ అండ్ నోటింగ్ మెళుకువలు ఉపయోగించి ఉద్యోగ సంఘాలకు వెన్నుముఖ గా నిలిచారన్నారు. మహిళా ఉద్యోగులకు ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పించారని కొనియాడారు.



రైతు కుటుంబానికి చేయూత

నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

బాటసింగారం రైతుసేవా సహకార సంఘం పరిధిలోని ఇనాంగూడ గ్రామానికి చెందిన సంఘం సభ్యులు /రైతు మారగోని లింగమయ్య 2021లో మృతి చెందారు. ఈ మేరకు మతి చెందిన రైతు లింగమయ్య భార్య మారగోని యాదమ్మకు బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేసి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమ అభివద్ధి కోసం సహకార సంఘం నిరంతరం కషి చేస్తుందన్నారు. రైతులకు అన్నివిధాలుగా సహకారం అందించడానికి సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జక్కుల ఐలేష్, మాజీ సర్పంచ్ అంతటి ఊషయ్య, నాయకులు వడ్డేపల్లి సతీష్, గ్రామస్తులు, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధుయాష్కీగౌడ్‌ను కలిసిన ఎరుకల నాంచారమ్మ బస్తీ వాసులు

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఎరుకల నాంచారమ్మ బస్తీలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఖాళీగా ఉన్న ఇండ్లను స్థానికంగా నివాసం ఉంటున్న తమకు కేటాయించాలని మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు మహిళలు సోమవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను కలిసి కోరారు. 15 ఏండ్లకుపైగా తాము ఎరుకల నాంచారమ్మ బస్తీలో నివాసం ఉంటున్నామని తెలిపారు. తమకు ఇక్కడే అన్ని రకాల సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఇండ్లను కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 288 ఇండ్లు నిర్మించగా దాదాపు 25 ఇండ్లను ప్పటికే కేటాయించారని.. మిగిలిన వాటిని తమకు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులతో మాట్లాడిన మధుయాష్కీ స్థానికంగా ఉన్న వారందరినీ గుర్తించి వారికే ఇండ్లు దక్కేలా లిస్టు రెడీ చేయాలన్నారు. ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపును ప్రారంభించగానే స్థానికంగా ఉన్న వారికి కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రజావాణికి 71 ఫిర్యాదులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డీఆర్‌ఓ హరిప్రియతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 71 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

అమోయ్ అక్రమాలపై విచారణ జరిపి న్యాయం చేయండి

• మధురానగర్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్

నవతెలంగాణ - బంజారా హిల్స్

ఐఏఎస్ స్థాయి అధికారి అమోయ్ కుమార్ తమ స్థలాలను ప్రయివేట్ బిల్డర్స్‌కు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ వారికి సహకరించారని మధురానగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధి హరి ఆంజనేయులు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టి అన్నారం గ్రామంలోని సర్వే నంబర్ 108, 109, 110, 111లో సుమారు 70.39 ఎకరాల భూమి ఉందని, స్థల యజమానులు మద్ది సత్యనారాయణ రెడ్డి, మద్ది బాల్‌రెడ్డి 1978లో అప్పటి గ్రామపంచాయతీలో అప్రూవల్ పొందిన స్థలానికి 1980లో ఎంపీ రంగాచారి అనే వ్యక్తికి పవర్ ఆఫ్ అథారిటీ ఇచ్చారని తెలిపారు. ఆ వెంచర్‌లో



1980 నుంచి 2005 సంవత్సరాల మధ్య సుమారు 800 మంది ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. అందుకు సంబంధించిన అన్ని పన్నులు ప్రభుత్వానికి కడుతున్నారన్నారు. 2005లో కొందరు అధికారుల, ప్రజాప్రతినిధులు వచ్చి ఈ స్థలం తమది కాదంటూ వాదించారని, దీంతో కోర్టును ఆశ్రయించగా 2009లో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అంతేకాకుండా 2012లో తహసీల్దార్ వద్ద ట్రిబ్యునల్లో పిటీషన్ వేశామని, ప్రస్తుతం ఆ కేసు నడుస్తుందన్నారు. 2020లో అమోయ్ కుమార్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో తమ ప్లాట్లను ట్రిబ్యూనల్‌లో ఉన్న కేసును, తమ వద్ద డాక్యుమెంట్లను పరిగణంలోకి తీసుకోకుండా ఆమ్మోద బిల్డర్స్‌కు ఇవ్వటం ఎలా సాధ్యం అన్నారు. ప్రస్తుతం తమ సొంత ప్లాట్లను తాము చూసుకోలేని పరిస్థితి నెలకొందని, సదరు బిల్డర్స్‌కు సంబంధించిన వారు గుండాలతో తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారితో ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో లక్ష్మారెడ్డి సత్యనారాయణ, రాంభూపాల్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెటాలియన్ పోలీసుల సస్పెన్షన్స్ రద్దు చేయాలి

• డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని బెటాలియన్ పోలీసులపై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్స్‌ను రద్దు చేసి, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు హస్మిబాబు, కార్యదర్శి జావీద్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్పెషల్ బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన పనిభారం పెంచే జీవోను రద్దు చేయాలని ఆందోళనలు నిర్వహించారని, ఆందోళన చేసిన వారిపై, వారి కుటుంబసభ్యులపై నిర్బంధాలు ప్రయోగించి సస్పెన్షన్లు చేయడం సరైందికాదని వారు తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోతో టీజీఎస్పీ సిబ్బందికి పనిభారం పెరగడంతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ మనోవేదనకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నిర్బంధాలు ఆపి.. స్పెషల్ బెటాలియన్ పోలీసుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. సస్పెన్షన్లు రద్దుచేయాలనీ, సచివాలయం పరిధిలో విధించిన ఆంక్షలు ఎత్తి వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కన్నా.. ఈ ప్రభుత్వం ఎక్కువ నిర్బంధం పెడుతుందని వారు విమర్శించారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

'మూలికలతో అపారమైన ప్రయోజనాలు'

నవతెలంగాణ-సిటీబ్యూరో

తైల పాక విధిలో ఉపయోగించే మూలికలు అపారమైన ప్రయోజనాలను అందిస్తాయి అని డాక్టర్ వోరా తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'మాడు ఆరోగ్యానికి, శిరోజ వద్ధికి, వెంట్రుకలు బలంగా ఉండేందుకు తోడ్పడుతాయి. ఆయుర్వేద మూలికలైన ఉసిరి, భంగరాజ్, బ్రాహ్మి, వేప, కలోంజి, యష్టిమధులను సాధారణంగా కొబ్బరి ఆధారిత నూనెలో కలుపుతారు. వాటి లక్షణాలను సంరక్షించడానికి ఉష్ణోగ్రతను జాగ్రత్తగా నియంత్రిస్తారు. ఈ ప్రక్రియ వల్ల నూనె తలకు లోతుగా పోషణనిస్తుంది, జుట్టు మూలాలను బలపరుస్తుంది, పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇన్ఫెక్షన్స్ నుంచి రక్షిస్తుంది" అని అన్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డీవోల బదిలీ

జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)గా జి.ముకుందరెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్డీవోలు కె.మహిపాల్, ఆర్.దశరథ్ సింగ్‌లను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చేవెళ్ల ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న పి.సాయిరాంను సికింద్రాబాద్ ఆర్డీవోగా, సీసీఎల్‌లో అసిస్టెంట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న కె.రామకృష్ణను హైదరాబాద్ ఆర్డీవోగా నియమించారు. అలాగే మహబూబ్‌నగర్ భీమా ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న జి.ముకుంద రెడ్డిని హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు.

సుజాత బృంద కూచిపూడి నాట్య మనోహరం





నవతెలంగాణ-కల్చరల్

వచ్చెను అలమేలు మంగా అన్నమయ్య కీర్తనను పద ముద్రలు అభినయంతో ప్రముఖ నాట్య గురువు సుజాత బలిజేపల్లి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. మాదాపూర్ శిల్పా రామంలో సిద్ధ కృష్ణ కూచిపూడి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమి నిర్వహణలో మాసాంతపు కార్యక్రమాల్లో భాగంగా సుజాతా మూర్తి శిష్య బృందం నాట్య ప్రదర్శన జరిగింది. ఆమె శిష్య బృందం గాయత్రి, లలిత శ్రియ, సుభద్ర, శాన్విత‌నీయ నాయర్ లక్ష్మి ప్రియ, అధ్య స్వాగతం కృష్ణా, భో శంభోతో పాటు చివరగా తిల్లన్నతో ముగించి వీక్షకులకు కనువిందు చేశారు.

గో సంజీవిని విజ్ఞాన వంత సమాచారం



ప్రముఖ ప్రవచకర్త చాగంటి కోటేశ్వరరావు

నవతెలంగాణ-కల్చరల్

గో సంజీవిని గోవు సంబంధిత విజ్ఞాన సమాచారం సంపుటి రూపంలో వెలువరించి రైతు నేస్తం పబ్లికేషన్స్ ఉత్తమ కార్యం చేశారని ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర రావు అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై గో సంజీవిని ఆంగ్ల సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన చాగంటి సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. అవును గో మాత అని అమ్మకు సమంగా భావించటం భారతీ య సంస్కృతిలో భాగం అన్నారు గో ఆధారిత ఉత్పత్తులతో ఆరోగ్యం లభిస్తుందని గోశాల నిర్వాహకులు, గో సేవకులు, గోవుల మధ్య తిరిగే వారు నూతన ఉత్తేజంతో శాంతి సహనం కలిగి ఉంటారని ఆయన చెప్పారు. రైతు నేస్తం పబ్లికేషన్ అధినేత వై.వెంకటేస్వర రావు మాట్లాడుతూ.. సంపుటిని భారతీయ అన్ని భాషల్లో ప్రచురిస్తాం అని తెలిపారు.

క్రీడలకు 'కాంటినెంటల్' ప్రోత్సాహం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంటినెంటల్ హాస్పిటల్ క్రీడలను ప్రోత్సాహించేందుకు హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్‌కు అధికారిక స్పాన్సర్‌షిప్‌గా ప్రకటించింది. సోమవారం హాస్పిటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మెన్ డాక్టర్ గురు ఎన్.రెడ్డి, డైరెక్టర్ రఘు ఎన్.రెడ్డి, హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ సీఈఓ ధ్రువ్ సూద్, హెడ్ కోచ్ తంగ్‌బోయి సింగ్‌టో కెప్టెన్ అలెక్స్ సాజీ కాంటినెంటల్ లోగో ఉన్న కొత్త జెర్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురు ఎన్.రెడ్డి మాట్లాడుతూ "ప్రతి క్రీడాకారుడు ఒక్కో సీజన్‌లో సగటున రెండు గాయాలకు గురవుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. దీని ఫలితంగా 25 మందితో కూడిన జట్టుకు ఏటా దాదాపు 50 గాయాలు సంభవిస్తాయి. మనం తరచుగా చూసే గాయాలు కండర జాతులు, స్నాయువు బెణుకులు, కాన్ట్యూషన్‌లు, వెయ్యి గంటల ఎక్స్‌పోజర్‌కు 6.6 గాయాలు సంభవిస్తాయి.

గతేడాది 50శాతం కంటే ఎక్కువ మంది ఆటగాళ్లు శిక్షణ, మ్యాచ్‌ల సమయంలో కనీసం ఒక గాయానికి గుర య్యారు. ఈ సంఖ్యలు తక్షణ, అధునాతన సంరక్షణ అవసరాన్ని చెబుతున్నాయి. హైడ్రోథెరపీ, రోబోటిక్ నడక శిక్షణ, స్పోర్ట్స్ మెడిసిన్-శిక్షణ పొందిన వైద్యుల బృందం వంటి ఆర్థో సర్వీస్‌లు హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్‌తో కలిసి, ఆరోగ్యం, అథ్లెటిక్ ఎక్సలెన్స్ ప్రమాణాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. డాక్టర్ రఘు ఎన్.రెడ్డి మాట్లాడుతూ "విటానోవా ప్రారంభం అధునాతన రికవరీ సౌకర్యాలు, క్రీడలకు సంబంధించిన గాయాలకు నిపుణుల సంరక్షణను అందించడానికి సిద్ధంగా ఉంది. "బలమైన, ఆరోగ్యకరమైన అథ్లెటిక్ కమ్యూనిటీని పెంపొందించడానికి హెచ్‌ఎఫ్‌సితో భాగస్వామిగా ఉన్నందుకు మేం సంతోషిస్తున్నాం" అని తెలిపారు.

నేడు ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ 2024- ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ 1:3 లిస్టులోని అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నేడు(మంగళవారం) నిర్వహించనున్నట్టు హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాంపల్లిలోని ఎల్బీస్టేడియం ఎదుట గల మోడల్ ఆలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటల నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని డీఈవో చెప్పారు.

1:3 అభ్యర్థుల జాబితాను dcebhyderabad.webnode.in వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు తెలిపారు. అభ్యర్థులు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, అన్ని సర్టిఫికెట్లు ఒరిజినల్, జిరాక్స్(గెజిటెడ్ అటెస్టెడ్) కాపీలతో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని డీఈవో కోరారు.

పలువురు అధికారుల బదిలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి నుంచి పలువురు అధికారులు బదిలీ అయ్యారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపట్టింది. ఈ మేరకు జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిగా పని చేస్తున్న కృష్ణారెడ్డి భువనగిరి ఆర్డీఓగా బదిలీ కాగా.. ఆయన స్థానంలో పోస్టింగ్ కోసం ఎదరు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలత వచ్చారు. కీసర ఆర్డీవోగా పని చేస్తున్న వెంకట ఉపేందర్‌రెడ్డి సిరిసిల్ల ఆర్డీవోగా బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో జిల్లా పరిశ్రమల శాఖ భూసేకరణ అధికారిగా పని చేస్తున్న సైదులు కీసర ఆర్డీవోగా వచ్చారు. హనుమకొండ కలెక్టర్ పీఏగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ కె.శంకర్‌కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్‌ఏ), ఇండస్ట్రీస్‌కు వచ్చారు. జెడ్పీసీఈఓగా పనిచేస్తున్న దిలీప్ కుమార్ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మెన్‌గా బదిలీ అయ్యారు.

వేటూరి పాటలు సాహితీ సౌరభాలు



నవతెలంగాణ-కల్చరల్

వేటూరి పాటలు సాహితీ సౌరభాలు ప్రతి పాట ఒక వజ్రం అని బీసీ కమిషన్ విశ్రాంత చైర్మెన్ డాక్టర్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై స్వర కల్యాణి ఆర్ట్స్ నిర్వహణలో 'ఇది నా ప్రియ నర్తన వేళ' శీర్షికన వేటూరి సుంధర రామ్మూర్తి రచించిన సినీ గీత గానం జరిగింది. స్వర కల్యాణి స్వర భాస్కర్ రామ లక్ష్మి జయరాం, జ్యోతి, లత తదితరులు వేటూరి పాటలు మధురంగా ఆలపించారు. నాట్య గురువు నీహారిక శిష్య బృందం నైనిక కిరణ్ తదితరులు ఆరిగిరి నందిని దుర్గా స్తుతిని మనోహరంగా నర్తిచారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యతిథిగా డాక్టర్ కృష్ణ మోహన రావు పాల్గొని కళా కారులును అభినందించారు. వేదిక పై కిన్నెర రఘురాం, శశి బాల, రఘురాం, బద్రినాథ్, శేఖర్, రామచంద్రరావు, రాధాకృష్ణ, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT MULUGU
O.P.NO. 15 OF 2023

Between :
Surpur Shyam ...Petitioner
AND
V. Pavan kumar & others ...Respondents

NOTICE

TO,
1. V. Pavan kumar, s/o Sobanadri, aged major, occu; Driver of the crime vehicle, R/o H.No. 1-8-518/16/2/1, Street No.9 Chikkadapally, Hyderabad.
2. V. Raja Rajeshwari, w/o Pavan Kumar, Occu; Owner of the crime vehicle, R/o H.No. 1-8-518/16/2/1, Street No.9 Chikkadapally, Hyderabad. (Respondent No.1&2)

Please take notice that the above O.P., filed by the petitioner against you and others for grant of compensation on account of injuries in Motor vehicle Accident and the said case is posted on 11-11-2024 for your appearance. Therefore, you are hereby ordered to appear before the said Court on the above said date at 10-30 A.M., either in person or through an Advocate, Filing which the matter will be decided expert.

// By Order of the Court //
MEKALA ASHOK
Advocate-MULUGU
Cell : 9908912166

CHANGE OF NAME

My Previous Name Was **SAYYED ZAREENA ASIF** Now I Have Changed My Name To **ZAREENA,** R/o.9-140/1 Shanthi Nagar, Ghatkesar, Dist-K.V.Rangareddy. 501301.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:: MALKAJGIRI
O.S.No.646 of 2023

Between:
Smt.C.M.Archana ...Plaintiff
AND
Smt.Anupama & Another ...Defendant

To,
D1.Smt. ANUPAMA, W/o. Sri. P.Srikanth, R/o.Flat No.204, H.No.23-78/9, Devi Apartments, RK Nagar, Malkajgiri, Hyderabad – 500 047.

Please take notice that the above suit is filed by the plaintiff for partition and the case is posted to 21-11-2024 for your appearance. If you fail to appear in the above said Hon'ble Court on the above said day at 10:30 A.M., in person or thorough Advocate, the case will be decided in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
P.SRINIVAS REDDY
Advocate
Flat No.105, First Floor, Pragathi Heaven Apartments, Peerzadiguda Hyderabad-500 039
Phone:7032939767

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:: MALKAJGIRI
O.S.No.649 of 2023

Between:
Smt.C.M.Archana ...Plaintiff
AND
Smt.Anupama & 2 Others ...Defendant

To,
1.Smt.ANUPAMA, W/o.Sri. P.Srikanth, D/o.Late. C.R.Manoharan, R/o. Flat No. 204, H.No.23-78/9, Devi Apartments, RK Nagar, Malkajgiri, Hyderabad – 500 047.
2.Sri.P.SRIKANTH, S/o.Sri. P.Satyanarayana Swamy, R/o.Flat No.204, H. No. 23-78/9, Devi Apartments, RK Nagar, Malkajgiri, Hyderabad-500 047.
3.Sri.P.SRINATH, S/o.Sri. P.Satyanarayana Swamy, R/o. H.No.32-75/1/B, Plot No.49, Sainik Nagar, Rythu Bazar, Neredmet, Ramakrishnapuram, Hyderabad-500 056.

Please take notice that the above suit is filed by the plaintiff for eviction and mesne profits and the case is posted to 21-11-2024 for your appearance. If you fail to appear in the above said Hon'ble Court on the above said day at 10:30 A.M., in person or thorough Advocate, the case will be decided in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
P.SRINIVAS REDDY
Advocate
Flat No.105, First Floor, Pragathi Heaven Apartments, Peerzadiguda Hyderabad-500 039
Phone:7032939767

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGRI DISTRICT. AT: MALKAJGIRI
I.A.NO.983 OF 2023
IN
O.S.NO.277 OF 2021

BETWEEN:
K.Amarender Reddy .....PETITIONER/PLAINTIFF
AND
Smt.Vegesna Gayatri Devi ...RESPONDENT/DEFENDANT

To
Smt.Vegesna Gayatri Devi, W/o. Haranadha Raju Vegesa, Age: 51yrs, Occ: Business, R/o.H.No. 124, Osmania University Teachers Colony, Sainikpuri, Kapra, Hyd ...RESPONDENT/DEFENDANT

The petitioner/plaintiff has filed the above IA vide I.A.No.983 of 2023 against the Respondent herein seeking the relief of Restoration of the above suit and the said Interim Application vide I.A No. 983 of 2023 was posted to 02.12.2024 for your appearance. The Respondent is hereby directed to appear before this Hon'ble Court on the above said date i.e., 02.12.2024 at 10.30 A.M. either in person or through counsel, failing which the matter will be decided as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
S.NAGESH REDDY
ADVOCATE
Flat No. 101 & 102, Saai Priya Apartments, Jaffar Ali Bagh, Somajiguda, Hyderabad - 500 082.
Ph. 040-2330 3350

PASSPORT LOST

I, JAMAKAYALA NITESH RAJ S/o JAMAKAYALA ASHOK RAJ Age:25 R/o 1-1-476/1 Beside Surya Towers New Bakaram Gandhi Nagar Hyd-500080. My original Passport lost while house shifting to Mallapur on 21-9-2024 **PASSPORT :U6739217.** If any one found **Cont: 9951468602**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-cum-XI JUDICUAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR.
O.S.NO.626 OF 2024

BETWEEN:
Vudutha Laxmi & 2 others ...PLAINTIFFS
And
THE THASILDAR, Rajendranagar Mandal & ALL CONCERNED ...DEFENDANTS

NOTICE

The Plaintiffs no.1 to 3 had filed the above suit seeking Hon'ble court to declare them as the legal heirs of Sri Late Vudutha.Sadanandam who expired on 07/06/2024. The Hon'ble Court was pleased to order for publication of this notice to all the concerned who are interested or having any objections to appear in the above suit and the matter is posted to 08.11.2024 at 10.30 a.m. and therefore the suit related interested persons may appear before the Hon'ble Court either personally or through counsel otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.AYYAPPA REDDY
ADVOCATE
Flat no. 302, Mailika's Mukunda, Apartment, Pragathi colony, Mailardevpally, Rajendranagar, R.R (dist), Telangana.500005.
Ph.no. 8686582758

IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUKATPALLY
O.S.NO. 651 OF 2022

BETWEEN:
Sri Allavarapu Venugopal ...PETITIONER / PLAINTIFF
AND
Smt. Alla Bhulakshmi& Ors. ...DEFENDANTS/RESPONDENTS

To
1.Smt. Alla Bhulakshmi w/o Late A.Srinivas Reddy, aged about 42yrs, Occ: Housewife.
2.Alla Sai Sushmanth Reddy s/o Late A.Srinivas Reddy, aged about 24 yrs, Occ: Self Employed Both are R/o Plot No.73, Sri Laksmi Nilayam, Flat No.401, HMT Satavahana Nagar, Kukatpally, Hyderabad.

Please take the notice that you the above named Smt. Alla Bhulakshmi and Alla Sai Sushmanth Reddy,are here by informed that Sri Allavarapu Allavarapu Venugopal had filed the above Suit for Specific Perfor mance against you along with IA No.1090 of 2024 and the main suit along with the I.A. No 1090 of 2022 is coming for appearance on 21-11-2024 in the court of the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally. You are here by directed to appear in this court in person or by a pleader duly instructed on the 21st day of November, 2024 at 10.30 O' clock before the above court i.e., Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kukatpally and submit your grievances.

// BY ORDER OF THE COURT //
M/S.G.SHANTI
Advocates
Near Kukatpally New Courts Complex, Ambedkar Nagar, Kaithalapur, Hyderabad, Telangana-500 081
DIAL: +91 98496 19000.
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF HON'BLE 1st JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS, AT: SECUNDERABAD
O.S.No.844 OF 2024

BETWEEN: -
Mallarapu Srilatha ...PLAINTIFF
AND
The Thasildar, Mandal Revenue Officer Secunderabad Mandal & Another, ...DEFENDENTS

NOTICE

1.The Thasildar, Mandal Revenue Officer Secunderabad Mandal, Secunderabad, West Marredpally, Telangana-500026
2. All Concerned ...DEFENDENTS

Please take notice that the Plaintiff filed above Suit in O.S.No.844/ 2024, against the Defendants, for declaring Plaintiff as Legal heir of Late. Mallarapu Saraswathi Bai, before this Hon'ble court and the said case is posted on 26-11-2024 for any objections the concerned persons shall be directed to appear before this Hon'ble Court or through any Counsel on the above said date at 10.30. A.M. failing which the case will be heard and determined as per the law

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/
M/s.V.Venkata Kumar, B.Bupesh Vardhan, B.Kumar, G.Eshwar, G. Sreenivasulu,
Advocates
Office: B9, F1 & F2, MIG Qrts, S.R.Nagar, Hyderabad-38.
Ph:9391370321, 9347204395

CHANGE OF NAME

My Previous Name Was **ASIFMIYA SHARIFMIYA SAYYAD** Now I Have Changed My Name To **SAYYED ASIF** R/o.9-140/1 Shanthi Nagar, Ghatkesar, Dist-K.V.Ranga reddy.501301

CHANGE OF NAME

I, ZEBA ASIF SAYYAD (Old Name), R/o.H.No.9-144/1, Shanthi Nagar, Ghatkesar Muncipal/Mandal Medchal-Malkajgiri Dist-501301, Now I Have Changed **My Name as ZEBA ASIF SAYYED** (New Name)

PASSPORT LOST

I, SYED HUSSAIN SADATH S/o. SYED NUSRATH, aged about 65yrs, Address:-1-6-663/1/2/3, S.K Taskeen Apartment 5th floor flat no.501, Daira Market, Zamistanpur MUSHEERABAD, HYDERABAD, TELANGANA, 500020.**I lost my ORIGINAL PASSPORT BEARING No.A4397502,** I was proceeding in Auto on 17-10-2024 around 5pm from Bowenpally to Musheera bad to my residence

---

IN THE COURT OF THE HON'BLE IInd ADDL JUNIOR CIVIL JUDGE-cum-XIII JUDUCIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR.
O.S.NO.573 OF 2024

BETWEEN:
M G Chandrakala & 3 others ...PLAINTIFFS
A N D
1.V.Jagadeswar
&
2.THE THASILDAR, Rajendranagar Mandal
3.ALL CONCERNED ...DEFENDANTS

NOTICE

The Plaintiffs no.1 to 4 had filed the above suit seeking to declare them as the legal heirs of Sri Late M.G KISHAN who expired on 28/04/ 2021. The Hon'ble Court was pleased to order for publication of this notice to all the concerned who are interested in above matter or have any objections to appear in the above suit and the matter is posted to 18.11.2024 at 10.30 a.m. and therefore the suit related interested persons may appear before this Hon'ble Court either personally or through your authorized counsel otherwise the matter will be adjudicated in due process of Law by declaring as the plaintiff no.1 to 4 as his Legal heirs of Late M.G Kishan for below Suit scheduled property.

Scheduled of Property:
All that the property admeasuring 85 Sq yards, on plot no.49 part, bearing H.no: 2-4-49/A, with built area of 200 Sq ft in RCC in Sy no.18/5, which is situated at upperpally village, Rajendranagar mandal, RangaReddy District and bounded by:
NORTH: 30 Feet Wide Road.,
SOUTH: NEIGHBOURS.
EAST: H.NO. 2-4-117/2 OF PRAKASH REDDY.
WEST: WESTERN PART OF HNO:2-4-49/A PART.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
B. SREENIVASULU
ADVOCATE
H.No. 2-2-66, Upperpally, Rajendranagar (m), R.R(D), Telangana, Pin: 500048.
Ph. 7416124637.

IN THE COURT OF HON'BLE XIX TH JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.5990 OF 2023

BETWEEN:
Smt.R.Vijaya Lakshmi and others ...Plaintiff
AND
Sri.Jonna Kunti Ramesh Kumar & Others ...Defendants

To
D2.Smt.V.Ramalakshmi W/o.Sri. V.Kutumba Rao, Aged about 78yrs Occ: House hold, Resident of Flat No.104, Sai Vihar Apartment, Maruyhinagar, Chaitanyapuri, Hyderabad.
D3.Smt.Y.Prabhavathi W/o.Late Sri Y.Dattatreyulu, Aged about 75yrs, Occ: House hold, Resident of 52, C-180, Sachivalayanagar, Vansasthalipuram, Hyd-500 070.
D4.Sri.M.Vidya Sagar S/o. T.V.Ramanaiah, Aged about 55yrs, Occ: Advocate, Resident of H.No. 16-11-20, Block-A, Saleemnagar colony, Malakpet, Hyd-500070.

Please take notice that the Plaintiffs herein have filed the above suit against you seeking preliminary decree that the Plaintiffs are entitled to 1/6th share and the Defendant No.1 to 5 are also entitled to 1/6th share each in the suit schedule property. before the court of the Hon'ble XIX Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on 13-11-2024. Therefore you are hereby directed to appear before the said court on 13-11-2024 either in person or through an advocate at 10:30 A.M or else the matter will be decided ex-parte

//BY ORDER OF THE COURT//
Sd/-
K.SRINIVASA RAO
M.KIRAN BABU
Advocates
H.No.3-6-69/B/13, Plot No.92 Sri Giri Nilayam, 2nd Floor, Avanthinagar Basheerbagh, Hyderabad-29. Ph: 040-40021552
Cell: 9848511569.

'మీర్‌పేట్' కమిషనర్‌గా రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేసిన చంద్రశేఖర్ ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెప్మా జిల్లా ఏడీ బాధ్యతలు నిర్వహిస్తున్నా రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ సోమవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో చంద్రశేఖర్ నెల రోజుల పాటు సెలవుపై వెళ్లిన సమయంలో, జిల్లెలగూడ గ్రామ పంచాయితీ తర్వాత మున్సిపాలిటీ కమిషనర్‌గా ఆయన పనిచేశారు.

'బడంగ్‌పేట్' కమిషనర్‌గా సరస్వతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా పి.సరస్వతి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బడంగ్‌పేట్ కమిషనర్‌గా ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న జి.రఘు బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో సరస్వతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా నూతన కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధుల,జిల్లా ఉన్నతాధికారుల సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ అభివద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.





హయత్‌నగర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో దుమ్ము, మట్టి..

- కాంట్రాక్టర్ పట్టించుకోవట్లేదని విమర్శలు

నవతెలంగాణ-ఎల్‌బీనగర్

హయత్ నగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో ఇటీవల రెనోవేషన్ పనులు నిర్వహించారు. అందులో పాల్‌సీలింగ్ వేశారు. 15 రోజుల క్రితం ఆ పనులు పూర్తి కాగా అప్పటి నుంచి ఆ సెక్షన్ దుమ్ము, ధూళితో నిండిపోయి ఉంది. కాంట్రాక్టర్ దుమ్ము, ధూళిని తొలగించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. దుమ్ము ధూళి తొలగించాలని జీహెచ్‌ఎంసీ సిబ్బంది కోరినా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని తెలిసింది.

టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో పేరుకపోయిన మట్టిని శుభ్రం చేయకపోవడంతో 15 రోజులుగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది దుమ్ములో కూర్చొని పనులు చేస్తున్నారు. అధికారులు గత 15 రోజులుగా దుమ్ము ధూళిలో మాస్క్ లు పెట్టుకొని పనులు నిర్వహిస్తున్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో టౌన్ ప్లానింగ్ సెక్షన్ పూర్తిగా అపరిశుభ్రత నెలకొన్నదని సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది శుభ్రం చేసుకోవాలని తేల్చి చెప్పడంతో అధికారులు ఏమి చేయలేకపోతున్నారు. అయితే జీహెచ్ఎంసీ సిబ్బంది రోజువారీగా సెక్షన్లను శుభ్రం చేసే వారు. కావున కాంట్రాక్టర్ చేసిన పనులకు కాంటాక్ట్ బాధ్యత వహించి శుభ్రం చేయాలని సిబ్బంది కోరుతున్నారు. సిబ్బందికి కాంట్రాక్టర్ మధ్య టౌన్ ప్లానింగ్ సెక్షన్ అపరిశుభ్రంగా నెలకొన్నది. ఇంకెంతకాలం దుమ్ముధూళిలో కూర్చుని పనులు చేయాలని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించిన ఇంజినీరింగ్ అధికారులు సెక్షన్ ను ఏ రోజుకు ఆరోజు శుభ్రం చేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ ఏ మాత్రం పటించు కోలేదు. అయితే ఇంజినీరింగ్ అధికారులు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించి తమ పని అయిపోయిందని వదిలేశారని విమర్శలు వస్తున్నాయి. అధికారులు దుమ్ము ధూళిలో ఎలా పనిచేస్తారని ఆలోచన చేయడం లేదు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ పూర్తిగా డస్ట్‌తో నిండి పోయింది. విజిటర్స్ టౌన్ ప్లాంట్ సెక్షన్‌కు వెళ్లాలంటే ఆ దుమ్ము ధూళిని చూసి భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే టౌన్ ప్లానింగ్ సెక్షన్‌ను శుభ్రపరిచి విజిటర్స్‌కు సిబ్బందికి సౌకర్యంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని అధికారులు కోరుతున్నారు.



కుమారుడు మృతి విషయం తెలియక దీనావస్థలో అంధ దంపతులు..



మృతదేహం (ఇన్‌సెట్‌లో ప్రమోద్ ఫైల్‌ఫోటో)

అంధ వృద్ధ దంపతులు

- మానవత్వాన్ని చాటుకున్న నాగోల్ సీఐ సూర్య నాయక్

నవతెలంగాణ- నాగోల్

మూడు రోజుల క్రితం కుమారుడు చనిపోయాడు. అయితే కంటి చూపు లేని వద్ధ దంపతులకు ఈ విషయం తెలియలేదు. దాంతో మూడు రోజులపాటు తిండి, నీళ్లు లేక.. పలకరించేవారు కరువై మృతదేహం నుంచి వచ్చే దుర్వాసనతో దీనావస్థ స్థితిలో మగ్గిపోయారు. విషయం తెలుసుకున్న నాగోల్ సీఐ ఏ సూర్య నాయక్, ఇతర పోలీసు సిబ్బంది వారిని అక్కున చేర్చుకొని తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ హృదయ విదారక ఘటన

వివరాల్లోకి వెళ్తే.. నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురి కాలనీ బ్లైండ్స్ కాలనీలో నివాసం ఉండే రమణ, శాంత కుమారి అనే వద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ప్రదీప్ తన కుటుంబ సభ్యులతో మరొకచోట ఉండడంతో చిన్న కుమారుడు ప్రమోద్(30)తో కలిసి వారు ఉంటున్నారు. చిన్న కుమారుడుకు వివాహమైనప్పటికీ భార్య వదిలిపెట్టడంతో మద్యానికి బానిసయ్యాడు. మద్యానికి బానిసయినప్పటికీ తల్లిదండ్రులకు మాత్రం తానే అండగా ఉంటూ వారి ఆలనా పాలన చూసుకునేవాడు. మద్యానికి బానిసైన ప్రమోద్ మద్యం మత్తులో గత మూడు రోజుల క్రితం చనిపోయాడు దీంతో ఇంట్లో అంధులైన తల్లిదండ్రుల కుమారుడు చనిపోయిన విషయం గుర్తించ లేకపోయారు. వారు పిలిస్తే ఎవరికి వినిపించలేదు. ఓవైపు వద్ధాప్య దశ, మరోవైపు అంధులు కావడంతో వీరికి ఎవరు సహకరించలేక అచేతన స్థితిలో కొడుకు చనిపోయిన సంగతిని గుర్తించలేకపోయారు.దీంతో గత మూడు రోజులుగా కుళ్ళిన శవంతో ఇంట్లో నుండి దుర్వాసన రావడం తో స్థానికుల నుండి సమాచారాన్ని అందుకున్న నాగోల్ సీఐ ఏ సూర్య నాయక్, ఎస్సై శివ నాగ ప్రసాద్‌ను తన బందంతో సంఘటన స్థలాన్ని సందర్శించారు. వెంటనే ఇంటి తలుపులు తొలగించి ఇంట్లో ఒకవైపు ఆకలితో మరోవైపు భరించలేని కంపు వాసనతో దీనావస్థ స్థితిలో ఉన్న వద్ధ దంపతులను బయటికి తీసివారికి కావలసిన ఆహార పదార్థాలను మంచినీటిని అందించి అక్కున చేర్చుకొని తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. దంపతులకు స్నానం చేయించి భోజనం ఏర్పాట్లు చేశారు.

అనంతరం వృద్ధులతో మాట్లాడుతూ వారి కుటుంబ వివరాలను తెలుసుకొని వారి చిన్న కొడుకు ప్రమోదు చనిపోయాడని తెలియజేస్తూ మృతదేహాన్ని పోస్టుమార్టంకు ఆస్పత్రికి తరలించారు. మరో కొడుకును పిలిపించి వద్ధ దంపతులను అప్పజెప్పారు. వృద్ధ దంపతుల పట్ల పోలీసులు అంత కృషి చేస్తున్నా పరిసరాల వారు అటువైపు చూడకపోవడం గమనార్హం ఈ మేరకు వృద్ధ దంపతుల కుమారుడు ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- మలక్ పేట్ ఎక్సైజ్ సీఐ గోపాల్



నవతెలంగాణ-చంపాపేట్

మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మలక్ పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ హెచ్చరించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. దీపావళి పండుగ నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు మలక్ పేట్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలకు తావు లేకుండా గట్టి నిఘా పెట్టామన్నారు. ఇటీవల చేపట్టిన తనిఖీల్లో హసేన్ డ్రగ్స్ 130 గ్రామ్స్ సీజ్ చేశారమన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం, ఇతర దేశాల నుండి ఎగుమతి దిగుమతి చేసిన మద్యపానం ఇతర దేశాల నుంచి అమ్మకాలు చేసినా, ఓల్డ్ హౌసెస్, ఫంక్షన్ హాల్, ఫామ్ హౌస్, కోళ్ల ఫారంలో, కిరణా షాపులో ఇంట్లో డంపు చేసిన గాని బెడ్ రూంలో దాచిపెట్టిన గానీ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సారా, గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అమ్మినా, నిల్వ చేసినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, మద్యం విక్రయిస్తున్నట్టు తెలిస్తే.. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ మద్యం, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని గుర్తించడానికి 'వేరిట్' యాప్‌లో చెక్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎన్.డి.పి. పనులు పూర్తి సత్పలితాలిస్తున్నాయి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీ నగర్

ఎస్.ఎన్.డి.పీ. పనులు పూర్తి సత్పలితాలిస్తున్నాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. లింగోజిగూడా డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీ, చుట్టుపక్కల పరిసరాల్లో ఎమ్మెల్యే సోమవారం పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి కాలనీ నందు ఇండ్లలోకి, రోడ్డు మీదకు వరదనీరు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. వరదనీరు రాకుండా ఉండడానికి అధికారులతో పలు దఫాలుగా చర్చించి ఎస్.ఎన్.డి.పీ. డ్రైన్స్ నిర్మించి నట్టు చెప్పారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉందన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో మరికొన్ని ఎస్.ఎన్.డి.పీ.పనులు చేపట్టి పూర్తి స్థాయిలో వరదముంపు నుంచి విముక్తి కలిగిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివద్ధే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తిలక్ రావు,సుజిత్,చిత్రం సాయి,దిలీప్ పాల్గొన్నారు.



ఆక్రమణ భూమి స్వాధీనం

నవతెలంగాణ -అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని సుర్మాయిగూడ గ్రామ రెవిన్యూ సర్వే నెం. 128/1లో అక్రమణకు గురైన 25 గుంటల ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో కడ్డీలు వేసి అక్రమించడంతో అట్టి కడ్డీలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వ భూములు అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సర్వేయర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పీలకు కనీస వేతనాలను అమలు చేయాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వి. రమ

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో మహిళా సంఘాలతో అర్ పి.లుగా పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనాలను పెంచాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వి. రమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బాలాపూర్ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్ అధ్యక్షతన ఆర్పీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంజులతో కలిసి వారు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలతో ఆర్పిలుగా పనిచేస్తున్న మహిళా కార్మికులకు కనీస వేతనం రూ.6వేల నుంచి రూ. 26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆర్.పిలకు పీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ ఉద్యోగ భద్రత ఐడీ కార్డు, హెల్త్ కార్డులను వెంటనే ప్రభుత్వం ఇవ్వాలన్నారు. 6 నెలల నుంచి పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను మున్సిపల్ పరిధిలో సర్వే చేసి ఐడీ సేకరిస్తారని, బడంగ్ పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి మహిళా కార్మికులకు తక్షణమే ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కమిటీ సభ్యులు, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్ పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడాలోని 24వ డివిజన్ విశాఖ నగర్, ఆర్ వి ఆర్ కాలనీలకు సంబంధించిన సీసీ రోడ్ల నిర్మాణం పనులను స్థానిక కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డితో కలిసి మేయర్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతిరెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బడంగ్ పేట్ 23వ డివిజన్ మారుతి నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బొల్లపల్లి కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మంద మల్లమ్మ జంక్షన్ అభివృద్ధికి రూ 1.10 కోట్లు మంజూరు

నవతెలంగాణ - హస్తినాపురం

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో హస్తినాపురం డివిజన్‌ను మరింతగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని మంద మల్లమ్మ జంక్షన్ అభివద్ధి కోసం రూ 1.10 కోట్లను మంజూరు చేయించిన నేపథ్యంలో అట్టి ఫుట్ పాత్ నిర్మాణ పనులను ఏ.ఈ మల్లికార్జున్ గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.జంక్షన్ ల వద్ద వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా చూడాలని, నిర్మాణ పనులలో నాణ్యమైన మెటీరియల్‌ను వాడి పారదర్శకంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ నిర్మాణపనులను వీలైనంత తొందరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా కార్యాచరణ రూపొందించామన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ఆదర్శవంతమైన డివిజన్ గా హస్తినాపురంను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. వారితో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్థానికులు సుంకరి రమేష్ గౌడ్ ఉన్నారు.

పండుగ కానుకగా చీరల పంపిణీ



నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీకి చెందిన ఆడపడుచులకు సోమవారం కిచ్చెనగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)... దీపావళి కానుక పేరుతో పార్టీ మైనార్టీ చైర్మెన్ యూసుఫ్ ఖాద్రీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, పేదలకు అన్నదానం, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి తో పాటు పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పేదలకు మానవతా దకృథంతో సరుకులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త, కార్పొరేట్ సంస్థలు పండుగలకు వథా ఖర్చులు చేయకుండా... సమాజానికి మానవతా హదయంతో సేవా కార్యక్ర మాలు చేస్తే పేదరికం పోతుందన్నారు. తనతో పాటు ఇతర నాయకులతో వస్త్రాలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రంథపాలకుడు అవార్డు గ్రహీతకు సన్మానం



నవతెలంగాణ-హాయత్ నగర్

రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథపాలకుడు అవార్డు గ్రహీత డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్‌కు కళాశాల విద్యకళాశాల స్టాఫ్ క్లబ్ తరపున ఆత్మీయ అభినందన సభలో కళాశాల అధ్యాపకులు సోమవారం హాయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సన్మానం చేశారని స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్న ప్రభ మాట్లాడుతూ దుర్గాప్రసాద్ కు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం ఎంత సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ సమాచార సేవలను టెక్నాలజీ ద్వారా ఎల్లప్పుడూ విద్య, పోటీ పరీక్షల సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని అందచేయటం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుని, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యా లయాలలో, పోటీ పరీక్షలలో తొందరగా జీవిత నిర్మాణం చేసుకుంటున్నారని తెలిపారు. కళాశాలలో గ్రంథాలయ సేవలు విద్యార్థులు వినియోగించుకోవాలని, తద్వారా అకాడమిక్ పోటీ పరీక్షల్లో రాణించవచ్చని చెప్పారు. గ్రంథాలయ సేవలను స్టాఫ్ క్లబ్ ద్వారా, అధ్యాపకులు అభినందించారు.వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిరా,

అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. నరసింహ, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ యాదగిరి రెడ్డి, నరసింహ, డాక్టర్ .నాగరాజు, డాక్టర్ శ్రీపతి నాయుడు, డాక్టర్ శశిధర్, మక్లా, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ గీత, డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ యాదగిరి, విద్యాసాగర్, డాక్టర్ అనిత, డాక్టర్ అవేష్ మొహుయుద్దీన్, అన్ని విభాగాల అధ్యాపకులు , వివిధ కళాశాల గ్రంథ పాలకులు డాక్టర్ అమరేందర్ రెడ్డి, డాక్టర్ మంజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్‌ఎఫ్

- కాంగ్రెస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

అర్హులైన పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ సేవలు ఆపన్న హస్తం లాంటిదని,వాటి సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కాంగ్రెస్ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. డివిజన్‌లో నివాసం ఉంటున్న కే.వెంకటేశ్వర్లు ఆనారోగ్య సమస్యల కారణంగా బాదపడుతున్న తరుణం లో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో అతనీకి మంజూరైన రూ 30 వేల ఎల్.ఓ.సి చెక్కును శశిధర్ రెడ్డి వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని, పేదలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందని తెలిపారు.



విజయం ఒకరి సొత్తు కాదు. సాధించాలనే తపన, ప్రోత్సహించే కుటుంబం ఉండాలే గానీ ఎంతటి సాహసాలు చేసైనా ప్రపంచం ముందు మనమేంటో నిరూపించుకోవచ్చు. ఆ కోవకే చెందుతారు ఆడ్రియానా బ్రౌన్లీ. అభిరుచి, అంకితభావం, పట్టుదల ఒక దగ్గర చేరితే ఏమవుతుంది? అపూరూప విజయం అవుతుంది. కానీ ఆమె సాధించినది చారిత్రక విజయం. చిన్నతనం నుండే పెద్ద పెద్ద పర్వతాలు ఎక్కి చరిత్ర సృష్టించాలని కలలు కన్నది. తన కలలను నిజం చేసుకునేందుకు తన బాల్యాన్నే త్యాగం చేసింది. 23 ఏండ్లకే ప్రపంచంలోని 14 ఎత్తైన పర్వతాలను అధిరోహించిన, అతి పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించిన ఆమె పరిచయం నేటి మానవిలో...

ప్రతి సవాలు విలువైనదే...



లండన్‌లో పుట్టి పెరిగిన బ్రౌన్లీకి చిన్నప్పటి నుంచి ఎత్తైన పర్వతాలను అధిరోహించిన వారి గురించి తెలుసుకోవడం అంటే ఎంతో ఇష్టం. తన తండ్రి పర్వతారోహకుడు. పర్వతారోహణకు సంబంధించి అనేక విషయాలు ఆయన కూతురితో పంచుకునే వాడు. అలా తండ్రి చెప్పే ఒళ్లు గగుర్పొడిచే విషయాలను వినడమంటే ఆమెకు అమితమైన ఆసక్తి. ఎనిమిదేండ్ల వయసులో పర్వతారోహకుడైన తండ్రి నుంచి ప్రేరణ పొందింది బ్రౌన్లీ.

ఆక్సిజన్ లేకుండా...

పెద్ద పర్వతాలు అధిరోహించి పెద్ద పేరు తెచ్చుకోవాలని చిన్నతనం నుండే కలలు కనేది. అప్పటి నుండే శిక్షణ మొదలుపెట్టింది. ఇరవై ఏండ్ల వయసులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడంతో ఆ కల సాకారం అయింది. ఆక్సిజన్ లేకుండా గాషెర్బ్రమ్ 1కు చేరుకున్న అతిపిన్న వయస్కురాలిగా, కే2 శిఖరాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కురాలిగా రికార్డ్ సృష్టించింది. చైనాలోని 8,000 మీటర్ల ఎత్తులో ఉన్న పిషాపాంగ్మా పర్వతాన్ని అధిరోహించడం ద్వారా 14 శిఖరాల అధిరోహణను పూర్తి చేసింది. నిర్మలమైన ఆకాశం సాక్షిగా, సూర్యోదయం వెలుగులో పిషాపాంగ్మా పర్వతం దగ్గరకు చేరుకోగానే బ్రౌన్లీ భావోద్వేగానికి గురైంది. 'శిఖరానికి చేరుకోకముందే నా లక్ష్యం నెరవేరబోతుంది అనే ఆనందంలో ఏడ్వడం మొదలు పెట్టాను' అంటూ ఆ క్షణాలను గుర్తు చేసుకుంది.

త్యాగాల సమాహారం

బ్రౌన్లీ సాధించిన చారిత్రక విజయం కేవలం సంఖ్యకు సంబంధించినది కాదు. అంకిత భావాన్ని, నిబద్ధతను ప్రతిఫలించే అపురూప విజయం అది. పర్వతారోహణ అనేది అభిరుచి మాత్రమే కాదు, త్యాగాల సమాహారం. పర్వతారోహణపై దృష్టి పెట్టిన బ్రౌన్లీ టీనేజ్ సంతోషాలకు దూరమైంది. తన కలను సాకారం చేసుకోవడానికి యూనివర్సిటీకి దూరమైంది. వ్యక్తిగత విజయాలపై మాత్రమే బ్రౌన్లీ దృష్టి పెట్టలేదు. పర్వతారోహణ విషయంలో యువతను ప్రోత్సహించడానికి, వారు తమ కలలను సాకారం చేసుకునే విషయంలో సహకరించడానికి నడుం కట్టింది.

శిక్షణ కూడా చాలా ముఖ్యం

'సాహసం మంచిదేగానీ దుస్సాహసం తగదు' అంటున్న బ్రౌన్లీ ఎంతో మంది పర్వతారోహకులను దగ్గర నుంచి చూసింది. వారి గురించి పూర్తిగా అధ్యయనం చేసింది. వారిలో ఉత్సాహమే కనిపిస్తుంది. శిక్షణ లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. 'సాహసాల పేరుతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం నాకు తెలుసు. పర్వతారోహణ పేరుతో సాహసాలకు దిగే కొద్ది మందికి ప్రాథమిక విషయాల్లో కూడా అవగాహన లేదని తెలుసుకున్నాను. ఉత్సాహమే కాదు శిక్షణ కూడా చాలా ముఖ్యం. అనుభవం లేని పర్వతారోహకులను ఎత్తైన శిఖరాలను అధిరోహించడానికి అనుమతించరాదు. వారు తమ ప్రాణాలతో పాటు ఇతరులకు ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. ఎత్తైన శిఖరాలను అధిరోహించడానికి ప్రయత్నించే పర్వతారోహకులు ముందుగా చిన్న పర్వతాలను అధిరోహించేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి' అంటుంది బ్రౌన్లీ. 'ఎప్పుడూ పర్వతాల గోలేనా' అని బ్రౌన్లీని స్నేహితులు వెక్కిరించేవారు. అయితే ఆమె అలాంటి వెక్కికరింపులను ఎప్పుడూ పట్టించుకోలేదు.

'జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవడానికి నచ్చిన మార్గాన్ని ఎంచుకోవచ్చు. ఆ లక్ష్యం మీకు ప్రత్యేకమైనది కావచ్చు. ఇతరులకు వింతగా అనిపించవచ్చు' అంటుంది బ్రౌన్లీ. ఒక పర్వతానికి మరో పర్వతానికి సంబంధం ఉండదు. ప్రతి పర్వతం తనదైన సవాళ్లు విసురుతుంటుంది. 'ప్రతి సవాలు విలువైనదే' అంటున్న ఆడ్రియానా బ్రౌన్లీ భవిష్యత్‌లో మరిన్ని సాహసాలు చేసేందుకు ప్రణాళిక రూపొందించుకుంటుంది. ■





ఎన్ని షాంపూలు వాడినా...

తలపై దురద, చుండ్రు అనే రెండు సమస్యలు ప్రతి ఒక్కరినీ వేధించేవే. చుండ్రుకు ప్రధాన కారణం జుట్టులో ఉండే మురికి. ఇది కాకుండా, జుట్టు రంగు, ఒత్తిడి, ఫంగల్ ఇన్ఫెక్షన్, ఆందోళన లేదా పేలు కూడా చుండ్రుకు కారణం కావచ్చు. అదే సమయంలో, తల దురద వ్యాధిని సెబోరోహెయిక్ డెర్మటైటిస్ అని పిలుస్తారు, ఇది అధిక చుండ్రు వల్ల వస్తుంది.

వింటర్ సీజన్‌లో స్కాల్ప్‌లో డ్రైనెస్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని నివారించుకోవాలంటే తలకు నూనె రాయండి లేదా తలపై బాగా మసాజ్ చేయండి. ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా దురద వస్తుంది. మీరు తల దురద సమస్యతో ఇబ్బంది పడుతుంటే కొన్ని ఇంటి చిట్కాలతో ఈ సమస్యను వదిలించుకోవచ్చు.

నిమ్మరసం

నిమ్మరసంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు ఉన్నాయి. దీన్ని కాటన్ బాల్‌తో తలకు పట్టించి 10-15 నిమిషాలు అలాగే ఉంచి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి ఒకటి లేదా రెండు సార్లు చేస్తే తల దురద నుంచి ఉపశమనం కలుగుతుంది.

కొబ్బరి నూనె

కొన్నిసార్లు దురదకు చర్మం పొడిగా ఉండటం కూడా ఒక కారణం. కొబ్బరి నూనె తలకు అద్భుతమైన మాయిశ్చరైజర్. దీన్ని వేడి చేసి తలపై మసాజ్ చేయాలి. వీలైనంత సేపు అలాగే ఉంచి తర్వాత షాంపూతో కడగాలి. అలాగే కొబ్బరినూనెలో కొద్దిగా కర్పూరం మిక్స్ చేసి తలకు మర్దన చేయాలి. కర్పూర ప్రభావంవల్ల చల్లగా ఉంటుంది, దీని వల్ల దురదలు తగ్గి, ఎలాంటి ఇన్ఫెక్షన్ వున్నా నయమవుతుంది.

వంట సోడా

2-3 చెంచాల బేకింగ్ సోడా తీసుకుని నీటితో పేస్ట్ చేయాలి. దీన్ని తలకు పట్టించి 10-15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. బేకింగ్ సోడా ఒక యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ ఏజెంట్, ఇది స్కాల్ప్‌ను శుభ్రం చేస్తుంది. దురద తగ్గిస్తుంది.

ఉల్లిపాయ రసం

ఒక ఉల్లిపాయను తీసుకుని దాని రసాన్ని తీయండి. దీన్ని కాటన్‌తో తలకు పట్టించి కనీసం 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇది స్కాల్ప్ ఇన్ఫెక్షన్ నుండి కాపాడుతుంది, చికాకును తగ్గిస్తుంది.

పెరుగు

పెరుగుతో తలకు మసాజ్ చేయడం వల్ల కూడా కూడా తగ్గుతుంది. దీంతో జుట్టుకు మెరుపు వస్తుంది. మురికి దురదకు కారణమవుతుంది కాబట్టి స్కాల్ప్‌ను శుభ్రంగా ఉంచుకోవడం కూడా ముఖ్యం. ■

కులగణనలేకుండానే..

(మొదటిపేజీ తరువాయి)

సేకరణను ప్రారంభించేందుకు ఇప్పటికే సన్నాహాలు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే జనగణనలో కులగణనను చేర్చరు. బీహార్, మరికొన్ని రాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున వాటికి ముందు జనగణనపై ప్రతిపక్షాలు గళం విప్పకుండా చేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చిందని తెలిసింది. వాస్తవానికి 2021లోనే జనగణన ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కోవిడ్ కారణంగా అది వాయిదా పడింది. దేశంలో చివరిసారిగా 2011లో జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఆ తర్వాత ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం జనగణన చేయలేదు. మరోవైపు కులగణనపై కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం మోడీ ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తోంది. అయితే ప్రభుత్వానికి కులగణన జరిపే ఆలోచన ఏదీ లేదని, దానికి బదులు జనగణన జరుపుతుందని తెలుస్తోంది.

1881 నుండి భారత్‌లో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరుగుతోంది. 2011లో చివరిసారిగా జరిగిన జనాభా లెక్కల సేకరణ ప్రకారం మన దేశ జనాభా 121.1 కోట్లు. గత సంవత్సరం ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం భారత్ జనాభా 142 కోట్లకు చేరింది. తద్వారా చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. కాగా లోక్‌సభకు తదుపరి ఎన్నికలు 2029లో జరగాల్సి ఉంది. దానికి ముందే నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుందని ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. అందుకోసం ప్రభుత్వం ఓ కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఇప్పటి వరకూ దేశంలో 1952, 1963, 1973, 2002 సంవత్సరాలలో పునర్విభజన కమిషన్లు ఏర్పడ్డాయి.

వక్ఫ్ బిల్లుపై ప్రతిపక్షాల నిరసన

(మొదటిపేజీ తరువాయి)



జగదాంబిక పాల్ అధ్యక్షతన సోమవారం పార్లమెంట్‌లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమావేశం జరిగింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డు సమర్పించిన ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఎంపీలు ఆ సమావేశాన్ని వాకౌట్ చేశారు. ఢిల్లీ ప్రభుత్వ అనుమతి లేకుండానే.. ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ మీటింగ్‌లో ప్రజెంటేషన్ ఇచ్చారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, డీఎంకే ఎంపీ మహమ్మద్ అబ్దుల్లా, కాంగ్రెస్ ఎంపీలు నసీర్ హుస్సేన్, మహమ్మద్ జావెద్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సమావేశం నుంచి వాకౌట్ చేసి తమ నిరసన తెలిపారు. అనంతరం కొంత సమయం తరువాత ఎంపీలు తిరిగి సమావేశంలో పాల్గొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అనుమతి లేకుండానే వక్ఫ్ బోర్డు ప్రాథమిక నివేదికను పూర్తిగా మార్చేశారని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) కమిషన్, ఢిల్లీ వక్ఫ్ బోర్డు అడ్మినిస్ట్రేటర్ అశ్విని కుమార్‌పై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. ఈ సమావేశానికి టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ గైర్హాజరుతో గందరగోళం నెలకొంది. మరోవైపు వక్ఫ్ బిల్లుకు ప్రతిపాదించిన సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి సోమవారం జేపీసీకి లేఖ రాశారు. ఈ బిల్లుపై జేపీసీ ఢిల్లీ ప్రభుత్వం నుంచి స్పందన కోరింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని అతిశి ఈ బిల్లును 'అనవసరం, వ్యర్థం' అని పేర్కొన్నారు.గత మంగళవారం జరిగిన జేపీసీ సమావేశంలో టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ అన్‌పార్లమెంటరీ ప్రవర్తన ఆరోపణలపై ఒక్క రోజు సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అద్దాలు పగిలి కళ్యాణ్ బెనర్జీ చేతికి గాయమైంది. కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరెన్ రిజిజు ఆగస్టు 8న లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లును తీవ్ర వ్యతిరేకత, గందరగోళం మధ్య ప్రవేశపెట్టారు. ఈ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింల మత స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తోందని పేర్కొంటూ ప్రతిపక్షం ఏకకాలంలో బిల్లుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సుదీర్ఘ చర్చ అనంతరం ఏకాభిప్రాయం కోసం బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని కేంద్రం నిర్ణయించింది.

స్వతంత్ర మీడియాపై అక్కసు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించింది. మీడియా గొంతుకను అణచివేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక నేరాల పేరుతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది. 'మీడియాను అణచివేసేందుకు, బెదిరించేందుకు, దానిపై దాడి చేసేందుకు ఆర్థిక నేరాల అభియోగాలను దుర్వినియోగం చేయడం : సమీక్ష' పేరిట ఈ నివేదికను రూపొందించారు. మన దేశంలో న్యూస్‌క్లిక్ పోర్టల్ సహా స్వతంత్ర జర్నలిజంలో ఉన్న మీడియా సంస్థలపై జరిగిన ఎనిమిది వేర్వేరు దాడులను ఈ నివేదిక విశ్లేషించింది.

ఏం జరుగుతోంది?

స్వతంత్ర మీడియా, పాత్రికేయులు గళం విప్పకుండా చేసేందుకు వారిపై మనీ లాండరింగ్, పన్ను ఎగవేత, బ్లాక్‌మెయిల్, ఉగ్రవాదులకు ఆర్థిక సాయం, మోసం, అక్రమంగా విదేశీ నిధులు పొందడం వంటి ఆర్థికపరమైన అభియోగాలు మోపి వాటిని పాలకులు దుర్వినియోగం చేస్తున్నారు. ఆర్థిక నేరాల అభియోగాల ప్రభావాన్ని నివేదిక ప్రముఖంగా ప్రస్తావించింది. ఆర్థిక నేరాలు మోపి జైలుకు పంపే అవకాశం ఉంది. క్రిమినల్ చట్టానికి సంబంధించిన ఆర్థిక నేరాల విచారణ సుదీర్ఘ కాలం సాగుతుంది. విచారణ సమయంలో జైలు జీవితం గడపాల్సి వస్తుంది. భారీగా జరిమానాలు విధిస్తారు. ఈ పరిణామాలతో స్వతంత్ర మీడియా సంస్థ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. చివరికి మూతపడే పరిస్థితి వస్తుంది. ఈ విధంగా పాలక పక్షాలు మీడియా సంస్థలను అణచివేసేందుకు అందివచ్చిన అన్ని అవకాశాలనూ వినియోగించుకుంటాయి. ఇక్కడ మరో ధోరణి కూడా కన్పిస్తోంది. విచారణ సమయంలో మీడియా సంస్థలు, పాత్రికేయుల బ్యాంక్ ఖాతాలను స్తంభింపచేస్తారు. దీంతో వారు ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఆర్థిక నేరాలకు సంబంధించిన అభియోగాలను న్యాయస్థానాలలో సవాలు చేయడానికి చాలా ఖర్చు అవుతుంది. ఎందుకంటే ట్యాక్స్, క్రిమినల్ న్యాయవాదులను నియమించుకోవాలి. అకౌంటింగ్ నిపుణులు, న్యాయ కోవిదులను సంప్రదించాలి. అయితే అదంత తేలికైన విషయం కాదు. పైగా ఈ కేసులు వాదించే న్యాయవాదులపై కూడా దాడులు జరుపుతారు. పాత్రికేయులను నేరస్థులుగా చిత్రీకరించి వారికి ప్రజల మద్దతు లేకుండా చేయడానికి ప్రభుత్వాలు విశ్వప్రయత్నం చేస్తాయి. పాత్రికేయులు, మీడియా సంస్థల పేరు ప్రతిష్ఠలను దెబ్బతీయాలని చూస్తాయి. న్యూస్‌క్లిక్ ఉదంతంలో జరిగింది అదే.

నివేదికలో ఏముంది?

విమర్శకులుగా ఉంటున్న స్వతంత్ర మీడియా సంస్థల అణచివేతకు ఉగ్రవాద నిరోధక చట్టాలను ప్రయోగించడంపై నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. న్యూస్‌క్లిక్ ఉదంతమే దీనికి ఉదాహరణ అని తెలిపింది. మన దేశంలో ప్రధాన మీడియా సంస్థలు అధికార బీజేపీకి కొమ్ము కాస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్వతంత్ర మీడియానే ప్రధానంగా లక్ష్యంగా చేసుకుంటోంది. కాగా అజర్‌బైజాన్‌లోని అబ్జాస్ మీడియా, ఎల్ సాల్వెడార్‌లోని ఎల్ ఫరో, టాంజానియాలోని ఎరిక్ కబెండెరా, హాంగ్‌కాంగ్‌కు చెందిన జిమ్మీ లై, గ్వాటెమాలాలోని జోస్ రుబేన్ జమోరా, ఫిలిప్పీన్స్‌లోని మరియా రెస్సా, రాప్లర్, జార్జియాలోని నికా గ్వరామియా మీడియా సంస్థలను కూడా అక్కడి ప్రభుత్వాలు లక్ష్యంగా చేసుకొని వేధిస్తున్నాయని డబ్ల్యూఏఎన్-ఐఎఫ్ఆర్‌ఏ నివేదిక వివరించింది.

రేవంత్‌వి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్

- హామీల అమలు చేతగాకే ఇదంతా
- ఆయన మెదడులో విషం తప్ప విజన్ లేదు
- పాలనపై అవగాహన లేక రాష్ట్రాన్ని దివాళా తీయించారు : సీఎంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్(ప్రజల దృష్టిని మరల్చే రాజకీయాలు)కు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. సీఎం మెదడులో విషం తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన విజన్ లేదని ఆయన ఎద్దేవా చేశారు. పాలనపై అవగాహన లేక రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ...రేవంత్‌ది ప్రజా పాలన కాదనీ, అది ప్రజా పీడనని దుయ్యబట్టారు. ఇటీవల ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలనుబట్టి సీఎం వికృత రూపం బయటపడుతోందని విమర్శించారు. గత పదకొండు నెలల పాలనలో కాంగ్రెస్ సర్కారు ఏ ఒక్క వర్గానికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని అన్నారు. జిల్లాలన్నీ ధర్నాలతో అట్టుడికిపోతున్నాయని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రజా సమస్యల గురించి అడిగితే ముఖ్యమంత్రి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రణాళికలోని అంశాలను అమలు చేయని రేవంత్ సర్కార్... రాష్ట్రంలోని నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులను దారుణంగా మోసం చేసిందని వాపోయారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేస్తాం, పీఆర్సీ ఇస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఒక్క డీఏ ఇచ్చి దీపావళి చేసుకోమనటం విడ్డూరంగా ఉందన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎండగడుతున్నందుకే తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై, సీఎం రేవంత్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని హరీశ్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకుని సీఎం రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఫ్యామిలీ ఫంక్షన్‌ను తప్పుగా ప్రచారం చేస్తూ, రేవ్ పార్టీ జరక్కముందే జరిగినట్టు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ముఖ్యమంత్రి పూనుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

పేదల జోలికెళ్లం..

(మొదటిపేజీ తరువాయి)

నాలాలు కబ్జాకు గురికావడంతోనే భారీ నష్టం వాటిల్లిందని చెప్పారు. ఆయా రాష్ట్రాల్లోనూ హైడ్రా లాంటి సంస్థ రావాలని స్థానికుల నుంచి డిమాండ్ పెరిగిందన్నారు. తమ వద్దకు ఎన్నో ఫిర్యాదులు వచ్చాయన్నారు.ఇక్కడ మూసీ కూల్చివేతలకు హైడ్రాకు ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు అనుమతి లేని వాటిని లేదా ఇంతకు ముందే పర్మిషన్ రద్దయిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేసిందన్నారు. కొందరు హైడ్రా కూల్చివేతలను, మూసీ కూల్చివేతలను ఒకటిగా చేసి బూచీగా చూపిస్తున్నారని తెలిపారు. వేర్వేరు సంఘటనలను తీసుకొచ్చి ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళన కు గురిచేస్తున్నారని అభిప్రాయ పడ్డారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్నారు. ప్రభుత్వ స్థలాలు, పార్కుల కబ్జాలతోపాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన వాటిపైనే చర్యలు తీసుకున్నామన్నారు. పేదలు, సామాన్యులు నివాసముంటున్న వాటిని, అనుమతులున్న వాటి జోలికి వెళ్లబోమన్నారు. ప్రభుత్వం ఒక కటాఫ్ డేట్‌ను నిర్ణయిస్తే ఆ తేదీ తర్వాత ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చేస్తామన్నారు.చెరువుల సామర్థ్యాన్ని బట్టి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లను నిర్ధారిస్తామన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత ప్రజలు అన్ని పత్రాలతోపాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధులను పరిశీలించి ఫ్లాట్స్, ఇండ్లను కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.



లేఅవుట్‌లో ఖాళీ స్థలాలు, పార్కు స్థలాలపై దృష్టిపెట్టామని, కబ్జా అయిన వాటిని విడిపించి కాలనీ వారికి అప్పగిస్తామ న్నారు. ఇక ముందు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడితే బిల్డర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, త్వరలో ల్యాండ్ గ్రాబర్ చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోలేదన్నారు. కేవలం చెరువుల పరిధు ల్లోనే కొనుగోళ్లు ఆగాయని చెప్పారు. మిగతా చోట్ల జరగకపోవడానికి వేరే కారణాలు ఉండొచ్చన్నారు. రాష్ట్రంలో మిగతా చోట్ల జరిగే కూల్చివేతలతో హైడ్రాకు ఎలాంటి సంబంధమూ లేదని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన ప్రాంతం వరకే హైడ్రా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి కాపాడుతామన్నారు.

సైలెంట్ కాలేదు..

హైడ్రా సైలెంట్ కాలేదని..సాంకేతికపరంగా మరింత బలోపేతం అవుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సాంకేతికత ఆధారంగా ఒడిశాలో ప్రభుత్వ స్థలాలను కాపాడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోనూ సాంకేతికత పరంగా మరింత బలోపేతం చేసుకుని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపట్టినా, కబ్జా చేసినా అలర్ట్ వచ్చేలా వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా ఎస్.హరీశ్

(మొదటిపేజీ తరువాయి)

కమిషనర్‌గా టి.కె.శ్రీదేవి నియమితులయ్యారు. వీరితో కలిపి రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఆ వివరాలిలా ఉన్నాయి.

ఐఏఎస్ అధికారులు నారాయణరెడ్డి-రంగారెడ్డి కలెక్టర్‌గా, త్రిపాఠి-నల్లగొండ కలెక్టర్ , మంద మకరందు- సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్.కె. హనుమంతులు-పర్యాటకశాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ సంచాలకులుగా అదనపు బాధ్యతలు, శశాంక- రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్ , హరీశ్ - విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, వినయ్ కృష్ణారెడ్డి-ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ - వైద్యారోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. కె. చంద్రశేఖర్‌రెడ్డి-డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్.దిలీప్‌కుమార్-నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోని బాలదేవి- క్రీడాశాఖ సంచాలకులు (అదనపు బాధ్యతలు), కొర్రా లక్ష్మి-రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మికి అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు.

ఐఎఫ్ఎస్‌ల బదిలీలు

రాష్ట్రంలో ముగ్గురు ఐఎఫ్ఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎస్.క్షితిజ - ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ, సుభద్రా దేవి - జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్, జి.జ్ఞానేశ్వర్ - వికారాబాద్ డీఎఫ్ఓగా నియమితులయ్యారు.

రాష్ట్రంలో డిప్యూటీ,స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్లు ఉన్నారు. ఈ ఉత్తర్వులతో 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ బదిలీల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు ఉన్నారు.

ప్రయివేటు రంగంలో తొలి సైనిక విమాన ప్లాంట్

(మొదటిపేజీ తరువాయి)

ఇది. భారత్, స్పెయిన్ మధ్య భాగస్వామ్యం కొత్త దిశలో సాగుతోందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుతో రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతమవడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' మిషన్ వూపందుకుంటుందని పేర్కొన్నారు. ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఇరువురు నేతలు సందర్శించారు. నూతన భారతదేశంలో నూతన పని సంస్కృతిని ఈ ఫ్యాక్టరీ ప్రతిబింబిస్తోందని మోడీ వ్యాఖ్యానించారు. ఏ ప్రాజెక్టు సంబంధించినదైనా ఆలోచన నుండి అమలు వరకు భారత్ ఎంత వేగంతో పనిచేస్తుందో ఈ ఫ్యాక్టరీలో చూడవచ్చని అన్నారు. 2022 అక్టోబరులో ఈ ప్లాంట్‌కు పునాది వేశారు. ప్రాజెక్టుల విషయంలో అనవసరమైన జాప్యాలను పూర్తిగా నిర్మూలించడంపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. భారత్‌లో ఇంత పెద్ద ఎత్తున రక్షణ తయారీ జరుగుతుందని దశాబ్ద కాలం క్రితం ఊహించను కూడా ఊహించలేదన్నారు. టాటా ఎయిర్‌బస్ ఫ్యాక్టరీ వల్ల వేలాది ఉద్యోగాలు కొత్తగా వస్తాయన్నారు. 18వేల విమాన భాగాల దేశీయ తయారీకి ఈ ఫ్యాక్టరీ తోడ్పాటునందిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా చిన్న, మధ్య తరహా సంస్థలకు అపారంగా అవకాశాలు అందుతాయన్నారు. ప్రపంచంలోనే ప్రధాన విమాన కంపెనీలకు అవస రమైన విడి భాగాల ప్రధాన సరఫరాదారుల్లో భారత్ కూడా వుందన్నారు. ఎయిర్‌బస్ సి29 ఒక మోస్తరు రవాణా విమానం. దీన్ని తొలుత స్పెయిన్ ఏరోస్పేస్ కంపెనీ సిఎఎస్ఎ డిజైన్ చేసి నిర్మించింది. ప్రస్తుతం యురోపియన్ దేశాల ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్ డివిజన్‌లో భాగంగా వుంది. ఈ విమానాలను వైద్య పరమైన తరలింపులకు, విపత్తు సమయాల్లో, సముద్ర జలాల్లో గస్తీకి ఉపయోగిస్తారు.

భారత్ పర్యటనలో స్పెయిన్ ప్రధాని

స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ భారత్ పర్యటనలో భాగంగా సోమవారం తెల్లవారుజామున వడోదర నగరానికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి సోమవారం ఉదయం రోడ్‌షోలో పాల్గొన్నారు.

ఆగని మారణకాండ

వరుస వైమానిక, క్షిపణి దాడులతో దద్దరిల్లిన 'టైర్'

- ఇజ్రాయిల్ దాడిలో ఏడుగురు మృతి, 17మందికి గాయాలు
- నగరాన్ని కమ్మేసిన పొగ, దుమ్ము ధూళి
- గాజాలో 22మంది మృతి, వందలాదిమంది అరెస్టు
- రెండు రోజుల కాల్పుల విరమణకు ఈజిప్ట్ ప్రతిపాదన



గాజా, బీరుట్ : లెబనాన్ పోర్ట్ సిటీ టైర్‌పై ఇజ్రాయిల్ బలగాలు వరుస వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. బాంబుల హోరు, నల్లని దట్టమైన పొగ, లేచిన దుమ్ము ధూళి నగరమంతా కమ్మేసింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు ఏడుగురు మరణించగా, 17మంది గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. నగరం నట్టనడిబొడ్డును లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు క్షిపణుల వర్షం కురిపించాయి. చారిత్రక నగరాన్ని నేలమట్టం చేయాలన్నదే వారి లక్ష్యంగా కనిపిస్తోంది. నగరంలో నివాస ప్రాంతాల్లో ఐదారుసార్లు వైమానిక దాడులు జరిగాయి. మొదటి రెండు దాడుల్లో నివాస భవనాలు పేకమేడల్లా కూలిపోవడం కనిపించిందని స్థానిక మీడియా తెలిపింది. టైర్ నగరంలో పరిస్థితులు ఊహించనలవిగాని రీతిలో వున్నాయని, గత కొద్ది గంటల్లో నగరంలోని కార్నిచ్ ఏరియా చుట్టుపక్కల వరుస దాడులతో హోరెత్తిపోయింది. ఈ నేపథ్యంలో లెబనాన్‌లో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని యురోపియన్ యూనియన్ పిలుపిచ్చింది.

గాజాలో 600మంది అదుపులోకి

సోమవారం ఉదయం నుండి గాజాలో జరిగిన దాడుల్లో 22మంది మరణించారు. వారిలో 13మంది ఉత్తర గాజా దాడుల్లో చనిపోయారని వైద్య వర్గాలు తెలిపాయి. గత 48గంటల్లో 96మంది మరణించారని పేర్కొన్నాయి. ఉత్తర గాజాలోని ప్రాంతాల నుండి, జాబాలియా శరణార్ధ శిబిరం నుండి దాదాపు 600మంది పాలస్తీనియన్లను అరెస్టు చేసినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ రేడియో తెలిపింది. గాజా నగరంలోని సాబ్రా ఏరియాలో ఇద్దరు మరణించగా, రఫా నగరంలో రెండు మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. సెంట్రల్ గాజాలోని బురెజి శరణార్ధ శిబిరంపై వరుసగా క్షిపణులతో, డ్రోన్‌లతో దాడులు కొనసాగుతున్నాయి. తూర్పు ప్రాంతంలోని తమ ఇళ్ళకు తిరిగివస్తున్న ఒక బృందాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అంతకుముందు సోమవారం తెల్లవారు జామున షుజయె ప్రాంతంలో నివాస భవనాన్ని లక్ష్యంగా చేసుకుని కూడా ఇదే రీతిలో మిలటరీ దాడులు జరిపింది.

ముగ్గురు మరణించారు. వారి మృతదేహాలను కొద్ది గంటలు గడిచిన తర్వాత గుర్రపు బండిపై వేసుకుని ఆస్పత్రికి ఒక వలంటీర్ తీసుకెళ్ళడం కనిపించిందని మీడియా పేర్కొంది. ఇప్పటివరకు గాజాలో మరణించిన వారి సంఖ్య 43,020కి చేరుకోగా, గాయపడిన వారి సంఖ్య 1,01,110కి చేరుకుంది.ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిలో దాదాపు వందమందిని సైన్యం అదుపులోకి తీసుకుంది. వారందరూ ఆస్పత్రి సిబ్బందేనని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

ఈజిప్ట్ ప్రతిపాదన

గాజాలో రెండు రోజుల పాటు కాల్పుల విరమణ జరగాలని, ఈ సమయంలో నలుగురు బందీలను విడుదల చేయాలని ప్రతిపాదించినట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా అల్ శిశి తెలిపారు. దీనిపై ఇరు పక్షాలనుండి వెంటనే ఎలాంటి స్పందన తెలియరాలేదు. అలాగే పాలస్తీనా ఖైదీలను కూడా కొంతమందిని విడుదల చేయాలని, గాజాకు మానవతా సాయాన్ని పంపాలని కూడా ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణ కోసం చర్చలు కొనసాగాలని, అందుకోసం పరిస్థితులను కాస్తంత ముందుకు తీసుకెళ్ళాలంటే ఈ ప్రతిపాదనలు అమలు చేయాలని ఆయన సూచించారు.

ఖమేని ఖాతా సస్పెన్షన్

ఇరాన్ సుప్రీం నేత అయిన ఆయతుల్లా అలీ ఖమేని కొత్త సోషల్ మీడియా ఖాతాను ఎక్స్ సస్పెండ్ చేసింది. ఆ ఖాతాలో హీబ్రూలో పోస్టులు పెడుతూ వుంటారు. ఎక్స్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతాను నిలుపుచేసినట్లు ఎక్స్ పేర్కొంది. అయితే ఆ ఉల్లంఘన ఏమిటన్నది వెంటనే తెలియరాలేదు.

ఇరాన్ సైనిక స్థావరాలపై దాడి దృశ్యాలు విడుదల

ఇరాన్ రాజధాని టెహరాన్‌కు ఆగ్నేయంగా గల ఒక రహస్య సైనిక స్థావరంపై ఇజ్రాయిల్ జరిపిన దాడికి సంబంధించిన శాటిలైట్ దృశ్యాలు విడుదలయ్యాయి. ఈ దాడుల్లో ఆ స్థావరంలోని పలు భవనాలు ధ్వంసమైనట్లు కనిపిస్తోంది. సమీపంలోని ఖోజీర్ సైనిక స్థావరంలో కూడా కొన్ని భవనాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రాంతంలో భూగర్భ సొరంగ వ్యవస్థ, క్షిపణి తయారీ ప్రదేశాలు వున్నాయని, వాటిని బయటి ప్రపంచానికి తెలియకుండా ఇరాన్ దాచిపెట్టిందని ఇజ్రాయిల్ ఆరోపించింది. సైనిక స్థావరాలపై దాడి జరిగిందన్న విషయాన్ని ఇరాన్ ధ్రువీకరించలేదు. ఇజ్రాయిల్ దాడిలో వైమానిక రక్షణ వ్యవస్థలో పనిచేస్తున్న నలుగురు ఇరాన్ సైనికులతో పాటు ఓ పౌరుడు మరణించినట్లు ప్రకటించింది. మృతుల వివరాలను వెల్లడించలేదు. ఇరాన్ రాజధాని టెహరాన్‌కు నైరుతి, పశ్చిమప్రాంతాల్లోని వైమానిక, సైనిక స్థావరాలపై శనివారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ వైమానిక దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

తిరిగి అధికారంలోకి వస్తే వాటర్ బిల్లు మాఫీ : ఆప్



న్యూఢిల్లీ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే పెరిగిన వాటర్ బిల్లుని మాఫీ చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. ఆదివారం వాజీపూర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తనను తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే గతంలోని వాటర్ బిల్లులను మాఫీ చేస్తానని ఢిల్లీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎవరైతే తమ నీటి బిల్లు అధికమని భావిస్తారో వారు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు.ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు కాగా, మార్చిలో అందని వాటర్ బిల్లులను మాఫీ చేస్తామని అన్నారు. బిజెపికి ఓటు వేస్తే.. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా విద్యుత్, వాటర్‌కి సంబంధించిన సంక్షేమ పథకాలను నిలిపివేస్తుందని హెచ్చరించారు.



ఫాలోఆన్‌లో ప్రతిఘటన!

పుదుచ్చేరి రెండో ఇన్నింగ్స్ 171/2

నవతెలంగాణ-హైదరాబాద్ : ఈ ఏడాది రంజీ ట్రోఫీలో తొలి విజయంపై కన్నేసిన హైదరాబాద్‌కు పుదుచ్చేరి సవాల్ విసురుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులకే కుప్పకూలిన పుదుచ్చేరి ఫాలోఆన్‌లో అనూహ్యంగా ప్రతిఘటన చూపిస్తుంది. ఓపెనర్లు శ్రీధర్ రాజు (61 నాటౌట్), అజయ్ రోహెర (69) అర్థ సెంచరీలతో తొలి వికెట్‌కు 122 పరుగులు జోడించిన పుదుచ్చేరి.. హైదరాబాద్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచింది. ఎనిమిది బౌలర్లు ప్రయత్నించినా.. 47 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే పడ్డాయి. లెఫ్టార్మ్ స్పిన్నర్ అనికెత్ రెడ్డి (5/11) ఐదు వికెట్ల ప్రదర్శనతో పుదుచ్చేరి తొలి ఇన్నింగ్స్‌లో 42 ఓవర్లలోనే చేతులెత్తేసింది. హైదరాబాద్ 383 పరుగుల భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకుంది. ప్రస్తుతం పుదుచ్చేరి మరో 212 పరుగుల తొలి ఇన్నింగ్స్ వెనుకంజలో కొనసాగుతుంది. నేడు ఆఖరు రోజు ఆటలో గెలుపే లక్ష్యంగా హైదరాబాద్ సిద్ధమవుతుంది.

గ్యారీ కిర్‌స్టన్ నిష్క్రమణ

పాకిస్థాన్ వైట్‌బాల్ కోచ్‌గా రాజీనామా



కరాచీ : పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)తో దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం గ్యారీ కిర్‌స్టన్ తెగతెంపులు చేసుకున్నాడు. పాకిస్థాన్ జట్టుకు టీ20, వన్డే కోచ్‌గా ఈ ఏడాది ఏప్రిల్‌లో గ్యారీ కిర్‌స్టన్ నిమిమతులయ్యారు. ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్‌తో పాకిస్థాన్ కోచ్‌గా కిర్‌స్టన్ ప్రయాణం మొదలైంది. ఆ టోర్నీలో పాకిస్థాన్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించింది. పదేపదే కెప్టెన్సీ మార్పు, ఆటగాళ్లను తరచుగా మార్చటంపై పీసీబీతో కిర్‌స్టన్‌కు విభేదాలు వచ్చినట్టు సమాచారం. 50 ఓవర్ల ఫార్మాట్‌లో విశేషంగా విజయవంతమైన కిర్‌స్టన్.. పాకిస్థాన్ వైట్‌బాల్ కోచ్‌గా ఒక్క వన్డే మ్యాచ్‌కు సైతం బాధ్యతలు నిర్వర్తించకుండానే పదవి నుంచి తప్పుకున్నాడు. కిర్‌స్టన్ రాజీనామాతో రానున్న ఆస్ట్రేలియా పర్యటనకు టెస్టు జట్టు కోచ్ జేసన్ గిలెస్పీకి కోచ్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పీసీబీ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. గ్యారీ కిర్‌స్టన్ కోచ్‌గా భారత్ 2011 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ సాధించిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా జాతీయ జట్టుకు సైతం కిర్‌స్టన్ కోచ్‌గా పని చేశారు.

సలీమకు కెప్టెన్సీ పగ్గాలు

భారత మహిళల హాకీ జట్టు ఎంపిక



న్యూఢిల్లీ : భారత స్టార్ మిడ్‌ఫీల్డర సలీమ టెటె మహిళల హాకీ జట్టుకు సారథ్యం వహించనుంది. 2024 ఆసియా మహిళల హాకీ చాంపియన్స్ ట్రోఫీ నవంబర్ 11-20 వరకు బిహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా జరుగనుంది. భారత్ సహా చైనా, జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, థాయ్‌లాండ్ జట్లు ఈ టోర్నీలో పోటీపడనున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టుకు సలీమ కెప్టెన్‌గా ఎంపిక కాగా.. నవనీత్ కౌర్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ మేరకు భారత హాకీ సమాఖ్య సోమవారం మహిళల జట్టును ప్రకటించింది. 2016 తర్వాత 2023 ఫైనల్లో జపాన్‌ను ఓడించి రెండోసారి విజేతగా నిలిచిన టీమ్ ఇండియా.. మూడో టైటిల్‌పై కన్నేసి బరిలోకి దిగనుంది. తొలి మ్యాచ్‌లో మలేషియాతో తలపడనున్న భారత్.. వరుసగా దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, చైనా, జపాన్‌లను ఢీకొట్టనుంది.

భారత మహిళల హాకీ జట్టు : సవిత, బిచూ దేవి (గోల్ కీపర్లు). ఉదిత, జ్యోతి, వైష్ణవి, సుశీల చాను, ఇశిక చౌదరి (డిఫెండర్లు). నేహా, సలీమ (కెప్టెన్), షర్మిలా దేవి, మనీశ చౌహాన్,సునెలిట, లాల్‌రెమిసియామి (మిడ్ ఫీల్డర్లు). నవనీత్ కౌర్ (వైస్ కెప్టెన్), ప్రీతి దూబె, సంగీత కుమారి, దీపిక, బ్యూటీ (ఫార్వర్డ్స్).

చిరాగ్ పసిడి పట్టు

అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ పోటీలు



న్యూఢిల్లీ : ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్ (అండర్ 23)లో యువ రెజ్లర్ చిరాగ్ పసిడి పతకం సాధించాడు. పురుషుల 57 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో పోటీపడిన చిరాగ్ ప్రతిష్టాత్మక పోటీల్లో బంగారు పతకం సాధించిన మూడో భారత మల్లయోధుడిగా నిలిచాడు. ఒలింపిక్ మెడలిస్ట్ పవన్ సెహ్రావత్, రితీక హుడా మాత్రమే ఇప్పటి వరకు అండర్23 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో స్వర్ణాలు సాధించారు. సోమవారం జరిగిన పసిడి పోరులో కిర్గిస్థాన్ రెజ్లర్ కరచోవ్‌పై 4-3తో ఆఖరు క్షణాల్లో ఆధిపత్యం సాధించిన చిరాగ్ పసిడి నెగ్గి చాంపియన్‌గా నిలిచాడు. అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత్ ఓ స్వర్ణం, సిల్వర్ సహా తొమ్మిది పతకాలు సాధించింది.

టైటాన్స్‌కు రెండో విక్టరీ

ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



నవతెలంగాణ-హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఆతిథ్య తెలుగు టైటాన్స్ ఎట్టకేలకు రెండో విజయం సాధించింది. వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమి నుంచి పుంజుకున్న తెలుగు టైటాన్స్.. సోమవారం హైదరాబాద్‌లోని జిఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన లీగ్ దశ మ్యాచ్‌లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌పై 28-26 తో మెరుపు విజయం సాధించింది. ప్రథమార్థంలో వెనుకంజ వేసిన టైటాన్స్.. ద్వితీయార్థంలో దుమ్మురేపే ప్రదర్శన చేసింది. 2 పాయింట్ల తేడాతో సీజన్లలో రెండో విజయం సాధించి.. వరుస పరాజయాలకు చెక్ పెట్టింది. తెలుగు టైటాన్స్ రెయిడర్లు ఆశీష్ నర్వాల్ (9 పాయింట్లు), పవన్ సెహ్రావత్(5 పాయింట్లు), డిఫెండర్ అంకిత్ (4 పాయింట్లు) రాణించారు. పట్నా పైరేట్స్ తరఫున రెయిడర్లు దేవాంక్(7 పాయింట్లు), అయాన్ (6 పాయింట్లు) రాణించారు. పట్నా పైరేట్స్‌కు మూడు మ్యాచుల్లో ఇది రెండో ఓటమి కాగా.. తెలుగు టైటాన్స్‌కు ఐదు మ్యాచుల్లో ఇది రెండో విజయం కావటం విశేషం.

నవచిత్రం

ఆ.. 3 పాయింట్లు చాలా కీలకం



కిరణ్ అబ్బవరం

"'క' మూవీ క్లైమాక్స్‌ను కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాం. ఇలాంటి క్లైమాక్స్‌తో ఇంత వరకు ఏ సినిమా రాలేదు. అందుకే కొత్తదనం మీరు ఫీల్ కాకపోతే నేను సినిమాలు చేయను అనే బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చాను' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు.

చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించిన చిత్రం 'క'. దర్శక ద్వయం సుజీత్, సందీప్ రూపొందించిన ఈ చిత్రం దీపావళి సందర్భంగా ఈ నెల 31న తెలుగులో రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు. సినిమా విడుదల సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మీడియాలో సంభాషించారు.

- 'క' అంటే ఏంటి?, ఈ మూవీ కథ ఏంటి అనేది మీకు క్లైమాక్స్‌లో రివీల్ అవుతుంది. దర్శకులు సందీప్, సుజీత్ ఈ కథ చెప్పినప్పుడు నెక్ట్స్ ఏం జరుగుతుంది అనేది ఊహించలేకపోయాను. అలాగే దర్శకులు చెప్పిన షాట్ మేకింగ్ కూడా కొత్తగా అనిపించింది.
- చాలా మంది 'కాంతార, విరూపాక్ష' సినిమాలతో పోలుస్తున్నారు. కానీ అలా ఏమాత్రం ఉండదు. ఇది సైకలాజికల్‌గా వెళ్ళే సినిమా. ఇందులో ఎలాంటి డివోషనల్ పాయింట్స్ ఉండవు. ఎవరు?, ఏంటి?, ఎక్కడ అనే సస్పెన్స్‌తో మూవీ సాగుతుంది. ప్రతీసారి ఈ మూడు పాయింట్స్ ప్రేక్షకుల్ని ట్రిగ్గర్ చేస్తుంటాయి. 1977లో కృష్ణగిరి అనే ఊరిలో ఉండే అభినయ వాసుదేవ్ అనే పోస్ట్ మ్యాన్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ పాత్ర కోసం చాలా హోం వర్క్ చేశాను.
- రాధ పాత్రలో తన్వీరామ్ చేసింది. ఈ పాత్ర ద్వారా మా క్యారెక్టర్స్ రివీల్ అవుతుంటాయి. సత్యభామ క్యారెక్టర్‌లో నయన్ సారిక కనిపిస్తుంది. తను అభినయ వాసుదేవ్ లవ్ ఇంట్రెస్ట్‌గా నటించింది. వీరిద్దరివీ కీలక పాత్రలే. నాగ చైతన్య మా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు గెస్ట్‌గా వస్తున్నారు. నా ఫిల్మోగ్రఫీలో ఒక మంచి మూవీగా ఇది నిలుస్తుంది.

డబ్బు కోసం తీసిన సినిమా కాదు



సూర్య

హీరో సూర్య నటిస్తున్న భారీ పీరియాడిక్ చిత్రం 'కంగువ'. శివ దర్శకుడు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రధారులు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.

ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది.

ఈ నేపథ్యంలో వైజాగ్‌లో నిర్వహించిన 'కంగువ' మెగా ఈవెంట్‌లో నిర్మాత జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, 'ఇలాంటి అత్యంత ప్రతిష్టాత్మ మూవీ చేయటానికి మీ అభిమానం ఓ కారణమైతే, మరో కారణం రాజమౌళి ఇచ్చిన స్ఫూర్తి' అని అన్నారు.

'ప్రతి దర్శకుడికి ఒక ఎపిక్ మూవీ చేయాలని ఉంటుంది. నాకూ అలాంటి అవకాశం ఈ సినిమాతో దొరికింది. బ్యూటీఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది' అని డైరెక్టర్ శివ చెప్పారు.

హీరో సూర్య మాట్లాడుతూ,'వైజాగ్‌తో మాకు ఎంతో అనుబంధం ఉంది. నేను ఇలాంటి భారీ సినిమా చేసేందుకు నా భార్య జ్యోతిక సపోర్ట్ ఎంతో ఉంది. ఈ సినిమా డబ్బు కోసం చేసింది కాదు, మీ అందరికీ ఒక గొప్ప సినిమా ఇవ్వాలని చేసిన ప్రయత్నం' అని తెలిపారు.

ఒగ్గు కళాకారుల జీవన చిత్రం



మమత ఆర్ట్ ప్రొడక్షన్ బ్యానర్ పై బన్నీ రాజు హీరోగా ఒగ్గు కళాకారుల జీవన నేపథ్యంలో నిర్మించిన చిత్రం 'బ్రహ్మాండ'. సోమవారం ఈ చిత్ర టీజర్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆధ్యాత్మిక, గ్రామీణ కళాకారుల జీవితాల నేపథ్యంలో అరుదుగా సినిమాలు వస్తుంటాయి. తెలంగాణ సాంస్కృతిక నేపథ్యం, జానపదాలపై సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పటికి, ఇప్పటికీ ఒగ్గు కళ గ్రామీణ ప్రజలను అలరిస్తోంది. గ్రామీణ కళారూపాలు అంతరించిపోతున్నాయని ఆందోళన పడుతున్న ఇలాంటి తరుణంలో ఒగ్గు కళాకారుల కథాంశంగా 'బ్రహ్మండ' సినిమాని తీయడం గొప్ప విషయం. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. గ్రామీణ కళల్ని ఈ తరానికి తెలియజేయాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నా. ఇప్పుడు మంచి కథ ఉన్న ప్రతి సినిమా పెద్ద సినిమానే. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది' అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత దాసరి సురేష్, దర్శకుడు రాంబాబు, హీరో బన్నీ రాజుతో పాటు ఇతర తారాగణం పాల్గొన్నారు.

10 భిన్న ప్రేమకథలు



వీరశంకర్, మనోహర్ చిమ్మని

యూత్‌ఫుల్ లవ్‌ఎంటర్‌టైనర్స్‌కు ఎప్పుడూ ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. అలాంటి కథా కథనాలతో 'YO! 10 ప్రేమకథలు' సినిమా రాబోతోంది. ఈ చిత్రాన్ని పీసీ క్రియేషన్స్ సమర్పణలో మనూ టైమ్ మూవీ మిషన్ సంస్థ నిర్మిస్తోంది.

ఈ చిత్రానికి మనోహర్ చిమ్మని దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ సినిమా లాంఛనంగా ప్రారంభమైంది.

ఈ వేడుకకు దర్శకులు వీరశంకర్, చంద్రమహేశ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూవీ పోస్టర్ పై దర్శకుడు వీరశంకర్ క్లాప్ కొట్టారు.

దర్శకుడు మనోహర్ చిమ్మని మాట్లాడుతూ, 'యో... అనే మాట యువతకు ప్రతీక. ఈతరం యువతీయువకుల ఆలోచనలు, జీవనశైలి చుట్టూ అల్లిన 10 ప్రేమ కథల సమాహారం ఈ సినిమా. ఒక్కో ప్రేమకథ ఒక్కో జోనర్లో ఉంటుంది. అయితే ఈ ప్రేమకథలన్నింటికీ లక్ష్యం ఒక్కటే ఉంటుంది. ఆ లక్ష్యమే ఈ సినిమాను యువతరం ప్రేక్షకులకు కనెక్ట్ చేస్తుంది. ఈ సినిమాలో పది మంది పాపులర్ హీరో, హీరోయిన్లు నటిస్తున్నారు. సపోర్టింగ్ రోల్స్‌లో కూడా పాపులర్ సహనటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్ నటిస్తున్నారు. నవంబర్ చివరివారం నుంచి వైజాగ్, గోవా, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని అద్భుతమైన లొకేషన్స్‌లో షూట్ చెయ్యబోతున్నాం. ఈ ప్రారంభ వేడుకలో ప్రదర్శించిన ఇంట్రో వీడియో, ఈ చిత్ర పోస్టర్ డిజైనింగ్‌ను ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌తో చేశాం. ఈ సినిమాలోని ఇంకా చాలా అంశాల్లో ఏఐని ఉపయోగిస్తున్నాం' అని తెలిపారు.

ఈ అవార్డు నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది

- ఏఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో చిరంజీవి



చిరంజీవి తన నట జీవితంలో మరో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.

ఏఎన్నార్ జాతీయ అవార్డును బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఆయనకు ప్రదానం చేశారు. సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన అక్కినేని జాతీయ పురస్కార ప్రదానోత్సవ వేడుకకి ముఖ్య అతిథిగా అమితాబ్ బచ్చన్ హాజరయ్యారు.

తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన తనయుడు నాగార్జున ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, 'నాకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, గిన్నీస్‌బుక్‌లో స్థానం..ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నా వాళ్ళు నన్ను గుర్తించి అవార్డు ఇవ్వడం గొప్ప విషయంగా అనిపించింది. అందుకే నాగార్జునకి ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన అవార్డు అని చెప్పా. ఈ అవార్డు నా సినీ జీవితానికి పరిపూర్ణత ఇచ్చింది. దేవానంద్, లతా మంగేష్కర్, అమితాబ్ బచ్చన్, రేఖ, హేమామాలిని, కె.బాలచందర్ వంటి గొప్పవాళ్ళకు ఇచ్చిన పురస్కారం నాకు దక్కడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా. జీవితాంతం ఈ అనుభూతిని మనసులో పెట్టుకుంటాను' అని అన్నారు. 'తెలుగు సినిమాలోనే కాకుండా మొత్తం సినీ ఇండస్ట్రీలో ఏఎన్నార్ సత్తా చాటారు. ఎంతో మందికి వినోదాన్ని పంచారు' అని అమితాబ్ బచ్చన్ చెప్పారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం చిరంజీవిది అని, ఆయనతో తనకి ఉన్న అనుబంధాన్ని నాగార్జున ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

కుటుంబ భావోద్వేగాల సమాహారం



మీనాక్షి చౌదరి

'నేను మొదటిసారి తల్లి పాత్ర పోషించాను. ఇది నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. నా చిన్నప్పుడు మా అమ్మ ఎలా ఉండేదో తెలుసుకొని, అందుకు తగ్గట్టుగా పాత్రలో ఒదిగిపోయాను. ఇందులో నేను పోషించిన సుమతి పాత్ర ప్రేక్షకులకు మరింత చేరువవుతుందనే నమ్మకం ఉంది' అని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'లక్కీ భాస్కర్' అనే మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమైంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. దీపావళి కానుకగా ఈనెల 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక మీనాక్షి చౌదరి చిత్ర విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

- 'గుంటూరు కారం' తర్వాత సితార బ్యానర్‌లో ఇది నా రెండో సినిమా. దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరితో కలిసి పని చేయటం మంచి అనుభూతినిచ్చింది. బ్యాంకింగ్ నేపథ్యంలో కొన్ని సిరీస్‌లు వచ్చాయి. కానీ కుటుంబ భావోద్వేగాలను ముడిపెడుతూ వెంకీ అట్లూరి ఈ కథ రాసిన విధానం నాకు బాగా నచ్చింది. ఎమోషన్స్‌తో కూడిన ఒక బ్యూటీఫుల్ జర్నీ ఈ మూవీ. అలాగే నా పాత్ర కూడా బాగా నచ్చింది.
- డబ్బు కారణంగా మధ్యతరగతి మనిషి జీవితంలో, అతని కుటుంబంలో ఎలాంటి మార్పులు వచ్చాయనే దాని చుట్టూ ఈ కథ తిరుగుతుంది. భాస్కర్ దగ్గర ఏమీ లేనప్పుడు తనని తనగా ఇష్టపడుతుంది సుమతి. ప్రేమను పంచే కుటుంబం, బతకడానికి అవసరమైనంత డబ్బు ఉంటే చాలు అనుకునే స్వభావం తనది. అయితే దురాశ, డబ్బు కారణంగా భాస్కర్-సుమతి మధ్య ఏం జరిగింది అనేది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సినిమాతో నాకు నటిగా మంచి గుర్తింపు వస్తుందని, మరిన్ని మంచి కథలు వస్తాయని భావిస్తున్నాను.
- ఇందులో ఎమోషన్స్ బాగుంటాయి. ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉంటాయి. చూసిన ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. ఇదొక కామన్ మ్యాన్ కథ. అందరికీ నచ్చుతుంది. నేను నటించిన 'మట్కా, మెకానిక్ రాకీ' విడుదలకు సిద్ధమవుతున్నాయి. వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమాలో నటిస్తున్నాను. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

పీఎన్‌బీ లాభాలు అదుర్స్



- క్యూ2లో 145 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దేశంలో రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ విత్త సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 145 శాతం వృద్ధితో రూ.4,303 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,756 కోట్ల లాభాలు నమోదు చేసింది. అదే సమయంలో రూ.9,923 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ).. గడిచిన క్యూ2లో 5.99 శాతం పెరిగి రూ.10,517 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.48 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే కాలానికి 4.98 శాతం జీఎన్‌పీఏ చోటు చేసుకుంది. 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో నికర నిరర్థక ఆస్తులు 0.46 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే కాలానికి 1.47 నికర ఎన్‌పీఏలు చోటు చేటు చేసుకున్నాయి.

వెల్‌స్పన్‌కు రూ.202 కోట్ల లాభాలు

ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీ వెల్‌స్పన్ లివింగ్ లిమిటెడ్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.202.4 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,873.09 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.2,509.08 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో రూ.2,873.09 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు రూ.2,283 కోట్ల నుంచి రూ.2,655.87 కోట్లకు పెరిగింది.

ఐఓసీ లాభాలు 98 శాతం పతనం

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) లాభాలు భారీగా పడిపోయాయి. 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 98.6 శాతం పతనంతో కేవలం రూ.180 కోట్ల లాభాలు ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఏకంగా రూ.12,967.32 కోట్ల నికర లాభాలు సాధించింది. రిఫైనరీ మార్జిన్లు తగ్గిపోవడం, గ్యాస్ ధరలను ప్రభుత్వం నిర్ణయించడంతో గడిచిన క్యూ2లో ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడిందని ఆ కంపెనీ పేర్కొంది.

ఎయిర్‌టెల్ లాభాల్లో 168 శాతం వృద్ధి

వినియోగదారులపై పెంచిన టారీఫ్ ధరలు టెల్కోలకు భారీ లాభాలను తెచ్చిపెడుతున్నాయి. దిగ్గజ ప్రయివేటు టెల్కో భారతీ ఎయిర్‌టెల్ 2024 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 168 శాతం వృద్ధితో రూ.3,593 కోట్ల నికర లాభాలు ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,341 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రెవెన్యూ (ఎఆర్‌పీయూ) రూ.203గా ఉండగా.. గడిచిన క్యూ2లో ఏకంగా రూ.233కు చేరింది. ఏడాదికేడాదితో పోల్చితే ఖాతాదారులపై సగటు రాబడి అదనంగా 15 శాతం పెరిగింది.

సామాజిక సంస్థలు లిస్టింగ్ కావొచ్చు

- ఎస్ఎస్ఈపై ఎన్ఎస్ఇ క్యాంపెయిన్

నవ తెలంగాణ - బిజినెస్ బ్యూరో

సామాజిక సేవ కలిగిన లాభాపేక్షేతర సంస్థలు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎస్ఎస్ఈ)లో లిస్టింగ్ కావొచ్చు. లాభాపేక్షేతర సంస్థ (ఎన్‌ఎఫ్ఓ)ల లిస్టింగ్, రిజిస్ట్రేషన్‌పై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో ఎస్ఎస్ఈపై ఓ ప్రత్యేక సెమినార్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌విఎండి రావు మాట్లాడుతూ.. ఎస్ఎస్ఈలో ఇప్పటి వరకు 10 ఎన్‌పీఓలు రూ.22 కోట్ల నిధులను సమీకరించాయని తెలిపారు. దాదాపు 85 ఎన్‌పీఓలో రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని వెల్లడించారు. విద్యాసంస్థలు, హాస్పిటళ్లు, ఇతర ట్రస్టులు ఇందులో రిజిస్ట్రేషన్, లిసింగ్ చేసుకోవడానికి వీలుందన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఏకలవ్య ఫౌండేషన్ ఒక్కటే లిస్టింగ్ అయి రూ.85 లక్షలు సమీకరించిందని.. ఆ మొత్తంతో రైతుల్లో సాగుపై అవగాహన పెంచుతుందన్నారు. ఎన్ఎస్ఈ వైస్ ప్రెసిడెంట్ వివేక్ హర్‌లాల్కా మాట్లాడుతూ.. ఎన్‌పీఓలు మరింత సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి కావాల్సిన నిధులు పొందడానికి ఇదో మంచి వేదిక అని తెలిపారు. ఈ సమావేశంలో 70 మందిపైగా ఎన్‌పీఓలు, ఇన్వెస్టర్లు, దాతలు పాల్గొన్నారు.

వెండి ధర రూ.1.25 లక్షలకు చేరొచ్చు : ఎంఒఎఫ్ఎస్ఎల్


న్యూఢిల్లీ : వచ్చే 12-15 నెలల్లో దేశంలో కిలో వెండి ధర రూ.1,25,000కు చేరొచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎంఒఎఫ్ఎస్ఎల్) అంచనా వేసింది. ఏడాదికేడాదితో పోల్చితే 40 శాతం పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. దీర్ఘకాలంలో బంగారం ధర రూ.86,000కు చేరొచ్చని విశ్లేషించింది. 2016 నుంచి బంగారంపై రాబడులు భారీగా పెరిగాయని పేర్కొంది.

అజిముత్ ఎఐలో సైయంట్‌కు 27 శాతం వాటాలు

హైదరాబాద్ : ఎఎస్ఐసి కంపెనీ అజిముత్ ఎఐలో 27.3 శాతం వాటాను స్వాధీనం చేసుకున్నట్లు టెక్నాలజీ ఇంజీనీరింగ్ కంపెనీ సైయంట్ వెల్లడించింది. సైయంట్ సెమీకండక్టర్ ప్రయాణంలో ఈ పెట్టుబడి ఒక మైలురాయిగా నిలిచిపోనుందని పేర్కొంది. అమెరికాకు చెందిన సిలికాన్ ఉత్పత్తుల కంపెనీ ఎఎస్ఐసిలో 7.25 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు సైయంట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఎండి క్రిష్ణ బొడనపు తెలిపారు.

గూగుల్‌కు రూ.26వేల కోట్ల జరిమానా

- చిన్న సంస్థను తొక్కేసిన కేసులో..



లండన్ : ఒక్క చిన్న సంస్థను తన టెక్నాలజీతో తొక్కేసిన కేసులో దిగ్గజ సెర్చింజన్ గూగుల్‌కు భారీ జరిమానా పడింది. 2006లో బ్రిటన్ చెందిన శివన్, ఆడమ్ రాఫ్ అనే దంపతులు ధరలను పోల్చుకోవడానికి వీలుగా 'ఫౌండమ్' అనే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కాగా.. సెర్చింజన్‌లో కీ వర్డ్ ఉపయోగించి వెతికినప్పటికీ ఫౌండమ్ కనిపించకుండా గూగుల్ కుట్ర చేసిందనేది ప్రధాన అభియోగం. ఈ విషయాన్ని వ్యవస్థాపకులు గూగుల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. పట్టించుకోలేదు. దీంతో వారు యూరోపియన్ కమిషన్‌కు 2010లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తులో గూగుల్ నిర్లక్ష్యం, అన్యాయం చేసినట్లు తేలింది. దీంతో గూగుల్‌పై 2.4 బిలియన్ పౌండ్స్ (దాదాపు రూ.26వేల కోట్లు) జరిమానా విధిస్తూ 2017లో తీర్పునిచ్చింది. దీనిపై గూగుల్ మళ్లీ అప్పీల్‌కు వెళ్లడంతో ఇటీవల యూరోపియన్ కోర్టు ఆఫ్ జస్టిస్ శివన్, ఆడమ్ రాఫ్‌లకు అనుకూలంగా తీర్పునిచ్చింది.

ఒప్పో ఇంటర్నేషనల్ వారంటీ

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ల తయారీదారు ఒప్పో తమ ఉత్పత్తులపై ఇంటర్నేషనల్ వారంటీని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది. భారత్‌లో కొనుగోలు చేసిన ఎంపిక చేసిన కొన్ని ఉత్పత్తులపై గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) దేశాల్లోనూ సర్వీసు సేవలను పొందవచ్చని సోమవారం ప్రకటించింది. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రేన్, ఒమన్, ఇండియా దేశాల్లోని తమ ఉత్పత్తులను తమ బ్రాండ్ సర్వీసు సెంటర్లలో రిపేర్, వారంటీ, అప్‌గ్రేడ్ సర్వీసు సేవలను పొందవచ్చని పేర్కొంది.

ఆఫీసు లీజింగ్ 30 శాతం వృద్ధి : సవిల్స్ ఇండియా

న్యూఢిల్లీ : భారత్‌లో 2024లో కార్యాలయాల అద్దె డిమాండ్ ఏడు కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణానికి చేరొచ్చని గ్లోబల్ రియల్ ఎస్టేట్ అడ్వైజరీ సంస్థ సవిల్స్ ఇండియా అంచనా వేసింది. ఆరు ప్రధాన నగరాల్లో ఈ ఏడాదిలో జనవరి నుంచి సెప్టెంబర్ కాలంలో 5.5 కోట్ల చ.అ స్థాయికి చేరిందని తెలిపింది. గతేడాది ఇదే సమయంతో పోల్చితే 30 శాతం పెరుగుదల చోటు చేసుకుందని పేర్కొంది.

ఇదో వ్యసనం!

డిజిటల్ మాధ్యమాలకు బానిసలవుతున్న చిన్నారులు

- ఫోన్, టీవీ, ల్యాప్‌టాప్‌తో గంటల తరబడి కాలక్షేపం
- నిద్రాహారాలకూ దూరం
- చుట్టుముడుతున్న ఆరోగ్య సమస్యలు



న్యూఢిల్లీ : చదువుకుంటూ, హాయిగా ఆడుకుంటూ కాలం గడపాల్సిన వయసులో చిన్నారులు టీవీలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు. వాటిని చూస్తూ నిద్రాహారాలు కూడా మరచిపోతున్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు...దానికి బానిసలై పోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్నారులలో ఈ ధోరణి బాగా ప్రబలుతోంది. దేశంలోని పిల్లలు ప్రతి రోజూ రెండు నుండి నాలుగు గంటల పాటు టీవీలు, ఫోన్లు చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఇటీవల జరిపిన ఓ అధ్యయనం తేల్చింది. కోవిడ్ ముందు కంటే ఇప్పుడే చిన్నారులు ఎక్కువ సమయం వీటికి కేటాయిస్తున్నారని ఆ అధ్యయనం తెలిపింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో ఈ వ్యసనం ఎక్కువగా కన్పిస్తోంది. అక్కడ డిజిటల్ మాధ్యమాలు బాగా అందుబాటులో ఉండడమే దీనికి కారణం.

సాంకేతిక పరిజ్ఞానాన్ని విపరీతంగా వాడుతూ దానిపై ఆధారపడడాన్నే స్క్రీన్ అడిక్షన్ అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది ఓ వ్యసనం. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లు, కంప్యూటర్లు, టీవీలు దీనికి సాధనాలు. రోజువారీ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నప్పటికీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం బాగా పెరుగుతోంది. ముఖ్యంగా పని ప్రదేశంలో, విద్యాసంస్థలో వీటి అవసరం ఎక్కువ. సామాజిక సంబంధాలను పెంచుకోవడానికి కూడా వీటి పైనే ఆధారపడుతున్నారు.

రెండేండ్లు నిండకముందే...

దేశంలో 52 శాతం మంది చిన్నారులు రోజుకు రెండు గంటలకు పైగా డిజిటల్ మాధ్యమాలకు దాసోహమంటున్నారని ఓ ఆన్‌లైన్ సర్వే తెలిపింది. ఆందోళన కలిగించే విషయమేమంటే 15-18 నెలల వయసున్న పిల్లలలో సైతం 88 శాతం మంది రోజుకు గంటకు పైగా స్క్రీన్ ఆధారిత మీడియాకు అలవాటు పడుతున్నారు. సంవత్సరంన్నర వయసు కూడా రాకముందే ఇలా డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడడం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మయోపియా (దూరపు వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం), నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పిల్లలలో ఎదుగుదల కూడా ఆలస్యమవుతోంది.

ఎన్నో అనర్థాలు

ఇక యువత సంగతి చెప్పనక్కరలేదు. వారిలో 14-25 శాతం మంది తమ స్మార్ట్‌ఫోన్‌పై మూడు గంటల కంటే ఎక్కువ సమయమే గడుపుతున్నారు. దీంతో వారు శారీరక శ్రమకు దూరమవుతూ మానసిక ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ఆందోళన, నిరాశకు గురవుతున్నారు. 'సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ఇవాళ పిల్లలకు మునివేళ్లపై ఎంతో సమాచారం అందుబాటులో ఉంటోంది. అయితే విచారకరమైన విషయమేమంటే ఈ సమాచారంలో ఎక్కువ భాగం మన చుట్టూ ఉన్న డిజిటల్ స్క్రీన్‌లలోనే లభిస్తోంది' అని తిరునల్వేలిలోని కావేరీ ఆస్పత్రికి చెందిన పిల్లల నిపుణురాలు డాక్టర్ అన్నే ప్రవీణ గురుశేఖర్ చెప్పారు. ఎక్కువసేపు తెరను చూస్తూ గడపడం వల్ల కలిగే ప్రభావాన్ని ఆమె వివరిస్తూ 'తెర ముందు ఎక్కువ సేపు గడిపే చిన్న పిల్లలకు మాటలు రావడం ఆలస్యమవుతుంది. వారిలో జ్ఞాపకశక్తి కూడా తక్కువగా ఉంటుంది. ప్రవర్తనలోనూ మార్పులు వస్తాయి. సామాజిక నైపుణ్యాలు అలవడడంలో జాప్యం జరుగుతుంది. నిరాశ, ఆందోళన అనేవి సహజంగా వచ్చే సమస్యలే' అని తెలిపారు.

ఏం చేయాలంటే...

పిల్లలు ఎక్కువ సమయం డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. చిన్నారులను వేరే వ్యాపకాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరమవుతాయి. ఈ విషయంలో ఏం చేయాలనే విషయంపై ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపీ) కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. వాటి ప్రకారం...రెండు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను స్క్రీన్‌కు దూరం చేయాలి. బంధువులకు అప్పుడప్పుడూ వీడియో కాల్స్ చేసి చూపించవచ్చు. 2-5 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలు రోజుకు గంటకు మించి ఏ విధమైన తెర వైపు చూడకూడదు. కొంచెం పెద్ద వయసున్న పిల్లలు, యువత ఇతర కార్యకలాపాలతో స్క్రీన్ సమయాన్ని సమన్వయం చేసుకోవాలి. ఇతర కార్యకలాపాలు అంటే ఓ గంట పాటు ఆటలు ఆడాలి. తగినంత సమయం నిద్ర పోవాలి. స్కూల్ వర్క్ చేసుకోవాలి. భోజనానికి, ఇతర హాబీలకు, కుటుంబంతో గడపడానికి సమయాన్ని కేటాయించాలి. భోజనం చేసేటప్పుడు టీవీ, ఫోన్ ఉపయోగించకూడదు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలు, కళలు వంటి వాటిపై ఆసక్తి కలిగించాలి. మానవ సంబంధాలు పెంచుకునేలా ప్రోత్సహించాలి. ఫోన్, టీవీ చూస్తుంటే మధ్యలో కొంత విరామం ఇచ్చేలా చూడాలి.

డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ఆందోళన



న్యూఢిల్లీ : జనాభా లెక్కల వివరాలు వెలువడిన తరువాత 2026 నాటికి జరగాల్సిన డీలిమిటేషన్ కసరత్తుతో ప్రభుత్వం ముందుకు వెళుందో లేదో చూడాలి. ఉత్తరాది రాష్ట్రాల మాదిరి కాకుండా జనాభా నియంత్రణలో విజయం సాధించినందున తమ రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలను కోల్పోయే అవకాశం ఉందని, తద్వారా తమ రాజకీయ పలుకుబడిపై దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త డేటాతో డీలిమిటేషన్ నిర్వహిస్తే దక్షిణాది రాష్ట్రాలు ప్రస్తుత నియోజకవర్గాల కంటే తక్కువ సంఖ్యలో పార్లమెంటు స్థానాలను పొందవచ్చని వారు భావిస్తున్నారు. మరోవైపు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం '2026 తరువాత జరిగిన మొదటి జనాభా లెక్కల సంబంధిత గణాంకాలు ప్రచురించబడే వరకు, అసెంబ్లీ, పార్లమెంట్ సీట్ల కేటాయింపు జరగదు. 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలకు తిరిగి సర్దుబాటు చేశారు' అని పేర్కొంది. జనాభా గణనను 2025లో నిర్వహించి, 2026లో డేటాను ప్రచురించినట్లయితే, 2025 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు చేయడం సాధ్యం కాదు. అలా జరిగితే ఆర్టికల్ 82ను సవరించాలని మరికొంత మంది నిపుణులు చెబుతున్నారు. 'డీలిమిటేషన్‌పై ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఈ అంశాలన్నింటినీ పరిశీలించాల్సి ఉంటుంది' అని ఆయా వర్గాలు తెలిపాయి.

ఏయే ప్రశ్నలంటే?

జనాభా గణన ప్రక్రియలో ప్రతి కుటుంబానికి అడిగే 31 ప్రశ్నల్లో సాధారణంగా కుటుంబంలో నివసించే వ్యక్తుల సంఖ్య, కుటుంబ పెద్ద మహిళా? కాదా?, కుటుంబంలో ప్రత్యేకంగా నివాసం ఉండే గదుల సంఖ్య, వివాహిత జంటలు ఇతరులతోపాటు ఇంటిలో నివసిస్తున్నారనే ప్రశ్నలు ఉంటాయి. ఒక కుటుంబానికి టెలిఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్, మొబైల్ లేదా స్మార్ట్‌ఫోన్, సైకిల్, స్కూటర్ లేదా మోటార్‌సైకిల్ లేదా మోపెడ్ ఉందా? వారు కారు, జీప్ లేదా వ్యాన్ కలిగి ఉన్నారా? అని కూడా ప్రశ్నలు ఉంటాయి. పౌరులు ఇంట్లో తినే తృణధాన్యాలు ఏమిటి, తాగునీటికి ప్రధాన వనరులు, ప్రధాన వెలుతురు, మరుగుదొడ్లు ఉన్నాయా?, మరుగుదొడ్డి రకం, వ్యర్థ జలాల అవుట్‌లెట్, స్నానపు సౌకర్యాల లభ్యత, వంటగది, ఎల్‌పిజి, పిఎన్‌జి కనెక్షన్, వంట కోసం ఉపయోగించే ప్రధాన ఇంధనం, రేడియో, ట్రాన్సిస్టర్, టెలివిజన్ లభ్యత మొదలైన వాటి గురించి కూడా అడుగుతారు.

2011 జనాభా లెక్కల అంశాలు

భారతదేశ జనాభా గణన ప్రతి దశాబ్దానికి నమోదవుతుంది. మొదటిది 1872లో జరిగింది. స్వాతంత్ర్యం తరువాత మొదటి జనాభా గణన 1951లో జరగ్గా, చివరిది 2011లో జరిగింది. 2011 డేటా ప్రకారం, దేశం మొత్తం జనాభా 121 కోట్లు, లింగ నిష్పత్తి 1,000 పురుషులకు 940 స్త్రీలు, అక్షరాస్యత రేటు 74.04 శాతం, 2001 నుండి 2011 వరకు జనాభా పెరుగుదల 17.64 శాతం ఉంది. జనాభాలో మొత్తం 68.84 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 31.16 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. దేశంలో 28 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ దాదాపు 20 కోట్ల జనాభాతో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా నమోదైంది. 64,429 జనాభాతో అతి తక్కువ జనాభా కలిగిన కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్ నమోదైంది. రాజస్థాన్ 3,42,239 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో భౌగోళికంగా అతిపెద్ద రాష్ట్రం కాగా, గోవా 3,702 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో అతి చిన్న రాష్ట్రంగా నమోదైంది.

నవంబర్ 26న దేశవ్యాప్త ఆందోళనలు

- ఉపాధి హామీకి ఆధార్ అనుసంధానాన్ని వ్యతిరేకిస్తున్నాం : ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నట్టు ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పేర్కొన్నారు. సోమవారం నాడిక్కడ ఏపీ భవన్‌లో బి.వెంకట్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్త ఆందోళనలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా ఆందోళన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీకి ఆధార్‌ను అనుసంధానం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గత కొన్ని నెలల్లోనే ఉపాధి హామీ పథకంలో ఆరు కోట్ల మంది ప్రజలు తొలగించారని తెలిపారు. చాలా మంది ఉపాధి హామీ కార్డులను

అర్హత లేదని రద్దు చేశారన్నారు. సుప్రీంకోర్టులో ఆధార్ గురించి కేంద్రం చెప్పిన సమాధానం ప్రకారం.. ఆధార్ సమాచారం కోసం మాత్రమే ప్రామాణికం కాదని స్పష్టం చేశారు. ఆధార్ ఆధారంగా ఉపాధి హామీ వేతనాలు ఇస్తామని నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. దేశంలో 25 కోట్ల మందికిపైగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉన్నారని లెక్కలు చెబుతున్నాయని, ఇంకా స్మార్ట్ ఫోన్లకు వృద్ధులు, మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదవాళ్లు దూరంగా ఉన్నారని అన్నారు. ఉపాధి హామీని బలహీనపరచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, అందుకే ఉపాధి హామీ పథకంలో పని దినాలు తగ్గించారని విమర్శించారు. తెలుగు రాష్ట్రాల్లో మరింత అన్యాయంగా ఉపాధి హామీ పరిస్థితులు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో 30 లక్షల మందికి ఉపాధి హామీ రద్దు చేశారని, ఏపీలో దళితులకు 15.5 శాతం పని దినాలు తగ్గాయి. అంటే ఎంత దుర్మార్గంగా బీజేపీ వ్యవహరిస్తుందో అర్థం అవుతుందని అన్నారు. పేదరికం తగ్గాలన్నా, నిరుద్యోగ తగ్గాలన్నా ఉపాధి హామీ ముఖ్యమైన వనరుగా భావించాలని అన్నారు. ఉపాధి హామీ విషయంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఉపాధి కల్పన, పేదరికం, భూమి, ఇండ్లు వంటి వాటిపై పోరాటం చేస్తామన్నారు.

ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అభ్యర్థులకు 7న ధ్రువపత్రాల పరిశీలన

టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వ్యాధి నిరోధక ఔషధ సంస్థ ప్రజారోగ్యం, ల్యాబోరేటరీస్, ఫుడ్ (హెల్త్) పరిపాలన శాఖ పరిధిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు వచ్చేనెల ఏడో తేదీన ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో వచ్చేనెల ఏడో తేదీన ఉదయం 10.30 గంటలకు ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభమవుతుందని తెలిపారు. ఎవరైనా గైర్హాజరైతే అదేనెల ఎనిమిదో తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల షార్ట్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. అవసరమైన ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు రెండు జతల జిరాక్స్ ప్రతులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించబోమని స్పష్టం చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకాని అభ్యర్థులు తదుపరి ప్రక్రియలో అనర్హులవుతారని తెలిపారు. వచ్చేనెల ఆరు నుంచి ఎనిమిదో తేదీ నుంచి వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని వివరించారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. 24 ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, జులై 21న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

జేఎల్ తుది ఫలితాలు విడుదల

- టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఉర్దూ మాధ్యమానికి సంబంధించి కెమిస్ట్రీ, హిస్టరీ, ఫిజిక్స్‌తోపాటు సంస్కృతం సబ్జెక్టుల తుది ఫలితాలను విడుదల చేశామని తెలిపారు. జేఎల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని పేర్కొన్నారు. 1,392 జేఎల్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ తొమ్మిదిన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. జూనియర్ లెక్చరర్ పోస్టులకు సంబంధించి ఇంకా వివిధ సబ్జెక్టుల్లో ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించాల్సి ఉన్నది.

తప్పు చేయకుంటే రాజ్ పాకాల పారిపోవడమెందుకు?

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏ తప్పు చేయకుంటే కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. మంత్రిగా చేసిన కేటీఆర్ చట్టాలు తెలియకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. వేడుకలో మద్యం సర్వ్ చేసేందుకు అనుమతి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. రేవ్ పార్టీ అని ఏ అధికారి చెప్పలేదని స్పష్టం చేశారు. ఇందులో సీఎం రేవంత్ రెడ్డి ప్రమేయం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ స్కాంలు ఒక్కొక్కటిగా బయటికి వస్తుండంతో ఆందోళనతో దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

సైబర్ నేరస్థుల గుండెల్లో సీఎస్‌బీ రైళ్లు పరుగెత్తించాలి

- ప్రజలకు తగిన అవగాహన కల్పించాలి : డీజీపీ జితేందర్ పిలుపు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సైబర్ నేరాలకు పాల్పడేవారి గుండెల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు రైళ్లు పరుగెత్తించాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరాల గురించి ప్రజల్లో ఎప్పటికప్పుడు తగిన అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సోమవారం లక్డీకాపూల్‌లోని సీఎస్‌బీ కార్యాలయాన్ని సందర్శించిన జితేందర్.. ఆ విభాగం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్‌బీ ఇంచార్జ్ అయిన సీఐడీ డీజీపీ షికా గోయెల్ ఆయనకు తమ కార్యాలయంలోని సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన వివిధ విభాగాలలో పని తీరును డీజీపీకి వివరించారు. ఇందులో వివిధ విభాగాల అధిపతులను ఆమె జితేందర్‌కు పరిచయం చేశారు. సీఎస్‌బీ ఈ మధ్యకాలంలో సాధించిన విజయాలు, పట్టుకున్న నేరస్థుల వివరాలను తెలియజేశారు. కోర్టులలో వారిపై వేసిన చార్జిషీట్ల వివరాలతో పాటు ఆ కేసులకు సంబంధించిన ఎంతమంది నేరస్థులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించింది ఆయనకు వివరించారు.

సైబర్ నేర ప్రపంచంలో నేరస్థులు కొత్తగా అనుసరిస్తున్న వ్యూహాలు, ఎత్తుగడలు, మోసాల రూపురేఖలను, వాటిని నియంత్రించటానికి తాము ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం గురించి కూడా డీజీపీకి షికా గోయెల్ తెలిపారు. రాష్ట్రాన్ని టార్గెట్‌గా చేసుకుంటూ.. ఇతర రాష్ట్రాల నుంచి పని చేస్తున్న సైబర్ నేరస్థులను పట్టుకోవటానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక టీమ్‌ల పని విధానాన్ని కూడా డీజీపీ వివరించారు. వాటిపై స్పందిస్తూ సైబర్ నేరస్థుల కుట్రలను ఛేదించటానికి సీఎస్‌బీ విభాగంలో ప్రత్యేకంగా అనాలసిస్ వింగ్‌ను ఏర్పాటు చేయాలని జితేందర్ సూచించారు.

డిజిటల్‌తో పాటు పోలీసు అధికారుల పేరిట.. అమాయకులను వారిపై కేసులున్నాయని బెదిరించి డబ్బులు దండుకుంటున్న ఆన్‌లైన్ మోసాలను కట్టడి చేయటానికి ప్రత్యేకంగా దృష్టిని సారించాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ఆన్‌లైన్‌లలో సైబర్ నేరస్థులు పెడుతున్న ప్రలోభాలను ప్రజలు నమ్మకుండా నేరస్థులు అనుసరిస్తున్న కుట్రల గురించి వారిలో అవగాహనను పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై నగర కమిషనరేట్లు, జిల్లాల పోలీసులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వటానికి పని చేస్తున్న విభాగాన్ని మరింతగా పటిష్టపర్చాలని ఆయన అధికారులను కోరారు.

ఎప్‌సెట్ బైపీసీ కౌన్సెలింగ్‌లో 10,436 మందికి సీట్ల కేటాయింపు

- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 30

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి బీ ఫార్మసీ, ఫార్మా-డీ, బయోటెక్నాలజీ, బయోమెడికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎప్‌సెట్ బైపీసీ అభ్యర్థులకు మొదటి విడత కౌన్సెలింగ్‌లో సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్‌సెట్‌లో 82,163 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని వివరించారు. వారిలో 16,500 మంది ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. 16,145 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,854 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో 10,436 (96.1 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 418 (3.9 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. 127 కాలేజీల్లో 8,845 బీ ఫార్మసీ సీట్లుండగా, 8,453 (95.6 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 392 (4.4 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. తొమ్మిది విశ్వవిద్యాలయ, ఒక ప్రభుత్వ, 44 ప్రయివేటు కాలేజీలు కలిపి 54 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. సీట్లు పొందిన అభ్యర్థులకు సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు ఈనెల 30 వరకు ఉందని తెలిపారు. తుదివిడత కౌన్సెలింగ్ తర్వాత వచ్చేనెల 11, 12 తేదీల్లో కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం https://tgeapcetb.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

స్విగ్గీ ఐపీఓ ధరల శ్రేణీ రూ.371-390

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ తన ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ధరల శ్రేణీని రూ.371-390గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం నవంబర్ 5న ఇష్యూ తెరువనుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 6-8 వరకు కొనసాగనున్న ఈ ఇష్యూలో రూ.11,300 కోట్ల నిధుల సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రొసెస్‌కు స్విగ్గీలో 31శాతం వాటా ఉంది. ఎంఐహెచ్ ఇండియా ఫుడ్ హోల్డింగ్స్ రూపంలో వాటాలు ఉన్నాయి. ఇందులో ఐదో వంతు వాటాను ఐపీఓలో భాగంగా విక్రయించే అవకాశాలున్నాయి.